మీడియాకు సంబంధించిన అన్ని విషయాల కోసం 9246213493
సహాయ
మీడియా సర్వీసు రి.
3-7-255,మన్సూరాబాద్,ఎల్బీనగర్,హైదరాబాద్-68

www.navabhoomi.in | epaper.navabhoomi.in | RNI No:TELTEL:82083

# నవభూమి

అనుక్షణం ANUKSHANAM
NAVABHOOMI TELUGU DAILY
నవతరం తెలుగు దినపత్రిక
Published from Hyderabad and Vijayawada
ఎడిటర్ : అజీద్
హైదరాబాద్ | 25 బుధవారం సెప్టెంబర్ 2024 | పేజీలు 8-12 | వెల: రూ.6 | సంపుటి:3 సంచిక: 09
Navabhoomi daily fallows..




# శ్రీలంక ప్రధాని పీఠంపై హరిణి

- శ్రీలంక ప్రధాని పీఠంపై 'ఆమె'.. నూతన ప్రధానిగా హరిణి అమరసూర్య ప్రమాణం
- శ్రీలంకలో దిసనాయకేతో పాటు మొత్తం నలుగురితో కూడిన క్యాబినెట్ కొలువు
- అధికార మార్పిడిలో భాగంగా దినేష్ గుణవర్ధన తన ప్రధాని పదవికి రాజీనామా



**కొలంబో-నవభూమిబ్యూరో:** శ్రీలంక నూతన ప్రధానిగా హరిణి అమరసూర్య నియమితుల య్యారు. ఈ మేరకు మంగళవారం ఆమె ప్రమాణస్వీకారం చేశారు. సిరిమావో బండారు నాయకే (1994-2000) తర్వాత శ్రీలంకలో ప్రధాని పదవి చేపట్టిన మహిళా నేత హరిణి కావడం విశేషం.
నేషనల్ పీపుల్స్ పవర్‌కి చెందిన 54 ఏళ్ల హరిణి అమరసూర్యతో ఆ దేశాధ్యక్షుడు అనుర కుమార దిసనాయకే ప్రమాణ స్వీకారం చేయించారు. అలాగే, మరో ఇద్దరు నేతలను క్యాబినెట్ మంత్రులుగా నియమించారు. దీంతో శ్రీలంకలో దిసనాయకేతో పాటు మొత్తం నలుగురితో కూడిన క్యాబినెట్ కొలువుదీరింది. ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన హరిణికి న్యాయ, విద్య, కార్మిక, పరిశ్రమలు, శాస్త్ర సాంకేతిక శాఖ, ఆరోగ్యం, పెట్టుబడులు వంటి కీలక శాఖలను కేటాయించారు. అధ్యక్ష ఎన్నికల

2

# భూ గమనాన్ని నియంత్రిస్తున్న చైనా డ్యామ్

- పపంచంలోనే అతిపెద్దదైన త్రీగోర్జెస్ డ్యామ్ వల్ల మానవాళికి ముప్పు
- ప్రమాదం పొంచి ఉందని బ్రిటన్ శాస్త్రవేత్తల ఆందోళన
- పెద్ద మొత్తంలో నీరు నిల్వ ఉన్న కారణంగా తగ్గిన భూ పరిభ్రమణ వేగం 0.06 మైక్రో సెకెన్లు
- సూర్యుడి నుంచి భూమి దూరం 2 సెంమీ మేర జరిగిన దూరం

2



**బీజింగ్-నవభూమి:** ప్రపంచంలోనే అతిపెద్దదైన త్రీగోర్జెస్ డ్యామ్ వల్ల మానవాళికి ముప్పు పొంచి ఉందని బ్రిటన్ శాస్త్రవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.
దీనివల్ల భూ గమనంలో మార్పులు సంభవిస్తున్నాయని, ఇది శ్రేయస్కరం కాదని హెచ్చరిస్తున్నారు. చైనాలోని యాంగ్జీ నదిపై సుమారు 2.33 కి.మీ పొడవు, 181 మీటర్ల ఎత్తులో త్రీగోర్జెస్ డ్యామ్‌ను నిర్మించారు. ఇది అందుబాటులోకి వచ్చిన తర్వాత యాంగ్జీ నదిలో పెద్ద మొత్తంలో నీరు నిల్వ ఉన్న కారణంగా భూ పరిభ్రమణ వేగం 0.06 మైక్రో సెకెన్లు తగ్గిపోయిందని అప్పట్లో శాస్త్రవేత్తలు లెక్కలు కట్టారు. అంతేకాకుండా సూర్యుడి నుంచి భూమి దూరం 2 సెంటీమీటర్ల మేర దూరం జరిగిందని వెల్లడించారు. దీని ప్రభావం ప్రస్తుతం ఇంకా పెరుగుతోందని శాస్త్రవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.
భూమిపై భారీ మొత్తంలో ఏమైనా మార్పులు చోటు చేసుకున్నప్పుడు దాని ప్రభావం భూ గమనంపై పడుతుంది. అమెరికా అంతరిక్ష పరిశోధనా సంస్థ 'నాసా' కూడా ఇదే విషయాన్ని పదే పదే చెబుతోంది. 2004లో హిందూ మహా సముద్రంలో భూ కంపం సంభవించి సునామీ వచ్చినప్పుడు భూ గమనంలో మార్పు స్పష్టంగా కనిపించింది. దీని ప్రభావంతో రోజు నిడివి సుమారు 2.68 మైక్రోసెకెన్లు తగ్గిపోయింది. ఇలాంటి పరిస్థితి త్రీ గోర్జెస్ డ్యామ్ వల్ల కూడా కలుగుతోందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు.
త్రీగోర్జెస్ డ్యామ్‌కు మూడు నదుల నుంచి నీరు వచ్చి చేరుతుంది. సుమారు 10 ట్రిలియన్ గ్యాలన్ల నీరు డ్యామ్‌లో నిల్వ ఉంటోంది. అంతభారీ మొత్తంలో ఒకేచోట నీరు చేరడం భూమిపై ప్రభావం చూపిస్తోంది. అంతరిక్షం నుంచి సాధారణ కంటికి కనిపించే అతితక్కువ

# 2008 డీఎస్సీ అభ్యర్థులకు కాంట్రాక్ట్ ఉద్యోగం


- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం
- 2008 డీఎస్సీలో డీఈడీ అభ్యర్థులకు 30శాతం ఎస్‌జీటీ కేటాయించాలన్న జీవో వల్ల నష్టపోయిన వారికి అవకాశం



**హైదరాబాద్-నవభూమిబ్యూరో:** 2008 డీఎస్సీ (బీఈడీ) అభ్యర్థులను కాంట్రాక్టు పద్ధతిలో రిక్రూట్ చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. 2008 డీఎస్సీలో డీఈడీ అభ్యర్థులకు 30శాతం ఎస్‌జీటీ కేటాయించాలన్న జీవో వల్ల నష్టపోయిన వారికి అవకాశం ఇవ్వనున్నట్టు ప్రకటించింది. హైదరాబాద్ మినహా ఇతర జిల్లాల్లో పనిచేసేందుకు 2008 డీఎస్సీ బీఈడీ అభ్యర్థులను విధుల్లోకి తీసుకోనున్నట్టు స్పష్టం చేసింది. ఈ మేరకు ఇప్పటికే 2008 డీఎస్సీలో 30 శాతం రిజర్వేషన్ వల్ల నష్టపోయిన అభ్యర్థుల వివరాలను పాఠశాల విద్యాశాఖ నుంచి సేకరించిన సర్కారు.. ఆయా అభ్యర్థులకు కాంట్రాక్టు పద్ధతిలో రిక్రూట్ మెంట్‌పై సమాచారం అందించింది. ఆసక్తి ఉన్న అభ్యర్థులు పాఠశాల విద్య అధికారిక వెబ్‌సైట్‌లో కన్సెంట్, వెరిఫికేషన్ దరఖాస్తులను పూర్తి చేయాలని స్పష్టం చేసింది. కాంట్రాక్టు పద్ధతిలో జిల్లాల్లో పనిచేసేందుకు ఆసక్తి చూపిన అభ్యర్థులకు సెప్టెంబరు 27 నుంచి అక్టోబరు 5 వరకు జిల్లాల్లో డీఈవోల ఆధ్వర్యంలో సర్టిఫికెట్ వెరిఫికేషన్ జరగనుంది.

# మూసీ అభివృద్ధి ప్రాజెక్టు నిర్వాసితులకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు

- మూసీ అభివృద్ధి ప్రాజెక్టులో నిర్వాసితులకు 16,002 డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు
- మూసీ బఫర్ జోన్‌లో నివసించే వ్యక్తులు, నిర్మాణాలకు పరిహారం చెల్లింపు



**హైదరాబాద్-నవభూమిబ్యూరో:** మూసీ అభివృద్ధి ప్రాజెక్టులో నిర్వాసితులకు 16,002 డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు కేటాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మూసీలో 10,200 మంది నిర్వాసితులు కానున్నట్లు ఇప్పటికే అధికారులు గుర్తించారు. బుధవారం ఇంటింటికి వెళ్లి ఇళ్ల కేటాయింపు వివరాలను నిర్వాసితులకు తెలియజేయనున్నారు. మరోవైపు రివర్ బెడ్ ఆక్రమణలో ఉన్న 1,600 ఇళ్లను అధికారులు తొలగించనున్నారు. మూసీ బఫర్ జోన్‌లో నివసించే వ్యక్తులు, నిర్మాణాలకు పరిహారం చెల్లించనున్నారు.

**చెరువుల వద్ద సీసీ కెమెరాలు: సీఎం రేవంత్**

చెరువులు, నాలాల ఆక్రమణల తొలగింపుపై సీఎం రేవంత్‌రెడ్డి అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్, మెట్రో రైలుపై సీఎం సమీక్ష -మిగతా 2లో

# సిట్ చీఫ్‌గా సర్వశ్రేష్ఠ త్రిపాఠి

**అమరావతి-నవభూమిబ్యూరో:** తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారంపై ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. లడ్డూ తయారీలో కల్తీ నెయ్యిపై విచారణకు సిట్‌ను ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు

2



# ఒకే చట్టం పరిధిలోకి అన్ని వర్సిటీలు

- బోర్డ్ ఆఫ్ గవర్నెన్స్ చైర్‌పర్సన్స్‌గా పారిశ్రామికవేత్తలను నియమించే ప్రతిపాదనలు: సీఎం చంద్రబాబు వెల్లడి
- పీపీపీ విధానంలో ఏఐ వర్సిటీ ఏర్పాటు
- రాజధాని నవనగరాల్లో భాగంగా అమరావతిలో స్పోర్ట్స్ విలేజ్

2

# 2వ దశ పోలింగ్ నేడు

- మొత్తం 26 అసెంబ్లీ నియోజకవర్గాల్లో పోలింగ్
- ఓటు హక్కు వినియోగించుకోనున్న 20 లక్షల మంది
- ఎన్నికల బరిలో మాజీ ముఖ్యమంత్రి.. ఒమర్



**శ్రీనగర్-నవభూమిబ్యూరో:** జమ్మూ కాశ్మీర్‌లో రెండవ దశ పోలింగ్‌కు సర్వం సిద్ధమైంది. బుధవారం సెప్టెంబర్ 25వ తేదీన ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభం కానుంది. రెండవదశలో భాగంగా మొత్తం 26 నియోజకవర్గాల్లో పోలింగ్ జరుగుతుంది.
మొత్తం 239 మంది అభ్యర్థులు తమ అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు. ఇక రెండవ విడతలో జమ్మూ కాశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా,బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రవీందర్ రైనా, అప్నీ పార్టీ అధినేత అల్తాఫ్ బుఖారీలు పోటీలో ఉన్నారు. ఇక రెండవ విడత పోలింగ్ సెంట్రల్ కాశ్మీర్ జిల్లాలైన బుద్గాం,శ్రీనగర్,గండర్‌బాల్, జమ్మూ ప్రాంతంలో పూంచ్, రాజౌరీ జిల్లాల్లో పలు నియోజకవర్గాల్లో పోలింగ్ జరుగుతుంది. మొత్తం 20 లక్షలకు పైగా ఓటర్లు బుధవారం పోలింగ్‌లో పాల్గొంటారు. తొలి దశలో 61.38శాతం పోలింగ్ నమోదు అయ్యింది.

# ఓటుకు నోటు కేసులో సీఎంకు బిగ్‌షాక్!

- కోర్టుకు హాజరుకావాల్సిందే
- సీఎం రేవంత్‌రెడ్డికి కోర్టు నోటీసులు
- అక్టోబర్ 16న ఓటుకు నోటు కేసు విచారణ

2

**హైదరాబాద్-నవభూమిబ్యూరో:** ఓటుకు నోటు అంశం తెలుగు రాష్ట్రాల్లో పెను సంచలనం సృష్టించింది. ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థికి ఓటు వేయాలని నామినేటెడ్ ఎమ్మెల్సీ స్టీఫెన్ సన్‌కు అప్పటి టీడీపీ నేత రేవంత్ రెడ్డి డబ్బులు ఎర చూపారని ఆరోపణలు వచ్చాయి.
దానిపై వీడియోలు పెద్ద ఎత్తున వైరల్ అయ్యాయి. దాంతో ఏసీబీ అధికారులు కేసు నమోదు చేసిన సంగతి తెలిసిందే. ఏసీబీ అధికారులు కేసు నమోదు చేయడంతోపాటు రేవంత్ రెడ్డిని అరెస్ట్ చేశారు. అనంతరం జైలుకు తరలించగా.. బెయిల్‌పై తిరిగి వచ్చారు.
అయితే.. ఏసీబీ అధికారులు అరెస్ట్ చేసే క్రమంలో రేవంత్ వద్ద రూ.50 లక్షలతో కూడిన బ్యాగు ఉంది. అంత పెద్ద మొత్తంలో నగదు పట్టుబడడంతో వెంటనే ఏసీబీ అధికారులు ఈడీకి రెఫర్ చేశారు. ఆ తదుపరి ఈడీ అధికారులు కేసు నమోదు చేశారు. అప్పటి నుంచి ఓటుకు నోటు కేసులో ఏసీబీతోపాటు ఈడీ కూడా విచారణ నడిపిస్తున్నాయి. ఈ కేసులో మరో నిందితుడు అయిన జెరూసలెం మత్తయ్య ఒక్కరే ఇటు ఏసీబీ, అటు ఈడీ కేసులో విచారణకు

# రాజ్యసభ సభ్యత్వానికి ఆర్.కృష్ణయ్య రాజీనామా

- వైకాపాకు మరో బిగ్ షాక్..రాజ్యసభలో తగ్గిన బలం
- రాజీనామా లేఖను రాజ్యసభ చైర్మన్ జగ్‌దీప్ ధన్‌ఖడ్‌కు అందజేత..
- పదవీకాలం నాలుగేళ్లు ఉండగానే రాజీనామా
- తెలంగాణలో బీసీ ఉద్యమం బలోపేతం కోసమే రాజీనామా

2



కృష్ణయ్య

**ఢిల్లీ-నవభూమిబ్యూరో:** వైకాపాకు మరో బిగ్ షాక్ తగిలింది. ఆ పార్టీ నుంచి రాజ్యసభకు ఎన్నికైన ఆర్.కృష్ణయ్య తన పదవికి రాజీనామా చేశారు. ఈ మేరకు తన రాజీనామా లేఖను సోమవారం రాజ్యసభ ఛైర్మన్ జగ్‌దీప్ ధన్‌ఖడ్‌కు అందజేశారు.
కృష్ణయ్య రాజీనామాను ఆమోదిస్తున్నట్టు రాజ్యసభ ఛైర్మన్ మంగళవారం ప్రకటించారు. పదవీ కాలం ఇంకా నాలుగేళ్లు ఉండగానే ఆర్.కృష్ణయ్య రాజీనామా చేశారు. తెలంగాణలో బీసీ ఉద్యమాన్ని బలోపేతం చేసేందుకు కొన్ని అడ్డంకులు ఉన్నాయని, అందుకే ఎంపీ పదవికి రాజీనామా చేసినట్టు ఆర్. కృష్ణయ్య తెలిపారు. ఇటీవలే రాజ్యసభ సభ్యత్వాలకు బీద మస్తాన్‌రావు, మోపిదేవి వెంకటరమణ రాజీనామా చేసిన విషయం తెలిసిందే.

**బీసీ ఉద్యమం బలోపేతానికే రాజీనామా:** "ఇంకా నా పదవీ కాలం నాలుగేళ్లు ఉంది.. అయినప్పటికీ బీసీ ఉద్యమం కోసం త్యాగం చేశా. తెలంగాణలో బీసీల ఉద్యమం బలోపేతం చేయాలని కొద్ది నెలలుగా అనేక కార్యక్రమాలు చేపట్టాం. బీసీ రిజర్వేషన్‌లు పెంచుతామని కాంగ్రెస్ పార్టీ చెప్పింది.. 9 నెలలు గడిచినా

# హెజ్‌బొల్లా కమాండర్ హతం

- మిలిటెంట్ సంస్థ హెజ్‌బొల్లాకు గట్టి ఎదురుదెబ్బ
- లెబనాన్ రాజధాని బీరుట్‌పై ఇజ్రాయెల్ జరిపిన వైమానిక దాడుల్లో హెజ్‌బొల్లా కమాండర్ ఇబ్రహీం మృతి



**లెబనాన్-నవభూమిబ్యూరో:** మిలిటెంట్ సంస్థ హెజ్‌బొల్లాకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. మంగళవారం లెబనాన్ రాజధాని బీరుట్‌పై ఇజ్రాయెల్ జరిపిన వైమానిక దాడుల్లో హెజ్‌బొల్లా కమాండర్ ఇబ్రహీం క్వబైసీ హతమయ్యాడు.
ఈ దాడిలో కమాండర్‌తోపాటు మరో ఆరుగురు ప్రాణాలు కోల్పోయినట్లు లెబనాన్ రక్షణ వర్గాలు వెల్లడించాయి. హెజ్‌బొల్లా క్షిపణి వ్యవస్థకు ఇబ్రహీం కమాండర్‌గా వ్యవహరిస్తున్నట్లు సమాచారం.
గత నాలుగు రోజులుగా హెజ్‌బొల్లా స్థావరాలే లక్ష్యంగా ఇజ్రాయెల్ దాడులను ఉద్ధృతం చేసింది. రాకెట్లు, క్షిపణులతో విరుచుకుపడుతోంది. కేవలం క్షిపణి కేంద్రాలను లక్ష్యంగా చేసుకొని దాడి చేసినట్లు ఇజ్రాయెల్ రక్షణశాఖ వెల్లడించింది. భవిష్యత్‌లోనూ దాడులు కొనసాగుతాయని స్పష్టం చేసింది.
ఇవాళ దాడులు జరిగిన దహియే సుబుర్బ్ ప్రాంతం హెజ్‌బొల్లాకు కంచుకోట. అది నిర్వహించే క్షిపణి దాడులకు వ్యూహమంతా ఇక్కడే సిద్ధమవుతుంది. ఈ ప్రాంతానికి క్షిపణుల కర్మాగారంగా పేరుంది. "హెజ్‌బొల్లాను అంతం చేసేంత వరకు మా దాడులు ఆగవు. వారిని ఊపిరి సలపకుండా చేస్తాం. రానున్న రోజుల్లో అన్ని వైపుల నుంచి దాడులను మరింత ఉద్ధృతం చేస్తాం" అని ఇజ్రాయెల్ ఆర్మీ ఐడీఎఫ్ వెల్లడించింది.

# పెద్దవాగు ఉద్ధృతి

**నున్న వద్ద చిక్కుకున్న 150 మంది విద్యార్థులు, రైతులు**

**విజయవాడ-నవభూమి:** భారీ వర్షానికి ఎన్టీఆర్ జిల్లా నున్న సమీపంలోని పెద్ద వాగు ఉద్ధృతంగా ప్రవహిస్తోంది. వికాస్ కాలేజీ సమీపంలో పెద్దవాగు పొంది రోడ్డుపై 10 అడుగుల మేర ప్రవహిస్తోంది. దీంతో దాదాపు 100 మంది కాలేజీ విద్యార్థులు, పొలాలకు వెళ్లిన 50 మంది రైతులు చిక్కుపోయారు. దాదాపు మూడున్నర గంటల పాటు వీరంతా సాయం కోసం ఎదురు చూశారు. సమాచారం తెలుసుకున్న అధికారులు అప్రమత్తమయ్యారు. ఘటనా స్థలికి చేరుకుని పరిస్థితి సమీక్షించారు. రాత్రి 9.30 గంటలకు వరద ఉద్ధృతి తగ్గటంతో వారంతా సురక్షితంగా వాగు దాటారు.



# ఏపీలో కొత్త మద్యం షాపుల నోటిఫికేషన్‌కు రంగం సిద్ధం

- మొత్తం 3,736 మద్యం షాపులకు నోటిఫికేషన్
- 34 షాపులు కల్లుగీత వృత్తి దారులకు కేటాయింపు



**అమరావతి-నవభూమిబ్యూరో:** ఆంధ్రప్రదేశ్‌లో కొత్త మద్యం షాపుల నోటిఫికేషన్ విడుదలకు ఎక్సైజ్‌శాఖ సిద్ధమవుతోంది. రెండు.. మూడు రోజుల్లో నోటిఫికేషన్ జారీ చేసే అవకాశముంది.
రాష్ట్రంలో మద్యం దుకాణాలను ప్రభుత్వమే నడిపేలా గత ప్రభుత్వం చట్టం చేసింది. ఆ చట్టాన్ని సవరించి ఆర్డినెన్స్ తెచ్చేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఆర్డినెన్స్ ఆమోదం కోసం సవరణ బిల్లును రాష్ట్ర ప్రభుత్వం గవర్నర్ వద్దకు పంపనుంది. రేపటిలోగా గవర్నర్ ఆమోదం తెలిపే అవకాశముంది.రాష్ట్రంలో మొత్తం 3,736 మద్యం షాపులకు ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేయనుంది. ఇందులో 34 షాపులు కల్లుగీత వృత్తి దారులకు కేటాయించనున్నారు. రిజర్వేషన్ల కోటాలోని షాపులను ఎక్కడెక్కడ కేటాయించాలన్న అంశంపై అబ్కారీశాఖ కసరత్తు చేస్తోంది. కల్లుగీత వృత్తి కులాల జనాభా ఏయే జిల్లాల్లో ఏ మేరకు ఉన్నారనే అంశంపై ఆరా తీస్తున్నారు. కల్లుగీత వృత్తి కులాల జనాభా ప్రాతిపదికనే మద్యం షాపులను ఎక్సైజ్ శాఖ రిజర్వు చేయనుంది.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
2 | హైదరాబాద్
బుధవారం
25। సెప్టెంబర్। 2024



# కేటీఆర్ బలుపు మాటలు తగ్గించుకో..సుద్దపూస ముచ్చట్లు ఆపు

**హైదరాబాద్‌-నవభూమి:** పార్టీ ఫిరాయింపులపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలకు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గట్టి కౌంటర్ ఇచ్చారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ. కేటీఆర్ బలుపు మాటలు తగ్గించుకో అంటూ హితవుపలికాడు. "పదేళ్లలో పార్టీ ఫిరాయింపుల కేరాఫ్ అడ్రస్‌గా ఉన్న నువ్వు నీతులు చెప్తావా. 60కి పైగా ప్రతిపక్ష ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలను చేర్చుకున్న నువ్వు కూడా ఫిరాయింపుల గురించి మాట్లాడతవా" అంటూ మండిపడ్డారు.ఆ వెధవన్నర వెధవ ఎవరు.."ఆ నాడు ప్రగతి భవన్‌లో ఎమ్మెల్యేలకు గులాబీ కండువా కప్పి చేర్చుకున్న వెధవ ఎవరు? ఆ నాడు ప్రతిపక్ష ఎమ్మెల్యేల ఇళ్లకు వెళ్లి ప్రలోభపెట్టి, బెదిరించి చేర్చుకున్న సన్నాసి ఎవరు? ఆ నాడు విపక్ష శాసనసభ్యులతో రాయబారాలు నడిపి ప్రగతి భవన్‌కు తీసుకుపోయిన వెధవన్నర వెధవ ఎవరు? రోజుకో ఎమ్మెల్యేను చేర్చుకుని చివరకు విలీనం అంటు పచ్చి అబద్ధాలు చెప్పిన దగాకోరులు ఎవరు? పార్టీలకు పార్టీలను మింగేసి రాజ్యాంగం, ప్రజాస్వామ్యం అని నంగనాచి కబుర్లు చెపుతావా? పదేళ్ల పాటు నువ్వు, నీ అయ్య ప్రదర్శించిన అతి తెలివిని తెలంగాణ జనం చూశారు" అంటూ విరుచుకుపడ్డారు.ఏపీ మహిళా కమిషన్‌ను వెంటనే తొలగించండి.. ప్రభుత్వం ఆదేశాలు



## ఐసెట్ తుది విడుత సీట్ల కేటాయింపు పూర్తి..




**హైదరాబాద్‌-నవభూమి:** రాష్ట్రం లోని ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశాలకు సంబంధించి ఐసెట్ తుది విడుత సీట్ల కేటాయింపు పూర్తయింది. ఈ ఏడాది ఎంసీఏ కోర్సుల్లో 87.5శాతం, ఎంబీఏలో 90.8 శాతం సీట్లు భర్తీ అయ్యాయి. ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో మొత్తంగా 90.2 శాతం సీట్లు భర్తీ కావడం విశేషం.ఎంబీఏ, ఎంసీఏ కోర్సులకు కలిపి మొత్తం 35,311 సీట్లు ఉండగా, 31,842 సీట్లు నిండాయి. ఇక 3,469 సీట్లు మాత్రమే మిగిలాయి. 99 కాలేజీల్లో వందశాతం సీట్లు నిండాయి. సీట్లు పొందిన విద్యార్థులంతా ఈ నెల 27లోపు ఫీజు చెల్లించి ఆన్‌లైన్‌లో సెల్ఫ్‌రిపోర్టింగ్ చేయాలని అధికారులు సూచించారు. ఫీజు చెల్లించిన వారంతా ఈ నెల 28వ తేదీలోపు విద్యార్హత సర్టిఫికెట్లను కాలేజీల్లో సమర్పించాలని సూచించారు. లేని పక్షంలో ఆటోమేటిక్‌గా సీటు క్యాన్సిల్ అవుతుందని అధికారులు స్పష్టం చేశారు. తదితర వివరాల కోసం ఈ వెబ్‌సైట్‌ను https://tgicet.nic.in లాగిన్ అవొచ్చు.

## అదుపుతప్పి బోల్తా పడిన చేపల వ్యాన్.. లూటీ చేసిన స్థానికులు ఎక్కడంటే?



**మరిపెడ -నవభూమి:** మహబూబాబాద్ జిల్లా మరిపెడలోని బస్టాండ్ వద్ద విజయవాడ నుంచి వరంగల్ వైపు వెళ్తున్న చేపల వ్యాన్ మంగళవారం పల్టీ కొట్టింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. చేపల లోడుతో వెళ్తున్న బొలెరో వాహనం స్థానిక బస్టాండ్ వద్ద ఓ వ్యక్తిని తప్పించబోయి అదుపుతప్పి పల్టీ కొట్టింది. ఈ ఘటనంలో స్థానిక డిగ్రీ కాలేజీలో అటెండర్‌గా పనిచేస్తున్న వీరారం గ్రామస్తుడు జిన్న ఐలయ్యకు గాయాలయ్యాయి.వెంటనే క్షతగాత్రుడిని వైద్యం కోసం స్థానిక వైద్యశాలకు తరలించినట్లు తెలిపారు. అయితే వాహనంలోని చేపలు రోడ్డుపై పడిపోవడంతో విషయం తెలుసుకున్న చుట్టుపక్కల కాలనీవాసులు, ప్రయాణికులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి చేపలను లూటీ చేశారు. మరికొందరు బస్తాల్లో కుక్కి ద్విచక్ర వాహనాల్లో చేపలను పట్టుకెళ్లారు. దీంతో గంటన్నరపాటు ఘటనా స్థలమంతా రద్దీగా మారింది.

## కూలీలపై పిడుగుపడి ఇద్దరి మృతి, మరో ఆరుగురి పరిస్థితి విషమం



**హైదరాబాద్‌-నవభూమి:** రెక్కాడితే గాని డొక్కాడని కూలీలపై ప్రకృతి కన్నెర్ర జేసింది. రోజువారి కూలీ పని చేసుకొని జీవించే బడుగులపై పిడుగుపడి వారి జీవితాల్లో తీరని శోకాన్ని మిగిల్చింది. వివరాల్లోకి వెళ్తే.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. పిడుగుపడి( ఇద్దరు కూలీలు మృతి చెందగా, మరో ఆరుగురు కూలీలు తీవ్రంగా గాయపడ్డారు. ఈ విషాదకర సంఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం జగ్గారంలో చోటు చేసుకుంది.
%గ్రామానికి చెందిన కూలీలు వ్యవసాయ పనులు ముగించుకుని తిరిగి ఇంటికి వస్తుండగా ఇంతలోనే పిడుగు రూపంలో మృత్యువు ముంచుకొచ్చింది. పిడుగుపాటుకు గరై ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందగా మరో ఆరుగురు కూలీలు తీవ్రంగా గాయపడ్డారు. వారి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. ఒకేసారి ఇద్దరు మృతి చెందడంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ఐఐసీటీలో ఉద్యోగ అవకాశాలు.. 30న వాకిన్‌కు నోటిఫికేషన్




**హైదరాబాద్‌-నవభూమి:** పలు విభాగాల్లో ఉద్యోగాల భర్తీకి ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ నోటీఫికేషన్ జారీ చేసింది. ప్రిన్సిపల్ ప్రాజెక్టు అసోసియేట్, ప్రాజెక్ట్ అసోసియేట్, ప్రాజెక్టు అసోసియేట్- వంటి ఉద్యోగాలకు ఎమ్మెస్సీ, ఎంటెక్(కెమికల్), బీఎస్సీ, బీటెక్ కెమికల్, బీటెక్ ఎన్విరాన్‌మెంటల్ ఇంజినీరింగ్, బీటెక్ మెకానికల్ చదివిన వారు అర్హులని పేర్కొన్నారు. ఈ నెల 27 నుంచి 30 వరకు జరిగే వాక్ ఇన్‌లో పూర్తి దరఖాస్తులతో వచ్చి పాల్గొనవచ్చని, మరిన్ని వివరాలకు ఐఐసీటీ కెరీర్ వెబ్‌సైట్‌ను సంప్రదించాలని సూచించారు.

# తెలంగాణలో మరో నాలుగు రోజులు భారీ వర్షాలే..



**హైదరాబాద్‌-నవభూమి:** తెలంగాణలో రాగల నాలుగురోజుల పాటు భారీ వర్షాలు కొనసాగుతాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఉత్తరాంధ్ర, దక్షిణ ఒడిశా తీరాలను ఆనుకొని వాయువ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడిందని.. దానికి అనుబంధంగా ఉపరితల ఆవర్తనం సముద్రమట్టానికి సగటున 7.6 కిలోమీటర్ల ఎత్తు వరకు విస్తరించి ఉందని వాతావరణ కేంద్రం పేర్కొంది. ఎత్తుకు వెళ్లే కొలది నైరుతి వైపునకు వంగి ఉందని చెప్పింది. ఈ క్రమంలో మంగళవారం కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, నల్గొండ, రంగారెడ్డి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరించింది.ఆదిలాబాద్, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, సిద్దిపేట, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 40-50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురుస్తాయని చెప్పింది. జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, భువనగిరి జిల్లాల్లోనూ ఈదురుగాలులతో వర్షాలు కురిసేందుకు అవకాశం ఉందని పేర్కొంది. బుధవారం ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది. అలాగే, పలుచోట్ల ఉరుములు, మెరుపులతో పాటు భారీగా ఈదురుగాలులతో వర్షాలు పడే సూచనలున్నాయని హెచ్చరించింది. ఈ క్రమంలో ఆయా జిల్లాలకు వాతావరణశాఖ ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది.

# అక్రమ నిర్మాణాలపై చర్యలు.. మంత్రి తుమ్మల



**ఖమ్మం: -నవభూమి:** ఖమ్మంలో అక్రమ నిర్మాణాలపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హెచ్చరించారు. మున్నేరు వరద ప్రభావిత ప్రాంతాల్లో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో యంత్రాంగం చాలా బాగా పనిచేసిందని ప్రశంసించారు. ˜(మంగళవారం) కలెక్టరేట్‌లో అధికారులతో మంత్రి తుమ్మల సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ... తాగునీరు విద్యుత్ పునరుద్ధరణ సకాలంలో పూర్తి చేశారని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.ప్రకాశ్‌నగర్ బ్రిడ్జి మున్నేరు వరదల వల్ల మొత్తం 24 స్పాన్స్‌లో తొమ్మిది స్పాన్‌లు పక్కకు జరిగాయని అన్నారు. ఒక్కో స్పాన్ యథాతథ స్థితిలో బేరింగ్‌లు మార్చి పెట్టాలంటే పది రోజులు సమయం పడుతుందని చెప్పారు. బిల్డ్ కాన్ కంపెనీ నిర్వాహకులు బ్రిడ్జి మరమ్మతు పనులు చేస్తారని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. మూడు నెలల్లో బ్రిడ్జిని యథాతథ స్థితికి తెస్తామని వివరించారు. ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా మున్నేరు పాత చప్టాపై రాకపోకలు కొనసాగుతాయని చెప్పారు. రిటైనింగ్ వాల్ రీ డిజైన్‌పై అనుభవం ఉన్న కమిటీని ఏర్పాటు చేశామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు.నిపుణుల నివేదిక ఆధారంగా రిటైనింగ్ వాల్ నిర్మిస్తున్నట్లు తెలిపారు. వచ్చే వందేళ్లకు విపత్తుల వల్ల ఇబ్బందులు లేకుండా మున్నేరు రిటైనింగ్ వాల్...డ్రైనేజ్ నిర్మాణం చేపడతామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు. మున్నేరుకు వరద తగ్గగానే పది రోజుల్లో ప్రకాశ్‌నగర్ వద్ద కాజ్‌వేపై రాకపోకలు కొనసాగుతాయని చెప్పారు. ఖమ్మం నగరం చుట్టూ జాతీయ రహదారుల వల్ల రింగు రోడ్డు ఏర్పాటుకు మార్గం సుగమైందని చెప్పారు. జాతీయ రహదారుల రింగు రోడ్డు వల్ల ఖమ్మంలో ట్రాఫిక్ ఫ్రీ నగరంగా ఉండబోతుందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు.ఖమ్మం టూ సూర్యాపేట... ఖమ్మం టూ కోదాడ జాతీయ రహదారి పూర్తి అయిందని అన్నారు. ఖమ్మం టూ కురవి జాతీయ రహదారి పనులు వచ్చే ఉగాది నాటికి పూర్తి అవుతాయని వివరించారు. ఆయిల్ ఫాం పై ఇంపోర్ట్ టాక్స్ పెంచడం వల్ల పామాయిల్ రైతులకు అదనపు లాభాలు వస్తాయని చెప్పారు. కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ మంచి మనస్సుతో పామాయిల్ రైతులకు మేలు చేశారని తెలిపారు. కరవు కాటకాలు విపత్తుల వల్ల ఆయిల్ ఫాంకు ఎలాంటి నష్టం రాదని చెప్పారు. తెలంగాణ రైతాంగం ఆయిల్ ఫాం సాగుబాట పట్టాలని సూచించారు. వరదల వల్ల రైతు రుణమాఫీ కుటుంబ నిర్ధారణ ఆలస్యమవుతుందని చెప్పారు. ప్రస్తుతం వచ్చిన డేటా వరకు రైతు రుణమాఫీ చేయాలని ప్రభుత్వ నిర్ణయం తీసుకుందని అన్నారు. ఆఖరి రైతు వరకు రుణమాఫీ చేస్తామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హామీ ఇచ్చారు.

# ఏపీలో నామినేటెడ్ పోస్టుల భర్తీ

ఏపీలో సార్వత్రిక ఎన్నికల ఫలితాల అనంతరం కూటమి ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత అందరి దృష్టి నామినేటెడ్ పోస్టుల భర్తీపై నెలకొన్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో తాజాగ రాష్ట్ర ప్రభుత్వం పలు నామినేటెడ్ పోస్టులను భర్తీ చేసింది.
ఈ విషయంలో సామాన్య కార్యకర్తలకు పెద్ద పీట వేశారనే కామెంట్లు వినిపిస్తున్నాయి.
అవును.. ఏపీలో పలు నామినేటెడ్ పోస్టులను రాష్ట్ర ప్రభుత్వం భర్తీ చేసింది. ఈ సందర్భంగా 99 మందితో మొదటి నామినేటెడ్ పదవుల లిస్ట్ ను ప్రకటించిన కూటమి ప్రభుత్వం.. 20 కార్పొరేషన్లకు ఛైర్మన్లను నియమించింది. ఈ జాబితాలో టీడీపీతో పాటు జనసేన, బీజేపీ నేతలకు తగిన ప్రాధాన్యత కల్పించారు.
ప్రధానంగా ఈ జాబితాలో ఎస్సీ, బీసీ, మైనార్టీ, ఎస్టీలకు పెద్ద పీట వేసినట్లు తెలుస్తోంది. ఇదే సమయంలో 11 మంది క్లస్టర్ ఇన్ ఛార్జ్ లకు పదవులు ఇచ్చిన కూటమి ప్రభుత్వం, ఓ క్లస్టర్ ఇన్ ఛార్జ్ ని ఛైర్మన్ చేసింది. ఇదే సమయంలో ఆరుగురు యూనిట్ ఇన్ ఛార్జ్ లకూ పదవులు ఇచ్చింది.
ఇదే సమయంలో ప్రకటించిన పదవుల్లో యువతకు ప్రాధాన్యం ఇచ్చింది. ప్రధానంగా... పార్టీ కోసం క్షేత్ర స్థాయిలో కష్టపడిన సామాన్య కార్యకర్తలకు పదవులు కట్టబెట్టారు సీఎం చంద్రబాబు. ఈ నేపథ్యంలో సామాజిక న్యాయానికి చంద్రబాబు పెద్దపీట వేశారని అంటున్నారు పరిశీలకులు.

వక్ఫ్ బోర్డ్ - అబ్దుల్ అజీజ్ (టీడీపీ)
స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఏపీ (శాప్) - ఏ రవినాయుడు (టీడీపీ)
ఏపీ హౌసింగ్ బోర్డ్ - బత్తుల తాతయ్య బాబు (టీడీపీ)
ఏపీ ట్రైకార్ - బోరగం శ్రీనివాసులు (టీడీపీ)
ఏపీ మారిటైం బోర్డ్ - దామచర్ల సత్య (టీడీపీ)
సీడాప్ - దీపక్ రెడ్డి (టీడీపీ)
20 సూత్రాల అమలు కమిటీ - లంకా దినకర్ (బీజేపీ)
మార్క్ ఫెడ్ - కర్రోతు బంగార్రాజు (టీడీపీ)
సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ - మన్నె సుబ్బారెడ్డి (టీడీపీ)
ఏపీ ఇండస్ట్రియల్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ - మంతెన రామరాజు
పద్మశాలి కార్పొరేషన్ - నందం అబద్ధయ్య (టీడీపీ)
ఏపీ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ - నూకసాని బాలాజీ (టీడీపీ)
ఏపీఎస్ ఆర్టీసీ ఛైర్మన్- కొనకళ్ల నారాయణ (టీడీపీ)
ఏపీఎస్ ఆర్టీసీ వైఎస్ ఛైర్మన్ - పీఎస్ మునిరత్నం (టీడీపీ)
పట్టణాభివృద్ధి, మౌలిక సదుపాయాల కాపొరేషన్ - పీలా గోవింద సత్యనారాయణ (టీడీపీ)
లెదర్ ఇండస్ట్రీస్ కార్పొరేషన్ - పిల్లి మాణిక్యాల రావు (టీడీపీ)
ఏపీ స్టేట్ వినియోగదారుల రక్షణ కౌన్సిల్ - పీతల సుజాత (టీడీపీ)
ఎం.ఎస్.ఎం.ఈ.డీ.సీ. - తమ్మిరెడ్డి శివశంకర్ (జనసేన)
పౌరసరఫరాల కార్పొరేషన్ - తోట మెహర్ సీతారాం సుధీర్ (జనసేన)
ఏపీ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ - వజ్జ బాబూరావు (టీడీపీ)
ఏపీ టిడ్కో - అజయ్ కుమార్ (జనసేన)

# వైవీ హయాంలో నిబంధనలకు పాతర

**తిరుపతి-నవభూమి**

తిరుమల లడ్డూలకు కల్తీ నెయ్యి సరఫరా చేస్తున్నారనే విషయం శాస్త్రీయంగా వెల్లడవడంతో జగన్ జమానాలో జరిగిన అవకతవకలు ఒక్కటొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. అయినవారికే టెండర్లు కట్టబెట్టే యోచనలో రివర్స్ టెండర్‌లతో పాటు నెయ్యి టెండర్ల నిబంధనలనే వైవీ సుబ్బారెడ్డి నేతృత్వంలోని అప్పటి పాలకమండలి మార్చేసింది. జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చీరాగానే ఈ ప్రక్రియకు శ్రీకారం చుట్టింది. ప్రామాణికమైన సంస్థలకే పరిమితమైన నెయ్యి సరఫరాను చిన్నా చితకా వ్యాపారులకూ అవకాశం కలిగేలా నిబంధనలు సడలించింది. 2019 డిసెంబరు 19న జరిగిన పాలకమండలి సమావేశంలో, మరిన్ని సంస్థలకు అవకాశం కలిగించేలా సూచనలు చేయాలంటూ (తీర్మానం నెం. 220) ఒక కమిటీని అప్పటి పాలకమండలి ఏర్పాటుచేసింది. 2020 జనవరి 23న ఆ కమిటీ ఒక నివేదిక సమర్పించింది. దానిని పర్చేజ్ విభాగానికి పంపారు. అదే ఏడాది ఫిబ్రవరి 18న పర్చేజ్ విభాగం దానికి ఆమోదం తెలిపింది. ఆ వెంటనే ఫిబ్రవరి 29న (తీర్మానం నెం. 371) యథాతథంగా సిఫారసులన్నింటికీ వైవీ సుబ్బారెడ్డి పాలకమండలి ఆమోదం తెలిపింది. ఇందుకనుగుణంగా టెండర్ నిబంధనలలో కొన్నింటిని సడలించింది. మరికొన్నింటిని పూర్తిగా ఎత్తివేసింది. స్పెషల్ గ్రేడ్ ఆగ్‌మార్క్ నాణ్యత కలిగిన ఆవు నెయ్యిని ట్యాంకర్లలో కొనుగోలు చేయడానికి అమల్లో ఉన్న నిబంధనలను పాలకమండలి మార్చేసింది. దాంతో కోరుకున్న సంస్థలు నెయ్యి సరఫరాకు రంగంలోకి దిగాయి. లాభాలే లక్ష్యంగా లక్షల లీటర్ల నెయ్యిని తిరుమలకు సరఫరా చేశాయి. గత ప్రభుత్వంలో కన్నా తక్కువ ధరకే నెయ్యిని కొనుగోలు చేసి ఆదా చేస్తున్నాం అని చెప్పడం మీద దృష్టిపెట్టారు గానీ, వారు సరఫరా చేస్తున్న నెయ్యి నాణ్యత మీద శ్రద్ధ పెట్టలేదు. పాలక పెద్దల అండదండలతోనే టెండర్లు దక్కించుకున్నారు కాబట్టి టీటీడీ ఉద్యోగులు కూడా అభ్యంతరపెట్టే సాహసం ఏ దశలోనూ చేయలేకపోయారు. నెయ్యి ప్రహసనం నాలుగేళ్ల కిందటే మొదలైందని సవరించిన, సడలించిన, తొలగించిన నిబంధనలు వెల్లడిస్తున్నాయి. అవి ఇలా సాగాయి.ట్యాంకర్లలో నెయ్యి సరఫరా చేసే సంస్థలకు సంబంధిత రంగంలో కనీసం మూడేళ్ల అనుభవం కలిగి ఉండాలన్న నిబంధనను సవరించి, ఏడాది చాలంటూ సడలించారు.నెయ్యి సరఫరా చేసే సంస్థ కనీసం రోజుకు 4 లక్షల లీటర్ల ఆవు పాలు సేకరించే సామర్థ్యం కలిగి ఉండాలనీ, ఆ పరిమాణంలో కనీసం ఏడాదిగా సేకరిస్తూ ఉండాలనీ ఉన్న నిబంధనను పూర్తిగా తొలగించారు.తన రెగ్యులర్ మార్కెట్ అవసరాలకు అదనంగా కనీసం ఎనిమిది టన్నుల ఆవు నెయ్యి ప్రాసెస్ చేసే సామర్థ్యం, ఏడాది నుంచీ కలిగి వుండాలనీ, ఎఫ్ఎసఎసఐకి (ఆహార భద్రత- ప్రమాణాల భారతీయ సంస్థ) సమర్పించిన రిటర్నుల్లో కూడా ఆ వివరాలు రికార్డయి ఉండాలనీ అప్పటిదాకా ఉన్న నిబంధననూ పాలకమండలి పూర్తిగా ఎత్తివేసింది.నెయ్యి సరఫరా చేసే సంస్థ నెయ్యి తయారీ కోసం ఇతర డెయిరీల నుంచీ మిల్క్ క్రీమ్ లేదా మిల్క్ బటర్ సేకరించేటట్లు అయితే వాటిని ప్రతిష్మాత్మక సంస్థల నుంచే సేకరించాలనీ, ఆ సంస్థ ఎఫ్ఎసఎసఏఐ లైసెన్స్ కలిగి, ఎఫ్ఎసఎంఎస్ లేదా హెచ్ఏసీసీపీ, క్యూఎంఎస్ తదితర సర్టిఫికెట్లు కలిగి ఉండాలనీ, కనీసం రోజుకు 12 టన్నుల ఆవు పాల కొవ్వు సేకరించే సామర్థ్యం కలిగి ఉండాలనీ నిబంధన ఉండేది. దానిని ఎనిమిది టన్నులకు కుదించేశారు. ఆ సామర్థ్యంతో కనీసం మూడేళ్లుగా వ్యాపారం సా గిస్తూ ఉండాలనే నిబంధనను ఏడాదికి తగ్గించేశారు.

## శ్రీలంక ప్రధాని పీఠంపై హరిణి

**(1వపేజీ తరువాయి)** అనంతరం అధికార మార్పిడిలో భాగంగా దినేష్ గుణవర్ధన తన ప్రధాని పదవికి నిన్న రాజీనామా చేసిన నేపథ్యంలో తాజా పరిణామం చోటుచేసుకుంది.

**భారత్-చైనా మధ్య మేం నలిగిపోదల్చుకోలేదు: శ్రీలంక అధ్యక్షుడు దిసనాయకే**

శ్రీలంకలో హక్కుల కార్యకర్తగా, యూనివర్శిటీ అధ్యాపకురాలిగా గుర్తింపు పొందిన హరిణి ఆ దేశ మూడో మహిళా ప్రధానిగా చరిత్ర లిఖించారు. మరోవైపు, ఎన్‌పీపీకి చెందిన ఎంపీలు విజిత హెరాత్, లక్ష్మణ్ నిపుణరచిచి క్యాబినెట్ మంత్రులుగా ప్రమాణస్వీకారం చేశారు. ఇటీవల జరిగిన శ్రీలంక అధ్యక్ష ఎన్నికల్లో దిసనాయకే సంచలన విజయం సాధించి శ్రీలంక నూతన అధ్యక్షుడిగా పగ్గాలు చేపట్టిన విషయం తెలిసిందే. ప్రస్తుత పార్లమెంట్‌ను రెండు రోజుల్లో రద్దు చేస్తామని ఆయన సోమవారం వెల్లడించడంతో శ్రీలంకలో ముందస్తు పార్లమెంటు ఎన్నికలు నవంబర్‌లో జరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.మూసీ అభివృద్ధి ప్రాజెక్టు నిర్వాసితులకు

## డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు

**(1వపేజీ తరువాయి)**నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఆక్రమిత చెరువులు, నాలాలతోపాటు మూసీ పరివాహక ప్రాంతాల్లో నివసించే పేదల వివరాలు సేకరించాలని, వారికి డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు లేదా ప్రత్యామ్నాయం చూపించాలని ఆదేశించారు. ఔటర్ రింగ్‌రోడ్డు లోపల ఉన్న చెరువుల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని, ఆక్రమణలకు గురి కాకుండా పర్యవేక్షించేందుకు చెరువుల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ సమీక్షలో సంబంధిత అధికారులతోపాటు హైడ్రా కమిషనర్ రంగనాథ్ కూడా పాల్గొన్నారు.

## ఓటుకు నోటు కేసులో సీఎంకు బిగ్‌షాక్!

**(1వపేజీ తరువాయి)**హాజరవుతున్నారు. మిగితా ఎవరూ అటెండ్ అవ్వడం లేదు. నిత్యం విచారణ నుంచి మినహాయింపు కోరుతూ వస్తున్నారు. ఈ రోజు కూడా జరిగిన విచారణకు కేవలం మత్తయ్య ఒక్కరే హాజరయ్యారు. రేవంత్ రెడ్డి, ఉదయ్ సింహా, వేం కృష్ణ కీర్తన్, సండ్ర వెంకట వీరయ్య, సెబాస్టియన్ విచారణ నిమిత్తం కోర్టుకు రాలేదు. దీంతో నాంపల్లి కోర్టు ధర్మాసనం తీవ్ర అసహనం వ్యక్తం చేసింది.
దీంతో వారందరికీ నాంపల్లి కోర్టు కీలక ఆదేశాలు జారీచేసింది. ఈరోజు విచారణ వరకు మినహాయింపు ఇస్తున్నామని, తదుపరి విచారణకు తప్పకుండా హాజరుకావాల్సిందేనని స్పష్టం చేసింది. వచ్చేనెల 16వ తేదీకి విచారణ వాయిదా వేయగా.. ఆ రోజు ముఖ్యమంత్రి రేవంత్ సహా మిగితా నిందితులు తప్పకుండా కోర్టుకు రావాలని స్పష్టం చేసింది.
గతంలో ఏసీబీ కేసును వేరే రాష్ట్రానికి బదిలీ చేయాలని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఇటీవల ఆ కేసులో న్యాయస్థానం తీర్పునిచ్చింది. వేరే రాష్ట్రానికి బదిలీ చేసేందుకు అంగీకరించలేదు. మరోవైపు.. ఈ కేసులో ఎలాంటి జోక్యం చేసుకోవద్దని రేవంత్ రెడ్డికి సూచించింది. తాజాగా.. నాంపల్లి కోర్టు ఆదేశాలతో వచ్చేనెల 16న రేవంత్ రెడ్డితోపాటు మిగితా నిందితులు కోర్టుకు హాజరవుతారా లేదా అని ఉత్కంఠ కనిపిస్తోంది. ఒకవేళ హాజరైతే కోర్టు ఎలాంటి తీర్పునిస్తుందని అందరిలోనూ టెన్షన్ వాతావరణం నెలకొంది.

## భూ గమనాన్ని నియంత్రిస్తున్న

**(1వపేజీ తరువాయి)**కట్టడాల్లో ఇది కూడా ఒకటి. ఈ డ్యామ్‌లో ఉత్పత్తి అయ్యే జల విద్యుత్తు 22,500 మెగావాట్లు.. అంటే ప్రపంచంలోనే అతిపెద్దవైన మూడు అణువిద్యుత్తు కేంద్రాల ఉత్పత్తికి దాదాపు సమానం. ఈ డ్యామ్ నీటి నిల్వ కారణంగా భూమి అడుగున ఒత్తిడి పెరిగి భూకంపాలు సంభవించే అవకాశముంది. ఈ ప్రాజెక్టు పనులను 1994లో ప్రారంభించి 2006లో పూర్తి చేశారు. డ్యామ్ నిర్మాణం కోసమే 114 పట్టణాలను, 1,680 గ్రామాలను చైనా నేల మట్టం చేసింది. ఫలితంగా 14 లక్షల మందికి పునరావసం కల్పించింది. యాంగ్జీ నదికి వరదలు వచ్చిన ప్రతిసారీ లక్షల మంది నిరాశ్రయులు అవుతూనే ఉన్నారు. వరద తీవ్రత పెరిగి ఈ డ్యామ్‌కు ఎటువంటి ప్రమాదం జరిగినా దిగువ ప్రాంతాలకు వినాశనం తప్పదు.

## ఒకే చట్టం పరిధిలోకి

**అమరావతి-నవభూమిబ్యూరో:** ఇకపై ఒకే చట్టం పరిధిలోకి అన్ని యూనివర్సిటీలను తీసుకురానున్నట్లు సీఎం చంద్రబాబు తెలిపారు. ఉన్నత విద్యశాఖపై ఆయన సమీక్ష నిర్వహించారు.ప్రభుత్వ వర్సిటీల బలోపేతం, పోస్టుల భర్తీ, ప్రమాణాల పెంపు అంశంపై అధికారులతో చర్చించారు. "బోర్డ్ ఆఫ్ గవర్నెన్స్ ఛైర్‌పర్సన్స్‌గా పారిశ్రామికవేత్తలను నియమించే ప్రతిపాదనలు చేస్తున్నాం. పీపీపీ విధానంలో ఏఐ వర్సిటీ ఏర్పాటు చేస్తాం. రాజధాని నవనగరాల్లో భాగంగా అమరావతిలో స్పోర్ట్స్ విలేజ్ నిర్మిస్తాం.
వచ్చే ఏడాది నుంచి కరికులమ్ మార్పునకు నిపుణులతో కమిటీ ఏర్పాటు చేస్తున్నాం. రాజకీయ జోక్యం లేకుండా పారదర్శకతతో వీసీలను నియమిస్తాం. విశ్వవిద్యాలయాల ర్యాంకింగ్‌కు ఐదేళ్ల ప్రణాళిక రూపొందిస్తున్నాం"అని తెలిపారు.

## సిట్ చీఫ్‌గా సర్వశ్రేష్ఠ త్రిపాఠి


**(1వపేజీ తరువాయి)**జారీ చేసింది.సిట్ చీఫ్‌గా గుంటూరు రేంజ్ ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠిని ప్రభుత్వం నియమించింది. సిట్‌లో విశాఖ రేంజ్ డీఐజీ గోపీనాథ్ జెట్టి, కడప ఎస్పీ హర్షవర్ధన్ రాజుతోపాటు మరికొందరు డీఎస్పీలు, సీఐలు, ఎస్ఐలు ఉండనున్నారు.

## రాజ్యసభ సభ్యత్వానికి

**(1వపేజీ తరువాయి)**పెంచలేదు. ఇప్పుడు ఉద్యమం పతాక స్థాయికి చేరుకుంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో 50శాతం పెంచాలి, చట్ట సభల్లో కూడా రిజర్వేషన్ పెంచాలి. రాజకీయాలకు అతీతంగా ఉంటా. బీసీ డిమాండ్లతో ఏ పార్టీ మద్దతు ఇస్తే.. ఆ పార్టీ మద్దతు తీసుకుంటా" అని ఆర్.కృష్ణయ్య తెలిపారు.

**11 నుంచి పతనం దిశగా...**

రాష్ట్రానికి సంబంధించి రాజ్యసభలో మొత్తం 11 స్థానాలున్నాయి. 2019లో రాష్ట్రంలో వైకాపా అధికారంలోకొచ్చాక మూడు విడతల్లో జరిగిన ఎన్నికల్లో మొత్తం 11 స్థానాలనూ వైకాపా సాధించింది. సంఖ్యాబలం పరంగా రాజ్యసభలో నాలుగో అతిపెద్ద పార్టీగా నిలిచింది. 'రాజ్యసభలో వందశాతం గెలిచాం. లోక్‌సభ, అసెంబ్లీలోనూ తెదేపాను జీరో చేస్తాం..' అంటూ అప్పట్లో ముఖ్యమంత్రి హోదాలో జగన్, వైకాపా కీలక నేతలు బీరాలు పలికారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో వైకాపా ఘోర పరాజయం తరువాత ఆ పార్టీ నుంచి వలసలు మొదలయ్యాయి. అవమానాలు, ఇబ్బందులూ ఉన్నా ఓపికతో అదే పార్టీలో కొనసాగిన పలువురు ఎంపీలు, ఎమ్మెల్సీలు ఇప్పుడు వైకాపాను వీడుతున్నారు.



# జార్కండ్‌లో బీజేపీ ఈసారైనా గెలిచేనా..?

జార్కండ్ రాష్ట్రంలో పాగా వేసేందుకు భారతీయ జనతా పార్టీ (బీజేపీ) దృష్టి సారించింది. గత ఎన్నికల్లో తృటిలో చేజారిన విజయాన్ని ఈసారి ఎలాగైనా చేజిక్కించుకోవాలని విశ్వప్రయత్నాలు చేసింది.అట్టడుగు స్థాయిలో ఉన్న పార్టీ కార్యకర్తలతో సన్నిహిత బంధాన్ని ఏర్పరచుకోవడానికి రూపొందించిన 'రైషమారి' చొరవ సరైన మార్గంగా ఆ పార్టీ ఎంచుకుంది. పంచాయతీ స్థాయిలో వేలాది మంది కార్యకర్తలతో విస్తృత సమావేశాలు నిర్వహిస్తోంది. బీజేపీ తన అట్టడుగు సంబంధాలను బలోపేతం చేయడమే కాకుండా జార్కండ్‌లో తన పరిధిని విస్తరించడానికి ప్రాంతీయ పార్టీలతో పొత్తులను కూడా చురుకుగా కొనసాగిస్తోంది.ఆల్ జార్కండ్ స్టూడెంట్స్ యూనియన్ వంటి భాగస్వాములతో ఈ వ్యూహాత్మక సహకారం మరియు జనతాదళ్ యునైటెడ్‌తో చర్చలు బీజేపీ సామర్థ్యాన్ని పెంచుకునేలా చేస్తోంది. ముఖ్యంగా ఏజేఎస్‌యూతో పొత్తు పెట్టుకోవడం ద్వారా గత ఎన్నికల్లో బీజేపీ కోల్పోయిన గిరిజన ఓట్లను తిరిగి చేజిక్కించుకోవడమే లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ప్రాంతీయ పార్టీలతో పొలుపంచుకోవడం ద్వారా, బీజేపీ అధికారంలోకి రావాలని ప్రయత్నిస్తోన్నట్టు కనిపిస్తోంది.సీట్ల భాగస్వామ్య ఏర్పాట్లపై ముందస్తు చర్చలు ప్రాంతీయ గుర్తింపు రాజకీయాలను స్వీకరించడం ద్వారా తన స్థానాన్ని పదిలపరచుకోవాలనే బీజేపీ ఉద్దేశం ఏంటో అందరికి అర్థం అయింది. జార్కండ్ ముక్తి మోర్చా (యొక్క సాంప్రదాయ పునాదిని బలహీనపరిచే లక్ష్యంతో గిరిజన సమస్యలను పరిష్కరించడంపై దృష్టి పెట్టడం బీజేపీ వ్యూహంలో కీలకమైన అంశం. చంపై సోరెన్ , గీతా కోడా వంటి ప్రభావవంతమైన గిరిజన వ్యక్తులను తన గుప్పిట్లోకి స్వాగతించడం ద్వారా, బీజేపీ గిరిజన ఓటర్లకు గాలం వేస్తోంది.గిరిజనుల గుర్తింపును కాపాడటంలో అక్రమ వలసలపై ఆందోళనలను పరిష్కరించడంలో పార్టీ నిబద్ధత గురించి అందరికి అర్థం అయ్యేలా ప్రచారం చేస్తోంది ఆ పార్టీ.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in


## డెప్యూటీ సీఎంగా ఉదయనిధి.. హింట్స్ ఇచ్చిన సీఎం ఎంకే స్టాలిన్..!



**న్యూఢిల్లీ-నవభూమి:** తమిళనాడు స్పోర్ట్స్ మినిస్టర్ ఉదయనిధి స్టాలిన్‌కు ప్రమోషన్ లభించబోతున్నది. త్వరలోనే డెప్యూటీ సీఎంగా బాధ్యతలు స్వీకరించనున్నారు. ఈ విషయాన్ని సీఎం ఎంకే స్టాలిన్ మంగళవారం హింట్స్ ఇచ్చారు. దీంతో పాటు మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణపై సైతం కీలక వ్యాఖ్యలు చేశారు. కేబినెట్ పునర్వ్యవస్థీకరణ, ఉదయనిధికి డిప్యూటీ సీఎం పదవిపై విలేకరుల అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానం ఇచ్చారు. నిరాశ పడాల్సిన అవసరం లేదని.. మార్పు ఉంటుందన్నారు. ఈశాన్య రుతుపవనాలను ఎదుర్కొనేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని.. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శితో చర్చించినట్లు తెలిపారు. ఉన్నతాధికారులతోనూ చర్చలు జరుపుతారన్నారు. అమెరికా పర్యటనలో వచ్చిన పెట్టుబడులపై శ్వేతపత్రం విడుదల చేయాలని ప్రతిపక్షాలు చేస్తున్న డిమాండ్‌పై స్పందిస్తూ.. పరిశ్రమల మంత్రి టీఆర్‌బీ రాజా ప్రకటన విడుదల చేశారని గుర్తు చేశారు.
అదొక శ్వేతపత్రమేనన్నారు. స్టాలిన్ అమెరికా పర్యటన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం 18 కంపెనీలతో రూ.7,616 కోట్ల విలువైన ఒప్పందాలు కుదుర్చుకుందన్నారు. రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించేందుకు అమెరికా పర్యటనకు వెళ్లిన స్టాలిన్ రెండుసార్లు క్యాబినెట్ పునర్వ్యవస్థీకరణపై స్పందించారు. ప్రభుత్వంలో ఉదయనిధి స్టాలిన్‌కు పెద్దపీట వేస్తారని పార్టీలో జోరుగా చర్చ సాగుతున్నది. ఇటీవల ఉదయనిధికి డిప్యూటీ సీఎం పదవి ఇచ్చే విషయంలో స్టాలిన్ నిర్ణయం తీసుకుంటారని ఇటీవల మంత్రి అన్బరసన్ తెలిపారు. తాజాగా సీఎం స్టాలిన్ వ్యాఖ్యలతో ఉదయనిధికి డిప్యూటీ సీఎం పదవి కట్టబెట్టడం ఖాయమని తెలుస్తున్నది. ప్రస్తుతం ఉదయనిధి యువజన సంక్షేమం, క్రీడల మంత్రిగా కొనసాగుతున్నారు. డీఎంకేలో యూత్ విభాగానికి కార్యదర్శిగా కొనసాగుతున్నారు. అయితే, డెప్యూటీ సీఎం పదవిపై ఉధయనిధి గతవారం ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టబోతున్నట్లుగా వచ్చిన వార్తలను కొట్టిపడేశాడు. పూర్తిగా సీఎం నిర్ణయమని తెలిపారు.

## లైంగిక దాడి కేసులో ఎమ్మెల్యే ముఖేశ్ అరెస్ట్



**న్యూఢిల్లీ- నవభూమి:** జస్టిస్ హేమ కమిటీ రిపోర్ట్ మలయాళీ సినీ పరిశ్రమను షేక్ చేస్తోంది. మహిళా నటులపై లైంగిక వేధింపులకు సంబంధించిన రిపోర్టు ఇండస్ట్రీని వణికిస్తున్నది. చాలామంది ప్రముఖ నటీనటులు, దర్శకులు, రాజకీయ నేతలు తీవ్ర ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. ఈ క్రమంలో నటుడు, సీపీఐఎం నేత, కొల్లాం ఎమ్మెల్యే ఎమ్ ముఖేశ్‌పై కూడా ఇలాంటి ఆరోపణలే వచ్చిన విషయం తెలిసిందే. లైంగిన దాడి ఆరోపణల నేపథ్యంలో కేరళ పోలీసులు ఎఫ్ఐఆర్ కూడా కేసు నమోదు చేశారు. ప్రస్తుతం ఆయన మీటూ కేసులో విచారణను ఎదుర్కొంటున్నారు.ఇందులో భాగంగానే కేసును దర్యాప్తు చేస్తున్న ప్రత్యేక దర్యాప్తు బృందం సిట్ ముందు ఇవాళ విచారణకు హాజరయ్యారు. ఇక విచారణలో భాగంగా అతన్ని దాదాపు మూడు గంటల పాటు అధికారులు ప్రశ్నించారు. విచారణ అనంతరం ఎమ్మెల్యేను అదుపులోకి తీసుకున్న పోలీసులు వైద్య పరీక్షల నిమిత్తం ఎర్నాకులం జిల్లా ఆసుపత్రికి తీసుకెళ్లారు. అయితే, ఆయనకు కోర్టు ముందస్తు బెయిల్ మంజూరు చేయడంతో వైద్య పరీక్షల అనంతరం విడిచిపెట్టారు.

## దేశంలో కండోమ్ లేని శృంగారం వైపే జంటల మొగ్గు..

### కండోమ్‌ల వినియోగం ఎక్కడ ఎక్కువంటే..!



**న్యూఢిల్లీ- నవభూమి:** దేశంలో కండోమ్ వినియోగించకుండా శృంగారం చేసే ట్రెండ్ రోజురోజుకు పెరిగిపోతున్నది. ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదిక విడుదల చేసిన ప్రతిసారి.. దేశంలో కండోమ్ లేకుండా శృంగారం చేసేవాళ్ల సంఖ్య పెరుగుతోందని చెబుతోంది. ఈసారి కూడా అదే మాట చెప్పింది. అంతేగాక ఏయే రాష్ట్రాల్లో కండోమ్‌ల వినియోగం ఎక్కువగా ఉందో కూడా వెల్లడించింది.కండోమ్‌ల వాడకంపై ఆరోగ్య శాఖ నిరంతరం అవగాహన కల్పిస్తున్నది. అయినా దాని మాత్రం తగ్గుతోంది. ప్రస్తుతం ఏయే రాష్ట్రాలు కండోమ్‌లను ఎక్కువగా వినియోగిస్తున్నాయనే విషయం తాజా అధ్యయనంలో వెల్లడైంది. నేషనల్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫ్యామిలీ హెల్త్ నిర్వహించిన ఈ సర్వేలో.. కేంద్రపాలిత ప్రాంతం దాద్రా నగర్ హవేలీలో కండోమ్‌ల వినియోగం అత్యధికంగా ఉంది.కేవలం రాష్ట్రాలపరంగా చూస్తే ఆంధ్రప్రదేశ్ కండోమ్‌ల వినియోగంలో తొలి స్థానంలో ఉన్నది. ఓవరాల్‌గా చూస్తే మాత్రం దాద్రా నగర్ హవేలి తొలి స్థానంలో, ఏపీ రెండో స్థానంలో ఉన్నాయి. దాద్రా నగర్ హవేలీలో ప్రతి 10 వేల జంటలలో 993 జంటలు శృంగార సమయంలో కండోమ్‌లను వినియోగిస్తున్నాయి. ఏపీలో ప్రతి 10 వేల జంటల్లో 978 జంటలు కండోమ్‌లు వాడుతున్నాయి.ఇదిలావుంటే కర్ణాటకలో మాత్రం ప్రతి 10 వేల జంటల్లో కేవలం 307 జంటలు మాత్రమే కండోమ్‌లను వినియోగిస్తున్నాయి. పుదుచ్చేరిలో ప్రతి 10 వేల జంటల్లో 960 జంటలు, పంజాబ్‌లో ప్రతి 10 వేల జంటల్లో 895 జంటలు, చండీగఢ్‌లో ప్రతి 10 వేల జంటల్లో 822 జంటలు, హర్యానాలో ప్రతి 10 వేల జంటల్లో 685 జంటలు శృంగారం కోసం కండోమ్‌లు వాడుతున్నారు.ఇక హిమాచల్ ప్రదేశ్‌లో ప్రతి 10 వేల జంటల్లో 567 జంటలు, రాజస్థాన్‌లో ప్రతి 10 వేల జంటల్లో 514 జంటలు, గుజరాత్‌లో ప్రతి 10 వేల జంటల్లో 430 జంటలు కండోమ్‌లు వినియోగిస్తున్నాయి. అదేవిధంగా దేశంలో కండోమ్‌ల గురించి తెలియని వారు ఆరు శాతం మంది ఉన్నారని తాజా నివేదిక పేర్కొంది. అంటే దేశంలో 94 శాతం మందికి మాత్రమే కండోమ్ గురించి తెలుసు. దేశంలో ఏటా సగటున 33.07 కోట్ల కండోమ్‌లు సేల్ అవుతున్నాయని అధ్యయనం తెలిపింది.

# అంతరిక్ష పరిశోధనల్లో పోటీ వద్దు: రాకేశ్ శర్మ



**బెంగుళూరు- నవభూమి:** అంతరిక్షంలోకి వెళ్లిన తొలి భారతీయుడిగా రాకేశ్ శర్మ రికార్డు సృష్టించిన విషయం తెలిసిందే. రష్యాకు చెందిన సోయేజ్ టీ11 వ్యోమనౌక ద్వారా ఆయన సాల్‌యుట్-7 స్పేస్ స్టేషన్‌కు వెళ్లారు. 1982 ఏప్రిల్‌లో ఆయన ఆ ట్రిప్ చేశారు. 8 రోజులు అంతరిక్షంలో ఉన్న రాకేశ్ శర్మ.. ఆ స్పేస్ నుంచి భారత్‌ను ఫోటో తీశాడు. భారరహిత స్థితిలో శరీరంపై ఎటువంటి ప్రభావం పడుతుందన్న కోణంలో యోగా ఎక్సర్‌సైజుల ద్వారా స్టడీ కూడా చేశాడు.భారత వైమానిక దళానికి చెందిన రాకేశ్ శర్మతో పాటు మరో పైలెట్ రావిష్ మల్హోత్రా కూడా రష్యాలో శిక్షణకు ఎంపికయ్యారు. కానీ రాకేశ్ శర్మ మాత్రమే నింగిలోకి వెళ్లారు. ప్రస్తుతం తమిళనాడులోని కూనూరులో ఆయన నివాసం ఉంటున్నారు. ఇటీవల ఓ మీడియా సంస్థకు ఆయన ఇంటర్వ్యూ ఇచ్చారు. దాంట్లో అనేక అంశాలపై ఆయన అభిప్రాయాలు వ్యక్తం చేశారు.శిక్షణ కోసం రష్యా వెళ్లిన సమయంలో.. ఆ దేశ భాష అర్థం కాలేదన్నారు. కానీ శిక్షణ కొనసాగుతున్నా కొద్దీ.. రష్యన్ భాషపై పట్టు వచ్చిందన్నారు. ఇక రష్యాలో ఉన్న అతిశీతల వాతావరణాన్ని తట్టుకోవడం కూడా కష్టమైందేనన్నారు. వింటర్ సీజన్‌లో మైనస్ 30 ఉష్ణోగ్రతలో గడపాల్సి వచ్చినట్లు చెప్పారు. సాల్‌యుట్-7 స్పేస్ స్టేషన్ 1971లో తొలిసారి లాంచ్ చేశారు. 1991 వరకు ఆ స్పేస్ స్టేషన్ ఉన్నది. 1982లో రాకేశ్ శర్మ ఆ స్టేషన్‌లో భూమి చుట్టూ రౌండేశారు.
అంతరిక్షంలోకి వెళ్లి.. కిందకు చూస్తూ.. భూమి మీద హద్దులు ఏమీ కనిపించవని రాకేశ్ శర్మ తన ఇంటర్వ్యూలో ఓ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ప్రపంచ దేశాలు అంతరిక్ష పరిశోధనల్లో కలిసికట్టుగా ఉండాలని ఆయన పేర్కొన్నారు. అన్ని దేశాలు కలిసి రోదసి పరిశోధనలు చేస్తే, భూమి మీద సమస్యలు ఉండవన్నారు. సంపద అందరికీ సమానంగా అందకపోవడం వల్లే భూమి మీద సమస్యలు వస్తున్నాయని, ఒకవేళ స్పేస్ ప్రోగ్రాముల్లో దేశాలు పోటీపడితే, ఇలాంటి సమస్యలు అంతరిక్షంలో కూడా వస్తాయన్నారు.హీలియంతో పాటు అరుదైన కొన్ని ఖనిజాలు భూమి మీద అంతరిస్తున్నాయని, వాటి కోసం అంతరిక్షంలోని ఆస్టరాయిడ్స్‌పై భవిష్యత్తులో మైనింగ్ జరిగే అవకాశాలు ఉన్నట్లు శర్మ అంచనా వేశారు. జాతీయ జెండాలను ధరించి అంతరిక్షానికి వెళ్తే, అప్పుడు సమస్యలు అక్కడ కూడా వస్తాయన్నారు. అందుకే స్పేస్ పరిశోధనల్లో కలిసికట్టుగా ఉండాలన్నారు. ఒకవేళ ప్రపంచ దేశాలన్నీ కలిసి అంతరిక్ష పరిశోధనలు చేపడితే, అక్కడ ఉన్న వనరుల్ని భూమికి తీసుకువస్తే, అప్పుడు భూమిపై సమస్యలు తొలిగిపోతాయన్నారు. లేదంటే భూమి మీద ఉన్న పరిస్థితులే అక్కడ కూడా తయారవుతాయన్నారు.
శాటిలైట్ టెక్నాలజీలో ఇండియా మంచి స్థితిలో ఉన్నదని, అంతరిక్షంలో ఎక్కువ కాలం మనుషులు జీవించవచ్చు అన్న సమాచారం రష్యా వద్ద ఉన్నదని, అమెరికా వద్ద అత్యాధునిక టెక్నాలజీ ఉన్నదని రాకేశ్ శర్మ తెలిపారు. భారతీయుడిగానో, రష్యన్‌గానో, చైనీస్, అమెరికా పౌరుడిగానో స్పేస్‌లోకి వెళ్లవద్దు అని, భూమి నుంచి వెళ్లిన మనుషులుగా అంతరిక్షానికి వెళ్లాలని, అలాంటి మార్పు రావాలని, ఎందుకంటే భూమి నుంచి వేల కిలోమీటర్ల దూరం వెళ్లి అక్కడ నేను భారతీయుడిని, రష్యన్‌ను, చైనా, అమెరికా దేశస్థుడని చెప్పుకోలేమన్నారు.
రాకేశ్ శర్మకు హీరో ఆఫ్ ద సోవియేట్ యూనియన్ అవార్డు దక్కింది. రష్యాకు చెందిన మిగ్-21, మిగ్-23, మిగ్-27 యుద్ధ విమానాలను నడిపినట్లు చెప్పారు. 1971 బంగ్లాదేశ్ యుద్ధంలో 21 సార్లు మిగ్-21 యుద్ధ విమానాన్ని నడిపినట్లు వెల్లడించారు. మిగ్-21 విమానం నుంచి సురక్షితంగా బయటపడ్డానని, ఎందుకంటే దాంట్లే అన్నీ సేఫ్టీ ఫీచర్స్ ఉన్నట్లు చెప్పారు.

## నాలుగు రోజుల్లో 14 లక్షల లడ్డూల విక్రయం.. కల్తీ అంశం అమ్మకాలపై ఎలాంటి ప్రభావం చూపలేదన్న అధికారులు



**తిరుపతి - నవభూమి:** మహాప్రసాదంగా భావించే తిరుపతి లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి, జంతువుల కొవ్వు వినియోగం అంశం ప్రస్తుతం దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. ఈ అంశం ఏపీ రాజకీయాలను కుదిపేస్తోంది. ఈ ఆరోపణల నేపథ్యంలో ప్రజలు ఎంతో ఇష్టంగా తినే తిరుమల లడ్డూ చుట్టూ వివాదం నెలకొంది. తెలుగు రాష్ట్రాలతో పాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న శ్రీవారి భక్తులు దీనిపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.అయితే, ఈ వివాదం లడ్డూ విక్రయాలపై ఎలాంటి ప్రభావం చూపలేదని టీటీడీ అధికారులు తాజాగా స్పష్టం చేశారు. గడిచిన నాలుగు రోజుల్లో మొత్తం 14 లక్షల లడ్డూలు విక్రయించినట్లు వెల్లడించారు. ఈ నెల 19న మొత్తం 3.59 లక్షల లడ్డూలు అమ్ముడయ్యాయి. సెప్టెంబర్ 20వ తేదీన 3.17 లక్షలు, సెప్టెంబర్ 21న 3.67 లక్షలు, సెప్టెంబర్ 22న 3.60 లక్షల లడ్డూలు అమ్ముడైనట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. సగటున రోజుకు 3.50 లక్షల లడ్డూలు విక్రయించామని పేర్కొన్నారు.
శ్రీవారి లడ్డూ ప్రసాదంలో వాడిన నెయ్యిలో జంతువుల కొవ్వులు కలిశాయనే వార్తలు ఇటీవల పెద్ద దుమారం రేపాయి. ఈ క్రమంలో జరిగిన మహా పాపానికి పరిహారంగా తిరుమల శ్రీవారి ఆలయంలో శాంతి హోమం, పంచగవ్య ప్రోక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధానార్చకులు వేణుగోపాల దీక్షితులు మాట్లాడుతూ.. ఆలయంలోని అన్ని విభాగాల్లో ప్రోక్షణ కార్యక్రమాలు చేశామని తెలిపారు. ప్రసాదాల తయారీ కేంద్రాల్లోనూ ప్రోక్షణ చేస్తున్నామని అన్నారు. తెలిసీ తెలియక జరిగిన దోషాలు శాంతి హోమం, ప్రోక్షణతో తొలగుతాయని అన్నారు. చివరగా పూర్ణాహుతి కార్యక్రమంతో అన్ని దోషాలు తొలగిపోతాయని చెప్పారు.

## విడాకుల సంఖ్య పెరగడానికి ఇదే ప్రధాన కారణం : ఆశా భోంస్లే




**న్యూఢిల్లీ-నవభూమి:** ప్రస్తుత సమాజంలో విడాకుల సంస్కృతి పెరిగిపోయింది. ముఖ్యంగా యువత చిన్న చిన్న సమస్యలను కూడా పెద్దవిగా చూస్తూ పెళ్లైన నెలల వ్యవధిలోనే తమ బంధానికి స్వస్తి పలుకుతున్నారు. ఈ నేపథ్యంలో యువతరంలో విడాకుల రేటు పెరగడంపై ప్రముఖ గాయని ఆశా భోంస్లే ఆందోళన వ్యక్తం చేశారు. ఆధ్యాత్మికవేత్త రవిశంకర్ తో ఆమె ఓ చర్చలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విడాకుల అంశాన్ని ప్రస్తావిస్తూ.. యువతీయువకులు ఒకరిపై ఒకరు త్వరగా విసుగు చెందుతున్నారన్నారు.
'నా భర్తపై నాకు కోపం వచ్చినప్పుడు మా అమ్మ దగ్గరకు వెళ్లి కొన్ని రోజులు అక్కడే ఉండి వచ్చేదాన్ని. అంతేకానీ, విడాకులు ఇవ్వాలనే ఆలోచన ఎప్పుడూ రాలేదు. ఈ రోజుల్లో ప్రతినెలా విడాకులు తీసుకొనేవారి సంఖ్య పెరుగుతోంది. ఇలా ఎందుకు జరుగుతోంది?' అని ఆమె రవిశంకర్‌ను ప్రశ్నించారు. దానికి ఆయన సమాధానం చెబుతూ.. 'మీరు పాటలతో అందరినీ సంతోషపరుస్తారు. మీకు దేవుడిపై నమ్మకం ఉంది.. అలాగే కష్టాలను తట్టుకునే శక్తి కూడా ఉంది. నేటితరానికి సహనం తగ్గిపోయింది' అని అన్నారు.
'నేను చిత్ర పరిశ్రమలో చాలా సంవత్సరాల నుంచి పని చేస్తున్నాను. నా కెరీర్‌లో ఎంతోమందిని చూశాను. ప్రస్తుత తరంతో పోలిస్తే గతంలో వారు ఎప్పుడూ ఇలాంటి కఠినమైన నిర్ణయాలు తీసుకోలేదు. యువతీయువకుల మధ్య ప్రేమ చాలా త్వరగా ముగుస్తోంది. ఒకరిపై ఒకరు త్వరగా విసుగు చెందుతున్నారు. విడాకుల సంఖ్య పెరగడానికి ఇదే ప్రధాన కారణం' అని ఆశా భోంస్లే అన్నారు. ఇక ఇదే సందర్భంగా మహిళలు పిల్లల్ని కనేందుకు ఆసక్తి చూపకపోవడంపై కూడా ఆశా భోంస్లే తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.ఈ రోజుల్లో స్త్రీలు సంతానాన్ని ఓ భారంగా భావిస్తున్నారన్నారని, అన్ని వర్గాల మహిళలు ఇదే ధోరణితో ఉన్నారన్నారు. 'ఈ రోజుల్లో స్త్రీలు సంతానాన్ని భారంగా భావిస్తున్నారు. నేను 10 సంవత్సరాల వయసులో ప్లేబ్యాక్ సింగర్‌గా కెరీర్ ప్రారంభించాను. ఆ తర్వాత నేను నా కెరీర్‌తోపాటు ముగ్గురు పిల్లల్ని పెంచి పెద్ద చేశాను. వారికి వివాహం చేశాను. ఇప్పుడు నాకు మనవరాళ్లు కూడా ఉన్నారు. నా భర్త లేకుండా నేను అన్ని బాధ్యతలను విజయవంతంగా, ఒంటరిగా నిర్వర్తించాను. నా పిల్లల చదువుల విషయంలో ఎక్కడా రాజీ పడలేదు. ఎంతో సహనంతో వ్యవహరించా. నా బిజీ వృత్తిలో రాత్రి పగలూ పని చేస్తూనే ఈ బాధ్యతలను నిర్వర్తించా' అని ఆశా భోంస్లే వివరించారు.కాగా, ఆశా భోంస్లే తన 16వ ఏటా గణపత్రావ్ భోంస్లేని వివాహం చేసుకున్నారు. కుటుంబ సభ్యుల అభీష్టానికి విరుద్ధంగా 1949లో గణపత్రావ్‌ను ఆమె మనువాడారు. అయితే, 1960లో ఆయనతో విడాకులు తీసుకున్నారు. ఆ తర్వాత 1980లో ప్రముఖ గాయకుడు ఆర్‌డీ బర్మన్‌ను ఆశా వివాహం చేసుకుంది. ఆయన 1994లో జనవరిలో మరణించారు. ఇక 91 ఏళ్ల ఆశా భోంస్లే తన కెరీర్‌లో 12 వేలకుపైగా పాటలు పాడారు.

## కర్నాటక సీఎం సిద్దరామయ్యకు.. హైకోర్టులో ఎదురుదెబ్బ



**బెంగుళూరు- నవభూమి:** కర్నాటక సీఎం సిద్ధరామయ్య()కు.. హైకోర్టులో చుక్కెదురైంది. ముడా స్కామ్‌లో సీఎంను విచారించాలని గవర్నర్ థావర్ చాంద్ గెహ్లాట్ చేసిన నిర్ణయాన్ని సవాల్ చేస్తూ సిద్దరామయ్య కోర్టును ఆశ్రయించారు. జస్టిస్ ఎం నాగప్రసన్న నేతృత్వంలోని బెంచ్ ఈ కేసులో తీర్పును ఇచ్చింది. గవర్నర్ గెహ్లాట్ వ్యక్తిగత నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నదని, ఆయన పూర్తిగా మెదడు పెట్టి ఈ నిర్ణయం తీసుకున్నట్లు జస్టిస్ నాగప్రసన్న తెలిపారు. అందుకే సీఎంను ప్రాసిక్యూట్ చేయాలని గవర్నర్ తీసుకున్న నిర్ణయంలో ఎటువంటి లోపం లేదని హైకోర్టు తెలిపింది.మైసూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీలో సుమారు 14 సైట్లను అక్రమ రీతిలో సీఎం సిద్దరామయ్య భార్యకు అప్పగించినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఆ కేసులో సీఎం సిద్దును విచారించాలని గవర్న్ గెహ్లాట్ ఆదేశాలు ఇచ్చారు. అవినీతి నిరోధక చట్టంలోని సెక్షన్ 17ఏ ప్రకారం, భారతీయ నాగరిక సురక్షా సంహితలోని సెక్షన్ 218 ప్రకారం.. సీఎంను విచారించే అవకాశాలు ఉన్నట్లు గవర్నర్ తన ఆదేశాల్లో తెలిపారు. సిద్దరామయ్య తరపున ప్రముఖ న్యాయవాది అభిషేక్ మనూ సింఘ్వీ, ప్రొఫసర్ రవివర్మ కుమార్ వాదించారు. ఇక గవర్నర్ తరపున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా, అడ్వకేట్ జనరల్ శశి కిరణ్ షెట్టి తమ వాదనలు వినిపించారు.

## ఓపెన్ ఏఐ ఎక్స్ ఖాతా హ్యాక్.. క్రిప్టో కరెన్సీ ప్రకటన దర్శనం



**న్యూఢిల్లీ- నవభూమి:** 'చాట్ జీపీటీ' సృష్టికర్త ఓపెన్ ఏఐ సంస్థ ప్రస్తుతం హ్యాకర్ల సంబంధిత సమస్యలను ఎదుర్కొంటోంది. తాజాగా ఆ సంస్థకు చెందిన ఒక ఎక్స్ ఖాతా హ్యాక్‌కు గురైంది. అందులో హ్యాకర్లు క్రిప్టో కరెన్సీ ప్రకటన పోస్టు చేశారు. ఆ క్రిప్టో టోకెన్లు ఓపెన్ ఏఐకి చెందినవిగా పేర్కొన్నారు. ఎక్స్ ఖాతా హ్యాక్ గురించి సంస్థ అధికారికంగా ప్రకటించింది. అనే ఖాతా సోమవారం ఉదయం హ్యాక్‌కు గురైనట్లు తమ సంస్థ గమనించిందని తెలిపింది. ఆ ఖాతా నుంచి సాయంత్రం 7 గంటల సమయంలో ఈ పోస్టులు వచ్చినట్లు వెల్లడించింది. ఇవి న్యూయార్క్ సహా కొన్నిచోట్ల కనిపిస్తున్నట్లు పేర్కొంది. దీనిపై దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించింది.
%కాగా, సంస్థలో కీలక ఉద్యోగి అయిన జేసన్ వీ ఎక్స్ ఖాతా కూడా ఆదివారం హ్యాక్‌కు గురైంది. ఆ ఖాతాను హ్యాక్ చేసిన హ్యాకర్లు క్రిప్టో పోస్టులు పెట్టారు. అంతేకాదు, ఈ ఏడాది జూన్‌లో ఓపెన్ ఏఐ చీఫ్ సైంటిస్ట్ జాకబ్ పచోకీ ఖాతా కూడా హ్యాక్ అయ్యింది. గత ఏడాది జూన్‌లో కంపెనీ చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ మారియా మురాటీస్ ఖాతా తాత్కాలికంగా గుర్తుతెలియని వ్యక్తులు ఉపయోగించారు.

## తమిళనాడులోని 11 ప్రదేశాల్లో ఎన్ఐఏ సోదాలు




**న్యూఢిల్లీ- నవభూమి:** తమిళనాడులోని 11 ప్రదేశాల్లో ఇవాళ ఎన్ఐఏ సోదాలు( నిర్వహిస్తోంది. ఉగ్రవాదం కుట్ర కేసులో ఆ తనిఖీలు జరుగుతున్నాయి. ఈ విచారణకు సంబంధించిన మరిన్ని వివరాలు వెల్లడి కావాల్సి ఉన్నది. చెన్నై, పుదుకొట్టై, కన్యాకుమారిల్లో సోదాలు జరుగుతున్నాయి. హిజ్ ఉత్ తహిర్ కేసు విచారణలో భాగంగా ఈ తనిఖీలు నిర్వహిస్తున్నారు. నిషేధిత ఉగ్రవాద సంస్థలకు రిక్రూట్మెంట్ చేస్తున్న నేపథ్యంలో ఎన్ఐఏ ఈ తనిఖీలు చేపట్టింది.

## అతి వాడకంతో.. యాంటీ బయోటిక్స్ పనిచేయని పరిస్థితి: ఐసీఎంఆర్



**న్యూఢిల్లీ- నవభూమి:** మనం ఏదైనా వ్యాధి బారినపడ్డా, శరీరం లోపలి అవయవాలకు ఇన్‌ఫెక్షన్లు సోకినా.. వాటి నుంచి మనల్ని కాపేడేవి 'యాంటీ బయోటిక్స్'. అయితే, వీటి అతి వాడకంతో.. సమయానికి ఔషధాలు పనిచేయని పరిస్థితి నెలకొన్నదని భారత వైద్య పరిశోధన మండలి (ఐసీఎంఆర్) తాజా నివేదిక వెల్లడించింది.
యాంటీ బయోటిక్స్ దుర్వినియోగం వ్యాధికారక క్రిముల సామర్థ్యాన్ని పెంచిందని, ఈ నేపథ్యంలో మూత్రనాళాలు, రక్తనాళాల ఇన్‌ఫెక్షన్స్, టైఫాయిడ్, న్యుమోనియా వ్యాధులు సాధారణ యాంటీ బయోటిక్స్‌కు లొంగటం లేదని తెలిపింది. ఔషధాల్ని తట్టుకునే శక్తి వ్యాధి కారక క్రిముల్లో ఏర్పడిందన్న సంగతి నివేదిక పేర్కొన్నది. ఈ వ్యాధులను నయం చేయటం ముందు ముందు సవాల్‌గా మారుతుందని నివేదిక అభిప్రాయపడింది. దేశంలో యాంటీ బయోటిక్స్ నిరోధకతకు సంబంధించి ఐసీఎంఆర్ నుండి వెలువడిన 7వ నివేదిక.

## దేశంలో అత్యంత అందమైన ఆరు రైలు ప్రయాణాలివే!

**న్యూఢిల్లీ- నవభూమి:** దేశంలో అత్యంత అందమైన రైలు ప్రయాణాల్లో కొన్నింటి జాబితాను రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ 'ఎక్స్'లో పంచుకున్నారు. ఆరు ప్రయాణాలను ఈ జాబితాలో పేర్కొన్న ఆయన.. మొదటి స్థానంలో గుజరాత్‌లోని కచ్‌లో తెల్లటి ఇసుక ఎడారి మీదుగా సాగే రైలు ప్రయాణానికి చోటు కల్పించారు.తర్వాత యునెస్కో ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తింపు పొందిన నీలగిరి



మౌంటైన్ రైల్వే, జమ్ము కశ్మీర్‌లో బనిహాల్ నుంచి బద్గాం వరకు జరిగే ప్రయాణం, గోవా దూద్‌సాగర్ జలపాతం మీదుగా వెళ్లే రైలు, కేరళలోని కప్పిల్‌లో కొబ్బరి తోటల నుంచి సాగే రైలు ప్రయాణం, హిమాచల్‌ప్రదేశ్‌లో కల్క నుంచి సిమ్లా వరకు ఉన్న టాయ్ ట్రెయిన్ గురించి ఆయన పోస్ట్ చేశారు.

## ఆశయం మంచిదే కానీ...

ప్రమాదం పొంచి ఉందని అర్థమైనప్పుడు కఠిన నిర్ణయాలు తీసుకోక తప్పదు. ప్రపంచాన్ని, అందులోనూ మన దేశాన్ని పీడిస్తున్న ప్లాస్టిక్ దుర్వినియోగంపై కొరడా ఝుళిపించడం అర్థం చేసుకోదగినదే. ఈ జూలై 1 నుంచి దేశవ్యాప్తంగా 'తక్కువ ఉపయోగం, ఎక్కువగా వ్యర్థాలు పేరుకొనే' కొన్ని రకాల సింగిల్ యూజ్ ప్లాస్టిక్ తయారీ, అమ్మకం, వినియోగాలను నిషేధిస్తూ కేంద్ర ప్రభుత్వం ఒక అడుగు ముందుకు వేసింది. అలాగే, ప్లాస్టిక్ వస్తువుల ఉత్పత్తిదారులు, ఎగుమతి దారులు, బ్రాండ్ ఓనర్లు తప్పనిసరిగా నిర్ణీతస్థాయిలో ప్లాస్టిక్ రీసైక్లింగ్ చేయాలని షరతు పెట్టింది. గత ఫిబ్రవరిలోనే రీసైక్లింగ్ నిబంధనలు ప్రకటించిన సర్కారు ఇప్పుడు నిషేధపుటుత్తర్వులు అమలులోకి తెచ్చింది. ప్లాస్టిక్‌కు చౌక ప్రత్యామ్నాయాలు అందుబాటులో లేవంటూ వ్యతిరేకులు వాదిస్తున్న వేళ ప్రభుత్వం తన ఆలోచనను ఆచరణలో పెట్టేందుకు బోలెడన్ని కసరత్తులు చేయక తప్పదు. ప్రభుత్వ ఉత్తర్వులతో ఇకపై ప్లాస్టిక్ ప్లేట్లు, స్పూన్లు, గ్లాసులు, స్ట్రాలు, స్వీట్ బాక్సులు, ఐస్‌క్రీమ్ పుల్లలు, సిగరెట్ ప్యాక్‌లు, పీవీసీ బ్యానర్లు, కొన్ని ప్లాస్టిక్ ప్యాకేజింగ్ సామగ్రి %--% ఇలా 19 రకాల ఉత్పత్తులు నిషిద్ధం. ప్రస్తుతం 75 మైక్రాన్ల కన్నా తక్కువ మందం ఉన్న ప్లాస్టిక్ సంచీలపైనే నిషేధం పెట్టారు. డిసెంబర్ కల్లా 120 మైక్రాన్ల కన్నా తక్కువున్న అన్నిటినీ నిషేధించాలన్నది ప్రభుత్వ ఆలోచన. ప్రస్తుతానికైతే, ప్యాకింగ్ కోసం ప్లాస్టిక్ వినియోగించవచ్చంటూ త్వరితగతిన అమ్ముడయ్యే వినియోగ వస్తువుల (ఎఫ్ఎంసీజీ) రంగాన్ని కొన్ని నిబంధనలతో ప్రభుత్వం అనుమతించింది. ప్లాస్టిక్ నిషేధ నిర్ణయాన్ని ఉల్లంఘించినవారికి పర్యావరణ పరిరక్షణ చట్టంలోని సెక్షన్ 15 కింద, దాని ఆధారంగా వివిధ నగరపాలక సంస్థలు చేసుకున్న చట్టాల కింద శిక్ష తప్పదని సర్కారు హెచ్చరిక. ప్రభుత్వ కఠిన నిర్ణయం వెనుక పెద్ద కథే ఉంది. మన దేశంలో వార్షిక తలసరి ప్లాస్టిక్ వ్యర్థాల సృష్టి దాదాపు 4 కిలోలు. ప్రపంచంలోని మిగిలిన అనేక దేశాలతో పోలిస్తే, ఇది కొంత తక్కువగా అనిపించవచ్చు. కానీ, మొత్తంగా చూస్తే మాత్రం ప్రపంచంలో చైనా, అమెరికాల తర్వాత అత్యధికంగా ప్లాస్టిక్ వ్యర్థాలను ఉత్పత్తి చేస్తున్నది మన దేశమే. కచ్చితమైన లెక్కలు లేవు కానీ, 2015లో 95 లక్షల టన్నుల ప్లాస్టిక్ వ్యర్థాలకు కారణమయ్యామని సర్కారు మాట. ఇక, 2019-20 లెక్కల ప్రకారం ప్లాస్టిక్ వ్యర్థాల్లో 12 శాతాన్నే మన దేశం రీసైకిల్ చేస్తోంది. మరో 20 శాతాన్ని కాల్చేస్తోంది. మిగతా 68 శాతం చెత్త రూపంలో, భూమిలో కలిసీ కలవక హాని కలిగిస్తున్నాయి. అలాగే, మన దేశంలో సగటున ప్రతి వ్యక్తీ ఏటా 9.5 కిలోల ప్లాస్టిక్ వ్యర్థాలు సముద్రంలో కలవడానికి కారణమవుతున్నాడు. ఇది ఆందోళనకరం. ఇకనైనా మేల్కొనకుంటే కూర్చున్న కొమ్మనే నరుక్కుంటూ, మనం నివసిస్తున్న పుడమి విధ్వంసానికి మనమే కారణమవుతాం. నిజానికి, 2022 కల్లా దేశంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను వాడకుండా చేస్తామంటూ 2018లోనే ప్రపంచ పర్యావరణ దినాన మన దేశం ప్రకటించింది. దానికి తగ్గట్టే ఇప్పుడీ నిషేధపు చర్య. ఈ నిర్ణయం వెనుక ఉన్న సదుద్దేశాన్ని స్వాగతిస్తూనే, అమలులో ఉన్న సాధకబాధకాలనూ గ్రహించాల్సి ఉంది. ఆ మాటకొస్తే, గత అయిదేళ్లలో దేశంలో కనీసం 20కి పైగా రాష్ట్రాలు తమ తమ ప్రాంతాల్లో ప్లాస్టిక్ వినియోగంపై ఏదో ఒక నియంత్రణ పెడుతూనే వచ్చాయి. ఆశయం మంచిదే అయినా, ఆశించినంతగా ఆ నియంత్రణలు అమలు కాలేదన్నది చేదు నిజం. విధులే తప్ప నిధులు, తగినంత సిబ్బంది కొరవడిన వివిధ రాష్ట్రాల కాలుష్య నియంత్రణ మండళ్ళు, మునిసిపాలిటీలు క్షేత్రస్థాయిలో చతికిలబడ్డాయి. ఈసారి ఆ పరిస్థితి రాకుండా చూడడానికి ఏం చేయాలో ఆలోచించాలి. బలంగా, బరువు తక్కువగా, దీర్ఘకాలం మన్నే ప్లాస్టిక్ వినియోగాన్ని మాన్పించడం ఒక సవాలే. ఏటా 18 శాతం వంతున వృద్ధి చెందుతుందని అంచనా వేస్తున్న ప్యాకేజింగ్ రంగంలో మరీ కష్టం. కాబట్టి, కేవలం నిషేధాలను నమ్ముకోకుండా పలు యూరోపియన్ దేశాల్లో లాగా ప్లాస్టిక్‌పై బాధ్యతగా వ్యవహరిస్తున్న సంస్థలకు ప్రోత్సాహకాలివ్వాలి. ఆ పని చేయని సంస్థలు అందుకు తగిన మూల్యం చెల్లించేలా నిబంధన పెట్టాలి. అలాగే, నిషేధాన్ని పర్యవేక్షించడానికి కంట్రోల్ రూమ్‌లు పెడితే సరిపోదు.

ఆరోగ్యానికీ, పర్యావరణానికీ కలుగుతున్న నష్టం, మన వంతు బాధ్యతపై ప్రజా చైతన్యం పెంచాలి. నిషేధం అమలుకు భాగస్వామ్య పక్షాలన్నిటినీ కలుపుకొనిపోవాలి. ఉదాహర ణకు ప్లాస్టిక్‌తో పోలిస్తే, కాగితం స్ట్రాలకు ఖర్చు అయిదు రెట్లు ఎక్కువట. అసలే ద్రవ్యోల్బణంతో సతమతమవుతున్న తయారీదార్లు, చిన్న వ్యాపారులపై ఇది పెనుభారం. కాబట్టి, పర్యావరణ హితంగా కంపోస్ట్ అయ్యే ప్లాస్టిక్ తయారీ లాంటివి పరిశ్రమతో కలసి ప్రభుత్వమూ అన్వేషించాలి. ఒక్కమాటలో నాలుగైదు దశాబ్దాలుగా నిత్యజీవితంలోకి పూర్తిగా జొరబడిన ప్లాస్టిక్‌ను వద్దంటే సరిపోదు. ప్రత్యామ్నాయాలు చూపించాలి. ప్లాస్టిక్ బదులు కాగితం, జనపనార, ఖాదీ సంచీలు, స్టీలు బాక్సులు వాడాలన్నది ప్రభుత్వ సూచన. అయితే, ఈ ప్రత్యామ్నాయాలు విస్తృతంగా అందు బాటులో ఉండేలా చూడడం కీలకం. ప్లాస్టిక్ బదులు కాగితం, వెదురుబొంగుల వినియోగం పెరిగితే, అది మళ్ళీ చెట్ల నరికివేతకు కారణమవుతుంది. అందుకే, చౌకగా ఉంటూనే పర్యావరణ హితమైన ప్రత్యామ్నాయాల వైపు ప్రజల్ని మళ్ళించాలి. ఈ మధ్య దీపావళి టపాసులపై ప్రజల్లో చైతన్యం తెచ్చినట్టే, ప్లాస్టిక్‌పైనా తీసుకురాగలిగితేనే ఫలితం ఉంటుంది.

# కుల గణన కోసం ఐక్యంగా డిమాండ్ చేద్దాం!



సెప్టెంబరు 18న బీహార్‌లోని నవాడా జిల్లాలో ఓ దారుణ ఘటన చోటుచేసుకుంది. అగ్రవర్ణ దురాక్రమణదారులు (రిపోర్టుల ప్రకారం, యాదవ్ దళిత పాశ్వాన్ వర్గాలకు చెందినవారి ప్రమేయం కూడా ఉన్నదని) కృష్ణ నగర్ మహాదళిత్ కాలనీలో పేద మహాదళితులపై దాడి చేసి, వారిని కొట్టి, 40-50 ఇళ్లకు నిప్పు పెట్టారు. మహాదళిత్ ఇళ్లు బూడిదగా మారాయి. వారి ఆస్తులు ధ్వంసం చేయబడ్డాయి . నివాసితులు బలవంతంగా పారిపోయేలా చేశారు. ఈ సంఘటన సమాజంలో ఇప్పటికీ ప్రబలంగా ఉన్న కుల అణచివేత భయాందోళనలను ఎత్తి చూపుతుంది. ఈ దాడి కుల ఆధారిత అణచివేత భూ యాజమాన్యం యొక్క కఠినమైన వాస్తవాన్ని బహిర్గతం చేయడమే కాకుండా కార్పొరేట్ కాషాయ ఫాసిస్ట్ వ్యవస్థ క్రూరమైన కుల నిర్మాణాన్ని ఎలా దోపిడీ చేస్తుందో చూపిస్తుంది.

నవాడా సంఘటన మాత్రమే కాదుబీ భారతదేశంలో దళితులపై అఘాయిత్యాలకు సుదీర్ఘ చరిత్ర ఉంది. దేశవ్యాప్తంగా దళితులు, అణగారిన వర్గాలపై అణచివేత నిరంతరం కొనసాగుతోందని ఇటీవలి సంఘటనలు తెలియజేస్తున్నాయి.

లిహత్రాస్, ఉత్తరప్రదేశ్ (సెప్టెంబర్ 2020)లి: 19 ఏళ్ల దళిత యువతిపై అత్యాచారం హత్య దేశాన్ని కుదిపేసింది. ఫాసిస్ట్ యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వం యొక్క కుల ఆధారిత పక్షపాతంతో పాటు పోలీసులయొక్క ఆదిత్యనాథ్ దుష్పరిపాలన వెలుగులోకి వచ్చింది. ఘటనను కప్పిపుచ్చేందుకు బాలిక మృతదేహాన్ని రాత్రిపూట రహస్యంగా దహనం చేశారు. కేరళకు చెందిన లిసిద్ధిక్ కప్పన్‌లి వంటి కేసును నివేదించిన జర్నలిస్టులు బిజెపి ప్రభుత్వంచే హింసించబడ్డారు. ఇక్కడ, నేరస్థులు రాజ్‌పుత్ ఠాకూర్ కులానికి చెందినవారు. అయితే ప్రధాన స్రవంతి మీడియా ఈ వాస్తవాన్ని ఎత్తి చూపటంలో విఫలమైంది. లిఉనా, గుజరాత్ (2016):లి చనిపోయిన ఆవు చర్మం ఒలిచినందుకు నలుగురు దళిత యువకులను బహిరంగంగా కొట్టి పాక్షిక నగ్నంగా ఊరేగించారు. సాంస్కృతిక సమూహంగా చెప్పుకునే ఆర్ఎస్ఎస్‌తో అనుబంధంగా ఉన్న సంస్థ ఈ క్రూరమైన దాడికి నాయకత్వం వహించింది.

లిగోహ్రీ, అలహాబాద్, ఉత్తరప్రదేశ్ (2021)లి: యోగి ఆదిత్యనాథ్ మొదటి సారి పాలన లో, భర్త, భార్య, యుక్తవయస్సులో ఉన్న కుమార్తె వికలాంగ కొడుకుతో సహా మొత్తం దళిత కుటుంబాన్ని ఒక శక్తివంతమైన భూస్వామ్య యాజమాన్యం హత్య చేసింది. హత్యకు ముందు తల్లీ కూతుళ్లపై సామూహిక అత్యాచారం చేశారు. ఇప్పటికి కూడా పోలీసులు నిందితులపై చర్యలు తీసుకోలేదు.

లిఉన్నావ్, ఉత్తరప్రదేశ్ (2020)లి: దళిత బాలికపై అత్యాచారం చేసి చంపడానికి ప్రయత్నించిన బీజేపీ ఎమ్మెల్యే కుల్దీప్ సింగ్ సెంగార్ ఈ కేసు లో నిందితుడు. ఆ దళిత కుటుంబంలోని పలువురిని కూడా హత్య చేశాడు. అతని రాజకీయ మద్దతు కారణంగా, అతన్ని అరెస్టు చేయడం విచారించడం సవాలుగా మారింది. హత్రాస్ గోహ్రీ ఘటనల మాదిరిగానే ఈ కేసులో ఇప్పటికీ తగిన న్యాయం జరగలేదు.

విల్లుపురం, తమిళనాడు (2021): అగ్రవర్ణ సభ్యులు దళితులపై దాడి చేసి, వారిపై నిరంతరం ఒత్తిడి తెస్తూ, వారికి భూమి, నీరు వంటి ప్రాథమిక వనరులను లేకుండా చేశారు. వారిని వారి భూముల నుంచి వెళ్లగొట్టేందుకు అనేక వ్యూహాలు పన్నారు.

లిఔరయ్య, ఉత్తరప్రదేశ్ (ఏప్రిల్ 2023): ఊరి బావి నుంచి నీళ్ల కోసం ప్రయత్నించిన దళిత కుటుంబంపై అగ్రవర్ణాల వర్గం దాడి చేసింది. దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోకుండా, దళిత కుటుంబంపై బిజెపి నేతృత్వంలోని పోలీసులు తప్పుడు కేసులు పెట్టారు.

లిసాగర్, మధ్యప్రదేశ్ (జూన్ 2023):లి బిజెపి పాలనలో, అగ్రవర్ణానికి చెందిన వ్యక్తితో ఎదిరించి మాట్లాడినందుకు దళిత యువకుడిని కొట్టి చంపారు. బిజెపి పాలిత సిధి జిల్లాలో, బిజెపి పాలనలో కుల ఆధారిత అణచివేత ఎలా కొనసాగుతోందో ప్రతిబింబిస్తూ ఒక బ్రాహ్మణ నాయకుడు ఆదివాసిపై మూత్ర విసర్జన చేశాడు.

దళితులు ఆదివాసీలు భారతదేశంలో చాలా వరకు కుల ఆధారిత అఘాయిత్యాలను ఎదుర్కొంటున్నారు. ఇటువంటి సంఘటనలు పదే పదే జరుగుతున్నాయి. 2020 నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో నివేదిక ప్రకారం, దళితులపై 50,291 అట్రాసిటీ కేసులు నమోదయ్యాయి. మోదీ పాలనలో గత దశాబ్దంలో దళితులు ఆదివాసీలపై అఘాయిత్యాలు బాగా పెరిగాయి, సమాజంలో కుల ఆధారిత అణచివేత యొక్క లోతైన మూలాలను వెల్లడిస్తున్నాయి.

సామాజిక న్యాయం సమానత్వం యొక్క వాదనలు ఉన్నప్పటికీ, బ్రాహ్మణ అగ్రవర్ణాలు ఇప్పటికీ చాలా వ్యవసాయ సాగు భూమిని నియంత్రిస్తున్నారు. దళితులకు ఆస్తి, విద్య భూమిని అందకుండా చేస్తున్నారు., వారిని ఆర్థికంగా బలహీనపరుస్తున్నారు. వారి సామాజిక హక్కులను ఉల్లంఘిస్తున్నారు.

నేడు, ఫాసిస్ట్ ఆర్ ఎస్ ఎస్ దాని రాజకీయ సాధనం, ఆ భాజపా, దళితులు, ఆదివాసీలు, శ్రామిక-వర్గాల ప్రజలు, మైనారిటీలు-ముఖ్యంగా ముస్లింలు మహిళలపై అణచివేతను వేగవంతం చేస్తున్నాయి. క్రూరమైన మనుస్మృతి ద్వారా ప్రేరణ పొందిన ఈ ఫాసిస్ట్ ఎజెండా, దళితులు, మహిళలు, ఓబిసిలు, ఆదివాసీలు ఇతర అట్టడుగు వర్గాలను తిరస్కరిస్తుంది. బదులుగా వారిని శక్తివంతమైన బ్రాహ్మణీయ ఉన్నత వర్గాలకు బానిసలుగా పరిగణిస్తుంది. ఫాసిస్ట్ సంఘ్ పరివార్ ఊహించిన హిందుత్వ రాజ్యం అదానీ అంబానీ వంటి అవినీతి కార్పొరేట్ మాగ్నెట్‌ల ఆధిపత్యం (క్రోనీ కాపిటలిజం)క్రింద ఇక్కడ 80% మంది అణచివేతకు గురి అవ్వటం తప్ప మరేమీ కాదు. ఈ హిందుత్వ రాజ్యానికి పునాది క్రూరమైన కుల వ్యవస్థ, దీనిని ఆర్ ఎస్ ఎస్ దాని అనుబంధ సంస్థలు ఆమోదించాయి.

చారిత్రాత్మకంగా, వలసవాద వలస పాలనానంతర పాలనల కింద, పాలక వర్గాలు (సామ్రాజ్యవాద యజమానులతో కూటమిగా ఉన్న పెట్టుబడిదారీ భూస్వామ్య ఉన్నతవర్గాలతో కలిసాయి), వారి ప్రయోజనం కోసం కుల వ్యవస్థను కొనసాగించాయి బలోపేతం చేశాయి. కార్పొరేట్-పెట్టుబడిదారీ ఆర్ఎస్ఎస్-మనువాద ఫాసిస్ట్ కూటమి పేద దళితులను నిరంతరం దోపిడీకి అణచివేతకు గురిచేసే క్రూరమైన కుల వ్యవస్థను సృష్టిస్తుంది. అసమానత, ద్వేషం విభజన కొనసాగినప్పుడు కార్పొరేట్ పెట్టుబడిదారీ విధానం అభివృద్ధి చెందుతుంది. ఈ అసమానతను కాపాడుకోవడానికి కుల గోడలు బలమైన సాధనం.

ఫాసిస్ట్ ఆర్ ఎస్ ఎస్ భాజపా "హిందూ ఐక్యత" గురించి మాట్లాడుతున్నప్పుడు, వారు దళితులపై దౌర్జన్యాలపై మౌనంగా ఉంటున్నారు. ఎన్నికల సమయంలో దళితులు, ఆదివాసీలు, ఓబీసీలను తమ హిందుత్వ బంధం కోసం గుర్తు చేసుకుంటే తప్ప, వారు శూద్రులను (ఓబిసీలు) లేదా అతి-శూద్రులను (దళితులు/ అణగారిన కులాలు) సనాతనీ హిందూ మతంలో భాగంగా ఎన్నడూ పరిగణించలేదు. వారి రాజకీయ ఎజెండా కార్పొరేట్ సంపద ఆధిపత్యాన్ని కొనసాగించడం హిందూ ఐక్యత ముసుగులో అగ్రవర్ణాల అధికారం లేదా హిందువులు ప్రమాదంలో ఉన్నారు అని అనటం. మనువాద కుల అణచివేత, కార్పొరేట్ పెట్టుబడిదారీ దోపిడీ లోతుగా పెనవేసుకున్నాయని లినవాడా సంఘటనలి మనకు బోధిస్తోంది. ఈ కార్పొరేట్ కాషాయ మనువాద వ్యవస్థను సవాలు చేయకుంటే దళితులు, అణగారిన వర్గాల బాధలు కొనసాగుతూనే ఉంటాయి. వెనుకబడిన కులాలు దళితులలోని కొన్ని విభాగాలు మహాదళితులను లేదా దళిత సమాజంలోని అత్యంత అణచివేతకు గురైన వారిని నిర్లక్ష్యం చేయడం అనే సమస్య కూడా ఉంది. 80% దళితులు, ఓబీసీలు ఆదివాసీలు గుర్తింపు రాజకీయాలు పై తమలో తాము పోరాడుతూ ఉండాలని ఆర్ యస్ యస్ ఖచ్చితంగా కోరుకుంటున్నది.

ఈ రోజు మనం మహాదళితులు లేదా అత్యంత వెనుకబడిన దళితులకు కూడా కుల ప్రాతిపదిక కోసం పోరాడాలి, దళితులు అణగారిన దళితులందరితో కలిసి కుల జనాభా గణన కోసం డిమాండ్‌ను ప్రచారం చేయాలి. తద్వారా సామాజిక న్యాయం కొరకు పోరాటం ప్రబలంగా ఉంటుంది. కులాల కోసం ఐక్య పోరాటాన్ని నిర్మించాలి. తద్వారా సామాజిక న్యాయం వెల్లివిరుస్తుంది. కుల రహిత, లౌకిక, లింగ-సమాన, శాస్త్రీయంగా ప్రగతిశీల దోపిడీ రహిత సమాజం కోసం ఐక్య పోరాటాన్ని నిర్మించాలి. కులం పెట్టుబడి మధ్య పొత్తు దళితులకే కాదు, మొత్తం శ్రామిక వర్గానికి ముప్పు.

దోపిడీకి గురవుతున్న ప్రజానీకం కులం, మతాల అడ్డుగోడలను ఛేదించి సంఘటితం కావాల్సిన సమయం ఇది. ఇది కేవలం దళితుల సమస్య కాదుబీ ఇది మొత్తం సమాజానికి సంబంధించిన సమస్య. కార్పొరేట్ పెట్టుబడిదారీ విధానం కాషాయ మనువాద కులతత్వం యొక్క కూటమిని అంతం చేయడం ద్వారా, 80% పేదలు, అణగారిన శ్రామిక-వర్గాల ప్రజలు / బహుజనులు సమాన హక్కులు, గౌరవం న్యాయం పొందగలిగే సమాజాన్ని మనం సృష్టించగలము. కార్పొరేట్ కాషాయ మనువాద ఫాసిస్టు శక్తులను నాశనం చేద్దాం!

*- బందు మేశ్రం, ఎం.కె. దాసన్, తుహిన్*
*(కుల నిర్మూలన ఉద్యమ సమన్వయ కమిటీ తరపున)*
*సంప్రదించండి:*
*9890269435,9425560952,9447809149*
*న్యూఢిల్లీ, 24 సెప్టెంబర్ 2024*

# భారతదేశంలో రిజర్వేషన్లకు మూలం సైమన్ కమిషన్ - కన్వీనర్ అవార్డు




ఎర్రవాడ జైల్లో గాంధీ అంబేద్కర్ మధ్య జరిగిన పూనా ఒడంబికకు 92 సంవత్సరాలు

భారతీయ చరిత్రలో అంబేద్కర్ సాధించిన విజయం గురించి ఎంతమందికి తెలుసు..

...దేవుడు వరమిచ్చిన పూజారి అడ్డుకున్న విధంగా రిజర్వేషన్లు ప్రక్రియ భారతదేశంలో నాటి నుండి నేటి వరకు కొనసాగుతూనే ఉంది. ఈస్ట్ ఇండియా కంపెనీ బ్రిటిష్ వారు ప్రకటించిన కమ్యూనల్ అవార్డు 92 కు సంవత్సరాలు.. కాని రిజర్వేషన్ లో ఏ అంశంలోనూ కూడా నేటికీ పూర్తిగా అమలు జరగలేదు. నాటి రిజర్వేషన్లను ఎత్తివేయడానికి నేటికీ కుట్రలు జరుగుతూనే ఉన్నాయి . అందులో భాగంగానే ఆగస్టు 1 న భారతదేశంలోని సర్వోన్నత న్యాయస్థానం ఏడుగురు జడ్జిలతో కూడిన తీర్పు ఇందుకు నిదర్శనం ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా నిచ్చెనమెట్ల కుల వివక్షతలు అస్పృశ్యత అంటరానితనాన్ని నిర్మూలించడానికి భారత దేశంలో విశ్వ రత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తన జీవితకాలం కృషి చేశారు .. బ్రిటిష్ ప్రధానమంత్రి రామ్సే మెక్ డోనాల్డ్ 1932 ఆగస్టు 17 న అంబేద్కర్ ప్రతిపాదనలు అన్నింటికీ అంగీకారం తెలిసిన రోజు బాబాసాహెబ్ శ్రమపడి సాధించిన కమ్యూనల్ అవార్డు ద్వారా వచ్చిన నాలుగు ప్రతిపాదనలలో ప్రధానమైన రెండింటిని గాంధీ పూనా ఒప్పందం ద్వారా తీయించేశాడు..

మన దేశంలో క్రీ.పూ 185 కాలం నాటి నుండి మనుధర్మ శాస్త్రం ప్రకారం బ్రాహ్మణులకు మాత్రమే చట్టాలు చేసే అధికారం ఉంది. బ్రిటిష్ వారు మన దేశాన్ని పాలించడంతో బ్రాహ్మణులకు ఈ హక్కు క్రమంగా సన్నగిల్లడం మొదలైంది. బ్రిటిష్ వారు 1919 లో "ఫస్ట్ ఇండియా యాక్ట్" అమలు చేయడంతో "సౌత్ భరో కమిటీ" మన దేశానికి వచ్చింది. "మాంటిగ్ ఛెమ్స్ ఫోర్డ్" కానిస్టిట్యూషన్ రిఫార్మ్ కమిషన్,సౌత్ భరో కమిటీలు మేరకు మనదేశంలో చట్టసభలు ఏర్పాటు చేయడానికి ప్రయత్నం చేశాయి. ఈ చట్టసభల్లో అన్ని కులాలు వారికి అవకాశం కల్పించాలని బ్రిటిష్ ప్రభుత్వం యోచించింది. ఛత్రపతి సాహూ మహారాజ్ , సత్యశోధక్ సమాజ్ అధ్యక్షుడు భాస్కరరావు యాదవ్ లు వెనుకబడిన కులాలకు,అంటరాని జాతులకు రిజర్వేషన్లు కొరకు పోరాటం చేసారు. సాహు మహారాజ్ ఆదేశాలు మేరకు భాస్కరరావు యాదవ్ అసెంబ్లీలో రిజర్వేషన్లు కోసం పోరాటం చేశారు.

భాస్కరరావు యాదవ్ డిమాండ్ ను అపహాస్యం చేస్తూ తన అగ్రకుల దురహంకారంతో బాలగంగాధర తిలక్ అనే విదేశీ ఆర్య బ్రాహ్మణ కాంగ్రెస్ నాయకుడు 1918 సెప్టెంబరు 17 న మహారాష్ట్ర లోని "బెల్ గావి"కి దగ్గరగా ఉన్న అధేవ్ పట్టణంలో జరిగిన ఒక బహిరంగ











సభలో ఇలా అన్నాడు నూనె తీసే తెలికలోళ్ళు , కల్లు గీసే కల్లుగీత గాళ్ళు, కుండలు చేసే కుమ్మరోళ్ళు,గవర్లు పార్లమెంటు లో ప్రవేశించి నాగళ్ళతో దున్నుతూ వ్యవసాయం చేయాలా ? నూనె తీయాలా ? లేక కుండలు చేయాలా ?" తక్కువ చేసి ప్రసంగించారు .

వెనుకబడిన జాతులు, అంటరాని జాతుల పట్ల ఒక ఆర్య బ్రాహ్మణుడి నుండి ఇంతకన్నా మంచి అభిప్రాయం ఉంటుందని మనం అనుకోవాల్సిన పనిలేదు.

బ్రిటిష్ ప్రభుత్వం కాంగ్రెసు బ్రాహ్మణుల మాటలను పట్టించుకోకుండా " ఫస్ట్ ఇండియన్ యాక్ట్" ను అమలు చేసింది. ప్రతి పది సంవత్సరాలకు ఒకసారి చట్టాన్ని సమీక్ష జరిపి సామాజిక న్యాయం జరిగేలా చూడాలని ,ప్రజాప్రతినిధుల సంఖ్య ఎలా పెంచాలి వంటి నిర్ణయం తీసుకున్నారు. అంబేద్కర్ పోరాటం వలన అంటరాని జాతులకు ఎంతో కొంత మేలు జరిగింది. 1920 లో బహుజనుల కోసం పోరాటం చేసిన ఛత్రపతి సాహు మహారాజ్ మరణించారు. 1928 లో పదేళ్ళు పూర్తయిన సందర్భంగా సైమన్ కమీషన్ ను బ్రిటీష్ పాలకులు మనదేశానికి ఈస్ట్ ఇండియా కంపెనీ పంపించారు. డా. అంబేద్కర్ నాయకత్వం లో వెనుకబడిన కులాలు సైమన్ కమీషన్ కు స్వాగతం పలికారు. కాంగ్రెస్ గాంధీ అనుచరులు "సైమన్ గో బ్యాక్" అంటూ నిరసించారు.

**సైమన్ కమీషన్ ఎందుకు ?**

ప్రతి పదేళ్ళకు ఒకసారి చట్టాన్ని సమీక్ష జరిపి సామాజిక న్యాయం ఎంతమేరకు సాధించారు అనేది తెలుసుకోవడానికి బ్రిటిష్ పాలకులు సైమన్ కమీషన్ ను నియమించారు. 1919 లో అమలు లోకి వచ్చిన ఫస్ట్ ఇండియా యాక్ట్ కు లోబడి అంటరాని కులాలకు చట్టసభలలో ఎక్కడ స్థానం పెంచమని బ్రిటిష్ ప్రభుత్వాన్ని అడుగు తారో అని గాంధీ అనుచరులు సైమన్ గో బ్యాక్ అంటూ బహుజనుల హక్కులు కాలరాశాడు. సైమన్ కమిషన్ కమిటీలో ఒక్కరిని కూడా భారతీయులను సభ్యులుగా చేర్చకపోవడంతో కాంగ్రెస్ పార్టీ ముస్లిం లీక్ నాయకత్వం వహిస్తున్న జిన్నాలు వ్యతిరేకించారు




పూనాలో సైమన్ కమిషన్ కమిటీ తో సమావేశం

బాబాసాహెబ్ డా. బి.ఆర్.అంబేడ్కర్ పూనాలో పర్యటిస్తున్న సైమన్ కమిషన్ కమిటీతో సమావేశమయ్యారు . భారతదేశంలో సవరణ హిందువుల చేత డిప్రెసెడ్ క్లాసెస్ , జాతులు ఎదుర్కొంటున్న కుల వివక్షత సామాజిక ఆర్థిక విద్య అంశాల పైన చర్చించారు . అన్ని రంగాల్లో వెనుకబడి ఉన్నా డిప్రెసెడ్ క్లాసెస్ , సవర్ణ హిందువులతో సమానంగా విద్యా, ఉద్యోగ వ్యాపార, రాజకీయ రంగాలతో పాటు ప్రత్యేక ఓటు హక్కు , ప్రత్యేక నియోజకవర్గాలు , కల్పించాలని ప్రతిపాదించారు.

కాంగ్రెస్ పార్టీ ముస్లిం లీగ్ లు సైమన్ కమిషన్ ను వ్యతిరేకించడంతో అంబేద్కర్ కమిటీ ముందు హాజరు కావడం పట్ల అంబేద్కర్ ను వ్యతిరేకిస్తూ ర్యాలీలు తీస్తూ అంబేద్కర్ బ్రిటిష్ వారు ఏజెంట్ అని నిందించారు . ఈ మేరకు బ్రిటిష్ ప్రభుత్వం 1931 లో లండన్ లో జరిగే రౌండ్ టేబుల్ సమావేశానికి సమస్యలపై చర్చించడానికి రావాలని పిలుపునిచ్చారు . ఈమెకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ లండన్ లో జరిగిన మొదటి రౌండ్ టేబుల్ సమావేశానికి హాజరై తాను సైమన్ కమిషన్ ముందు ప్రతిపాదించిన తిరిగి పునరుద్ఘాటించారు . దీంతో ఆనాటి లండన్ పత్రికలు అంబేద్కర్ దేశభక్తి దేశ ప్రజల పట్ల ఆయనకు ఉన్న గౌరవం వారి అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలు బ్రిటిష్ వారు నుండి స్వాతంత్రం కోరుకోవడం అంశాలను ఓటంకిస్తూ అనేక పత్రికల్లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను కీర్తిస్తూ వార్తలు రాశారు . దీంతో ఖంగుదిన్న కాంగ్రెస్ పార్టీ రెండవ రౌండ్ టేబుల్ సమావేశానికి మహాత్మా గాంధీ హాజరైనారు . అంబేద్కర్ ప్రతిపాదించిన హక్కులు రిజర్వేషన్లు ఆయన వ్యతిరేకించారు.

**కమ్యూనల్ అవార్డు - రిజర్వేషన్ల ప్రకటన**

సైమన్ కమిషన్ నివేదిక ప్రకారం మొదటి రెండవ రౌండ్ టేబుల్ సమావేశం తర్వాత

అన్ని రకాల చర్చించిన బ్రిటిష్ ప్రభుత్వం. 16.08.1932 న కమ్యూనర్ అవార్డును ప్రకటించింది . విషయం తెలిసిన వెంటనే పూనాలోని ఎర్రవాడ జైల్లో ఉన్న గాంధీ కమ్యూనియన్ అవార్డు, రిజర్వేషన్లు హక్కులను వ్యతిరేకిస్తూ నిరాహార దీక్షకు దిగారు . దీంతో భారతదేశం అంతా రిజర్వేషన్ల పైన కమ్యూనల్ అవార్డు పైన చర్చలు అనుకూలత వ్యతిరేకత ప్రారంభమైంది. కమ్యూనల్ అవార్డును నిరసిస్తూ గాంధీ ఎర్రవాడ జైలు నుండి లండన్ లోని బ్రిటిష్ ప్రభుత్వానికి టెలిగ్రామ్ కూడా పంపారు .

నిమ్న జాతుల వారందరూ హిందువులేనని వారిని హిందూ సమాజం నుంచి హక్కుల పేరు మీద విడదీయరాదని పేర్కొన్నారు. అక్కడినుండి సమాధానం రాకముందే ఎర్రవాడ జైల్లో ఆయన దీక్షకు దిగారు దీంతో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పైన ఒత్తిడి పెరగడం ప్రారంభమైంది . హిందూ మహాసభ లాంటి సంస్థలు కాగడాల ర్యాలీలు తీసి అంబేద్కర్ ను నిందించారు . గాంధీ వారం రోజులు దీక్ష గడచిన క్రమంలో అంబేద్కర్ పైన ఒత్తిడి పెరిగింది . గాంధీ కుమారుడు స్వయంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను కలుసుకొని చర్చలకు రావలసిందిగా ఆహ్వానించారు . ఈ మేరకు 24 సెప్టెంబర్ 1932 న చర్చలు జరిపారు. అందులో భాగంగా విద్య , ఉద్యోగ , రాజకీయ, రంగాల్లో సమాన హక్కులు కల్పించాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రతిపాదించారు . వీటితోపాటు ..

1. జనాభా ప్రాతిపదికన చట్టసభలలో ప్రాతినిధ్యం
2. ప్రత్యేక నియోజకవర్గాలు
3. రెండు మార్లు ఓటు హక్కు
4. వయోజన ఓటు హక్కు

కల్పించాలని ప్రతిపాదించారు .

ఆ ఒప్పందం ప్రకారం మనకు ప్రత్యేక నియోజకవర్గాలు ,రెండు మార్లు ఓటు వేసే హక్కులు కోల్పోవడం జరిగింది. డిప్రెసెడ్ క్లాసెస్ వారికి దళిత స్థానం కావాలని , ప్రత్యేక ఎలక్ట్రో రోల్ కావాలని, ప్రత్యేక నియోజకవర్గాలు కూడా కావాలని కోరారు కానీ సాధ్యం కాలేదు. పూనా ఒప్పందంపై సంతకం చేసిన తర్వాత బాబాసాహెబ్ అంబేద్కర్ కు ఎలా అనిపించిందని కొందరు పత్రికల వారు అడిగినప్పుడు బాబాసాహెబ్ అంబేద్కర్ ఈ విధంగా చెప్పారు... "నేను నా ప్రజల కోసం లండన్ నుండి ఒక పండు తెచ్చాను. కానీ గాంధీ దానిని నా నుండి లాక్కొని, పిండుకుని, తన ప్రజలకు రసం ఇచ్చాడు, కాని నా ప్రజల ముఖంపై తొక్కను విసిరాడు." అంటూ ఆందోళన వ్యక్తం చేశారు .పూనా ఒప్పందం అగ్రకులాలకు ఒక "మహాత్ముడి"ని ఇచ్చింది ..అదే సమయంలో బహుజనులకి కొన్ని లక్షల మంది "చెంచాగాళ్ళను" ఇచ్చిందని చరిత్రకారులు చెప్తున్నారు . కానీ పూనా ఒడంబిక ఒప్పందంలో తను పూర్తిగా ఓడిపోయానని అనేక పర్యాయాలు తన సన్నిహితుల దగ్గర డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చెప్పుకుని ఆందోళన వ్యక్తం చేశారు. సైమన్ కమిషన్ -కమ్యూనల్ అవార్డు ద్వారానే భారతదేశంలో 1935 నుండి నేడు అనుభవిస్తున్న రిజర్వేషన్లు అమల్లోకి వచ్చాయి .. నేడు ఆ రిజర్వేషన్లకు పెనుముప్పు పొంచి ఉంది మరోసారి అగ్రవర్ణాల చేతిలో రకరకాల వాదనలు ప్రతివాదనలుకు కారణమవుతుంది .

*అస శ్రీరాములు*
*సీనియర్ జర్నలిస్ట్*
*9440037196*



నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
5 | హైదరాబాద్ బుధవారం 25। సెప్టెంబర్। 2024



## ఈ వ్యాయామంతో శరీరం దృఢం

స్ట్రెంగ్త్ ట్రైనింగ్‌లో డెడ్ లిఫ్ట్‌కు ప్రత్యేకమైన స్థానం ఉంది. దృఢమైన శరీరాకృతి కోసం ప్రతి రోజూ డెడ్ లిఫ్ట్ సాధన చేయడం అవసరం. అయితే ఈ వ్యాయామం, వయసు, దారుఢ్యం, ఆరోగ్యం... ఈ మూడు అంశాల మీద ఆధారపడి ఉంటుంది.సాధారణంగా డెడ్ లిఫ్ట్... బాడీ పోశ్చర్, ఎముకల సాంద్రతలను పెంచుతుంది. అయితే ఫిట్‌నెస్ లెవెల్, ఫామ్, తీవ్రత, రికవరీ మొదలైన భిన్నమైన అంశాల మీదే ఈ వ్యాయామం ప్రతికూల, అనుకూల ఫలితాలు ఆధారపడి ఉంటాయి. డెడ్ లిఫ్ట్‌ను ప్రతి రోజూ సాధన చేస్తే..దారుఢ్యం: పిరుదుల కండరాలు, పిక్కల్లోని కండరాలు, వెన్ను, కోర్ కండరాలను ఈ వ్యాయామం బలపరుస్తుంది. ఈ వ్యాయామంతో ఈ కండర సమూహాలు దృఢపడి, కండరాల బరువు, పరిమాణాలు పెరుగుతాయి.పోశ్చర్: సరైన పోశ్చర్‌కు తోడ్పడే కండరాలు ఈ వ్యాయామంతో బలపడతాయి. వెన్ను నిటారు గా మారుతుంది. కాబట్టి పట్టు తప్పి పడిపోవడం, తూలిపడడం లాంటి ప్రమాదాలు తప్పుతాయి.ఎముకల సాంద్రత: ఈ వ్యాయామంతో ఎముకల ఎదుగుదల, సాంద్రత పెరుగుతుంది. దాంతో ఆస్టియొపొరోసిస్ తగ్గి, పెద్ద వయసులో ఎముకలు విరిగే ప్రమాదాలు తగ్గుతాయి.
పట్టు: చేతుల్లో పట్టు పెరుగుతుంది. దాంతో దైనందిన జీవితంలో చేతుల్లో నుంచి వస్తువులు జారి పడిపోవడం, చేతులు పట్టుతప్పడం లాంటి పొరపాట్లకు ఆస్కారం ఉండదు.
అతి శిక్షణ: ఇది తీవ్రమైన వ్యాయామం. కేంద్ర నాడీ వ్యవస్థ, మస్క్యులో స్కెలెటల్ వ్యవస్థల మీద ఒత్తిడి పెంచే వ్యాయామమిది. ప్రతి రోజూ ఈ వ్యాయామం చేసేవారు, తగినంత విశ్రాంతి కూడా తీసుకుంటూ ఉండాలి.

# పని ఒత్తిడి ప్రాణం తీస్తుందా..?



వ్యక్తిత్వం, స్వభావాలను బట్టి పని ఒత్తిడిని భరించే సామర్థ్యం మారుతూ ఉంటుంది. ఒకే మోతాదు పని, ఇద్దరు వ్యక్తుల మీద భిన్నమైన ప్రభావాన్ని కనబరుస్తుంది. ఒకరు సవాలుగా తీసుకుని, సమర్థంగా పనిని సమయానికి ముగించగలిగితే, ఇంకొకరు ఒత్తిడి, ఆందోళనలకు లోనై ఆలస్యంగా పనిని పూర్తి చేయగలుగుతారు. వ్యక్తిగత సమస్యలు, పని ప్రదేశంలో ఎక్కువ గంటల పాటు గడపడం, సమయానికి ఆహారం తీసుకోలేకపోవడం...

ఇలా ఎన్నో అంశాలు పని ఒత్తిడికి తోడవుతూ ఉంటాయి. మరీ ముఖ్యంగా ఎలాగైనా టార్గెట్‌ను అందుకోవాలనే ఆలోచనతో నిద్ర మానుకుని పని చేయడం వల్ల, శరీరం రెట్టింపు ఒత్తిడికి లోనవుతుంది. ఇవన్నీ అంతిమంగా డిప్రెషన్‌కు దారి తీస్తాయి. ఈ కుంగుబాటును ఎవరికి వారు కనిపెట్టలేకపోవడం, కుటుంబసభ్యులు, సహోద్యోగులు పట్టించుకోకపోవడం, సమయానికి అప్రమత్తం అవలేకపోవడం వల్ల, అంతిమంగా పని ఒత్తిడి, ప్రాణాలకు ముప్పుగా పరిణమిస్తుంది.

**కారణాలు కోకొల్లలు**

చేతిలో ఉద్యోగం పోతే మళ్లీ కొత్త ఉద్యోగం సంపాదించుకోవడం కష్టమైపోతున్న పరిస్థితి కొనసాగుతోంది. దాంతో ఎలాగైనా ఉద్యోగంలో కొనసాగాలనే ఒత్తిడి ప్రతి ఒక్కర్లో ఉంటోంది. మరీ ముఖ్యంగా కొత్తగా ఉద్యోగాల్లో చేరిన వాళ్లు పని ఒత్తిడికి తోడు, కొత్త వర్క్ ప్లేస్‌లో సర్దుకుపోగలగడంలో ఇబ్బందులను కూడా ఎదుర్కొంటూ ఉంటారు.

సహోద్యోగుల సహకారం లోపించడం, పోటీతత్వంతో కూడిన వాతావరణం, అస్పష్టతతో కూడిన ఉద్యోగ అంచనాలు, అదనపు బాధ్యతలు, గుర్తింపుకు నోచుకోలేకపోవడం, పెరిగిన ఊరికి, కుటుంబానికి దూరంగా కొత్త ఊళ్లో ఉండవలసిరావడం, కెరీర్‌నూ, వ్యక్తిగత జీవితాన్నీ సమంగా నిర్వహించలేకపోవడం, ఉద్యోగంలో భాగంగా సామర్థ్యానికీ, అనుభవానికీ మించిన పని చేయవలసి రావడం లాంటి ఇబ్బందులన్నీ అప్పటికే ఉన్న పని ఒత్తిడికి తోడవుతూ ఉంటాయి.

అయితే కొంతమంది తమలో పెరిగిపోయే ఒత్తిడిని స్వయంగా గ్రహించకపోగా, ఆఫీసు పనిని ఇంట్లో కొనసాగిస్తూ ఒత్తిడిని పెంచుకుంటూ ఉంటారు. ఆఫీసు నుంచి బయటపడినా, మెయిల్స్, వాట్సాపలను చెక్ చేసుకుంటూ, నిరంతరం ఉద్యోగసంబంధ ఆలోచనలు, పని ప్రణాళికలతోనే రోజంతా గడిపేస్తూ ఉంటారు. ఇలాంటప్పుడు ఒత్తిడి నుంచి స్వాంతన పొందే అవకాశమే ఉండదు.

లక్షణాల మీద కన్నేసి...

ఎంత కష్టపడినా, చేయవలసిన పనుల చిట్టా పెరిగిపోతున్నా, పని నుంచి బ్రేక్ తీసుకున్నప్పటికీ అలసట తగ్గకపోతున్నా, పనిని కొనసాగించలేకపోతున్నా, పని ఒత్తిడితో కుంగుబాటుకు (బర్నవుట్) గురవుతున్నట్టు గ్రహించాలి. ఈ బర్నవుట్ కొన్ని లక్షణాల ద్వారా బయల్పడుతూ ఉంటుంది. నిరాశలో కూరుకుపోవడం, ఇతరులతో డిస్కనెక్ట్ అయిపోవడం, ప్రేరణ, శక్తి లోపించడం, ఇతర పనుల మీద ఆసక్తి కోల్పోవడం లాంటి లక్షణాలు దైనందిన జీవితాన్ని ప్రభావితం చేస్తున్నట్టు గ్రహించిన వెంటనే అప్రమత్తం కావాలి. మరీ ముఖ్యంగా కొన్ని లక్షణాల మీద ఓ కన్నేసి ఉంచాలి. అవేంటంటే....

పని పట్ల ఆసక్తి సన్నగిల్లడం
తీవ్రమైన అలసట
నిద్రాభంగం
బరువుపెరగడం
నిరాశ, నిస్సహాయతలు
మౌనంగా మారిపోవడం
కోపం, చికాకు పెరగడం
తీవ్రమైన భావోద్వేగాలు

ఒత్తిడితో, గుండెకు చేటు

పని ఒత్తిడి మానసిక ఆరోగ్యంతో పాటు గుండె ఆరోగ్యాన్నీ దెబ్బతీస్తుంది. కాబట్టి ఒత్తిడితో మొత్తం ఆరోగ్యం మీద పడే ప్రభావం గురించి ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవడం అవసరం. తీవ్రమైన ఒత్తిడి శరీరంలో ఫైట్ ఆర్ ఫ్లైట్ మెకానిజంను ప్రేరేపిస్తుంది. ఫలితంగా గుండె కొట్టుకునే వేగం, రక్తపోటు పెరుగుతాయి. ఇదే పరిస్థితి దీర్ఘకాలం కొనసాగితే, హృద్రోగాలు, జీర్ణసంబంధ రుగ్మతలు తలెత్తుతాయి.

ఇమ్యూనిటీ కూడా కుంటుపడుతుంది. ఎక్కువ గంటల పాటు ఒకే చోట కూర్చుని పని చేయడం వల్ల ఊబకాయం, శరీర భంగిమ సమస్యలు కూడా తలెత్తుతాయి. ఎక్కువ పని గంటల వల్ల విశ్రాంతికీ, వ్యాయామానికీ సమయం ఉండకపోవడం, ఇంటి భోజనాలకు బదులుగా జంక్ ఫుడ్‌కు దగ్గరవడం, ఒత్తిడి నుంచి ఉపశమనం కోసం ధూమపానానికి అలవాటు పడడం, నిద్ర కోసం మద్యాన్ని ఆశ్రయించడం లాంటివన్నీ ఆరోగ్య సమస్యలను పెంచుతాయి.

**పరిష్కారాలున్నాయి**

మోయలేని బరువును భుజాలకెత్తుకుంటే, ఆ ప్రభావం కచ్చితంగా మనసు, శరీరాల మీద పడుతుంది. ఈ సరళమైన తర్కాన్ని నిర్లక్ష్యం చేసే ఉద్యోగుల, స్వీయ సామర్థ్యాన్ని ఎక్కువగా అంచనా వేసుకుంటూ ఉంటారు. దాంతో సామర్థ్యానికి మించిన పనిని నెత్తిన వేసుకుని, సమయానికి పని పూర్తి చేయలేక ఒత్తిడికి గురవుతూ ఉంటారు. కానీ తమ సామర్థ్యం ఎంతో, ఎంత పనికి పూర్తి న్యాయం చేయగలుగుతారో ఎవరికి వారు తెలుసుకోవాలి. 'నో' చెప్పడానికి వెనకాడి, మొహమాటంకొద్దీ పనిని నెత్తిన వేసుకుని, సతమతమైపోయేవాళ్లూ ఉంటారు.

ఇలాంటి వాళ్లు, నేనింత పనిని మాత్రమే చేయలేననీ, ఇంకొకరి సహాయం అవసరమనీ నిర్మొహమాటంగా చెప్పి, పని ఒత్తిడిని తగ్గించుకోవచ్చు. అలాగే అరుదుగా తప్పనిసరి పరిస్థితుల్లోనే రాత్రి పనికి ఒప్పుకోవాలి. రాత్రి ఉద్యోగాలు చేసేవాళ్లు, పగటి వేళ కంటి నిండా నిద్రపోయేలా ప్లాన్ చేసుకోవాలి. భోజన వేళలను కూడా అందుకు తగ్గట్టు సర్దుబాటు చేసుకోవాలి. ధూమపానం, మద్యంతో ఒత్తిడి పెరుగుతుందే తప్ప ఏమాత్రం తగ్గదనే వాస్తవాన్ని గ్రహించాలి. గంటల తరబడి డెస్క్‌లకే అతుక్కుపోకుండా, మధ్యలో లేచి అటూ ఇటూ నడుస్తూ ఉండాలి. నీళ్లు తాగుతూ ఉండాలి.

వ్యాయామం: వ్యాయామం ఒత్తిడిని తగ్గిస్తుంది. కాబట్టి రోజుకు కనీసం అరగంట పాటైనా వ్యాయామం చేయాలి.

ధ్యానం: ధ్యానం, ప్రాణాయామాలతో మనసు నెమ్మదించి, ఒత్తిడి, ఆందోళనలు అదుపులోకొస్తాయి.

సపోర్ట్: సహోద్యోగులు, స్నేహితులు, కుటుంబ సభ్యుల తోడ్పాటుతో ఒత్తిడిని తగ్గించుకోవాలి.

సరిహద్దులు: నో చెప్పడం అలవాటు చేసుకోవడంతో పాటు, పని ఒత్తిడిని సమన్వయపరుచుకోవాలి.

**మహిళల మీద ప్రభావం ఎక్కువ**

ఉద్యోగ బాధ్యతలతో పాటు కుటుంబ బాధ్యతలు కూడా సమంగా నిర్వహించవలసిన రెట్టింపు ఒత్తిడి మహిళల మీద ఎక్కువగా ఉంటుంది.

పైగా నెలసరి సమయంలో తలెత్తే హార్మోన్ల హెచ్చుతగ్గుల ప్రభావం, పని సామర్థ్యాన్ని కుంటుపరచవచ్చు. అలాగే పని ప్రదేశంలో చిన్నా చితకా చివాట్లను సైతం మహిళలు తీవ్రంగా పరిగణించి, మానసికంగా కుంగిపోతూ ఉంటారు. అంచనాలను అందుకోలేక పోయామనే ఆత్మన్యూనతకు లోనయ్యే స్వభావం కూడా మహిళల్లోనే ఎక్కువ. అలాగే ఆఫీసు గందరగోళాన్నంతా ఇంటికి వెంట తెచ్చుకుని, అదే ఆలోచనలతో నిద్రను పాడుచేసుకునే మహిళలూ ఉంటారు. ఇలాంటి వారి మీద ఒత్తిడి, ఆందోళనలు పదింతల ప్రభావాన్ని చూపిస్తాయి.

# ఈ యువతకు ఏమైంది? పెళ్లి వద్దంటున్నారు!



ఏ వయసు ముచ్చట ఆ వయసులో తీరాలని పెద్దలు అంటారు. ఉద్యోగం వచ్చి కెరీర్‌లో స్థిరపడ్డాకే పెళ్లి అనే భావన మన దగ్గర పెరిగి చాలాకాలం అయ్యింది. ఇప్పుడు పెళ్లే వద్దనుకుంటున్న వారి సంఖ్య క్రమంగా పెరగడం గమనించాల్సిన సంగతి. 'జాతీయ గణాంకాల సంస్థ' తాజా నివేదిక ప్రకారం మన దేశంలో 15- 29 ఏళ్ల మధ్య ఉండే యువత పెళ్లి తలంపునే చేయడం లేదు. అంటే 29 వరకూ పెళ్లి మాట ఎత్తడం లేదు. ఉద్యోగాలు వచ్చినా ఆర్థిక ఇబ్బందులు లేకపోయినా 'చేసుకోవచ్చులే' అనో మనసులో మాట చెప్పకుండా దాటవేయడమో చేస్తూ... తల్లిదండ్రులకు ఆందోళన కలిగిస్తున్నారు.

'గుండెల మీద కుంపటి' అనేది చాలా చెడ్డ పోలిక. గతంలో ఈ పోలికను పెళ్లి కాని ఆడపిల్లల విషయంలో తెచ్చేవారు. దానికి కారణం 1980ల ముందు వరకూ కట్నాలు తీవ్ర ప్రాధాన్యం వహించడం. ఆడపిల్లల్లో చదువు తక్కువగా ఉండి మధ్యతరగతి దగ్గర తగినంత డబ్బు లేకపోవడం. ఈ పరిస్థితి మెల్లగా మారింది. చదువులు, ఉద్యోగాలు ఇవన్నీ ప్రాధాన్యంలోకి వచ్చాయి. 'కట్నాలు' క్రమంగా 'లాంఛనాలు'గా మారాయి. మంచి సంబంధం కుదిరితే ఇచ్చిపుచ్చుకోవడాలు రెండో ప్రాధాన్యంలోకి వస్తున్నాయి. కనుక ఈ మాట మెల్లగా కనుమరుగైంది. అయితే ఈ మాట మళ్లీ ఉనికిలోకి వస్తుందా అనిపిస్తోంది- కాకుంటే ఈసారి ఆడపిల్లలు మగపిల్లల విషయంలో. గతంలో 'పెళ్లి చేయలేక' ఈ మాట అనేవారు. ఇప్పుడు పిల్లలు 'పెళ్లి చేసుకోక' ఈ మాట అనాల్సి రావచ్చు.

ఏ మాటా చెప్పరు!

ఇప్పుడు చదువుకున్న పిల్లలకు ఏదో ఒక ఉపాధి, ఉద్యోగం దొరుకుతున్నది. సంపాదనలో పడుతున్నారు. అయినా సరే పెళ్లి మాట మాత్రం ఎత్తడం లేదు. అసలు చేసుకుంటారో లేదో చెప్పడం లేదు. దాంతో తల్లిదండ్రులు అయోమయంలో ఉంటున్నారు. తీవ్ర ఆందోళన కూడా చెందుతున్నారు. 'బాగా స్థిరపడి చేసుకోవడం' అనే భావన గతంలో ఉన్నా ఈ 'స్థిరపడటం' అనే మాటకు అంతుపొంతు లేకుండా ఉంది. అబ్బాయిలు 'ఏదో ఒక ఉద్యోగం వస్తే చేసుకుంటాను' అనేది పోయి 'ఈ స్థాయి వరకూ వచ్చాక చేసుకుంటాను' అనుకుంటున్నారు. అమ్మాయిలు 'మంచి సంబంధం ఏదో ఒకటి' అనుకోవడం లేదు. చాలా ఆచితూచి ఎంపిక చేసుకుంటున్నారు.

దాంతోపాటు అసలు సమాజంలో 'పెళ్లి'కి సంబంధించిన సకారాత్మక (పాజిటివ్) దృష్టి వ్యాప్తి చెందుతోందా నెగెటివ్ దృష్టి వ్యాప్తి చెందుతోందా కూడా గమనించాలి. 'పెళ్లి ఒక జంజాటం', 'గొడవలు ఉంటాయి', 'తల్లిదండ్రులతో అత్తామామలతో సమస్యలు', 'అడ్జస్ట్‌మెంట్ సమస్యలు', 'విడాకుల భయం', 'చేసుకున్న భాగస్వామితో కంపాటబులిటీ ఉండకపోతే అన్న సందేహం' ఇవన్నీ యువతలో పెళ్లి గురించి వైముఖ్యం పెంచుతున్నాయేమో గమనించాలి. రోజు రోజుకూ పెరిగిపోతున్న 'కాస్ట్ ఆఫ్ లివింగ్'... ధరలు... ఇంటి అద్దెలు... ఫ్లాట్ల విలువలు... వీటిని చూసి సంసారాన్ని ఈదగలమా అని అనిపిస్తూ ఉంటే గనక ఆ దడుపుకు మంత్రం పాలనా, పౌర వ్యవస్థలు కనిపెట్టాల్సిందే.

**నూటికి 23 శాతం**

జాతీయ గణాంకాల సంస్థ తాజా అధ్యయనం ప్రకారం నేటి యువతలో (15 ఏళ్ల నుంచి 29 ఏళ్ల వరకు) పెళ్లి మాట ఎత్తనివారి సంఖ్య 2019 నాటికి 23 శాతం ఉంది. 2011లో వీరి శాతం 17 మాత్రమే. బాల్య వివాహాలు తగ్గడం ఈ అధ్యయనంలో కనిపించినా తరుణ వయసు వచ్చాక కూడా పెళ్లి మాట ఎత్తకపోవడం పట్టించుకోవలసిన విషయంగా అర్థమవుతోంది. అబ్బాయిల్లో 2011లో నూటికి 20 మంది పెళ్లి మాట ఎత్తకపోతే 2019లో 26 మంది పెళ్లి ప్రస్తావన తేవడం లేదు.అమ్మాయిల్లో 2011లో నూటికి 11 మంది పెళ్లి చేసుకోకపోతే 2019లో నూటికి 20 మంది పెళ్లి పట్ల నిరాసక్తిగా ఉన్నారు. సగటున చూస్తే అబ్బాయిలు అమ్మాయిలు కలిపి నూటికి 23 మంది 29 ఏళ్లు వచ్చినా పెళ్లి చేసుకోవడం లేదంటే పరిస్థితి తీవ్రతను అర్థం చేసుకోవచ్చు. సింపుల్‌గా చెప్పాలంటే ఒక అపార్ట్‌మెంట్ కాంప్లెక్స్‌లోనో ఒక వీధిలోనో 100 మంది యువతీ యువకులు ఉంటే వారిలో 23 మంది అవివాహితులుగా కనిపిస్తూ ఉంటారు. ఆ ఇళ్ల తల్లిదండ్రులు, ఆ అవివాహితులు నిత్యం 'పెళ్లెప్పుడు' అనే మాటను ఎదుర్కొనాల్సిందే.

**కశ్మీర్ మొదటి స్థానంలో**

దేశం మొత్తం గమనిస్తే పెళ్లి కాని యువతీ యువకులు అత్యధికంగా ఉన్న ప్రాంతం జమ్ము అండ్ కశ్మీర్. దీని తర్వాత ఉత్తర ప్రదేశ్, ఢిల్లీ, పంజాబు రాష్ట్రాలు వస్తున్నాయి. అంటే ఇక్కడ దాదాపు 30 ఏళ్ల వరకూ పెళ్లిళ్లు జాప్యం అవుతున్నాయి. కేరళ, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, మధ్య ప్రదేశ్, హిమాచల్ ప్రదేశ్‌లలో ఈ శాతం తక్కువగా ఉంది. అంటే కొంచెం ఆలస్యమైనా చేసుకుంటూ ఉన్నారు. అయితే మొత్తంగా దేశంలో చూసినప్పుడు 25 నుంచి 29 మధ్య చేసుకునేవారి సంఖ్య గతంలో బాగున్నా ఇప్పుడు బాగా తగ్గింది. అంటే అమ్మాయిలలో 50 శాతం మంది, అబ్బాయిల్లో 80 శాతం మంది 25 దాటి 29 సమీపిస్తున్నా పెళ్లి మాట ఎత్తడం లేదు.

నిపుణులు కారణాలు శోధించి పరిష్కారాలు వెతక్క తప్పని స్థితి ఇది.

**అవసరం ఏముంది అనేవారే ఎక్కువ**

పెళ్లి విషయంలో ఇప్పుడు అబ్బాయిలే కాదు, అమ్మాయిల మైండ్ సెట్‌లోనూ మార్పులు వచ్చాయి. నిన్నటి తరం 'డిగ్రీ చేస్తే చాలు' అనుకునేవారు. ఇప్పుడు అలా కాదు పై చదువులకు విదేశాలకు వెళుతున్నారు. 'ముందు సెటిల్ అవాలి, తర్వాతనే పెళ్లి' అంటున్నారు. గతంలో పిల్లలకు వయసు వచ్చింది త్వరగా పెళ్లి చేయాలని అనుకునేవారు పేరెంట్స్. పిల్లలు కూడా పెద్దల నిర్ణయానికి తలవంచేవారు. ఇప్పుడు పెళ్లి నిర్ణయాన్ని పిల్లలకే వదిలేస్తున్నారు పెద్దలు. దీంతో తమకు సెట్ అయ్యే మ్యాచ్ దొరకాలని పిల్లలు చూస్తున్నారు. దాదాపు ఇప్పుడంతా మప్పై ఏళ్ల వరకు పెళ్లి ఆలోచనలు చేయడంలేదు. పెళ్లి అంటే 'ఇప్పుడే అవసరం ఏముంది' అంటున్నారు. అంత తొందర పడి మరొకరి మాట వినాలనేం ఉంది అనుకుంటున్నారు. ఈ ధోరణి ముందు ముందు ఇంకా పెరుగుతుంది. అంతేకాదు, డిస్టర్బ్‌డ్‌గా ఉన్న జంటలను చూసి, అంత కష్టం ఎందుకులే అనుకుంటున్నవారిని ఎక్కువ చూస్తున్నాం. ఇలా చాలా కారణాల వల్ల పెళ్లి వయసుకు పెద్ద గ్యాప్ వచ్చేసింది.

## ఫిట్‌నెస్ బ్యాండ్ అదిరేలా



అమ్మాయిలు ఏ వస్తువు వాడినా అది వర్ణరంజితంగా ఉండాలి. ట్రెండీగానూ కనిపించాలి. వాళ్ల అభిరుచికి అనుగుణంగా డిజైనర్లు రకరకాల వస్తువులు రూపొందిస్తున్నారు. అలాంటివే ఈ ఫిట్‌నెస్ బ్యాండ్లు. బ్రేస్‌లెట్, వాచీ, ఇతర డిజైన్లలో ఆకట్టుకుంటున్నాయి. సందర్భానుసారంగా దుస్తులకు తగినట్లుగా మ్యాచింగ్ చేసుకునేలా అందుబాటులోకి వస్తున్నాయి.



## గుండె ఆరోగ్యానికి గుమ్మడి పలుకులు




అప్పుడప్పుడూ గుమ్మడి వాడినా... ఆ గింజల పలుకుల్ని మాత్రం తరచూ తినేలా చూసుకోండి. వాటిలోని పోషకాలు ఆరోగ్యానికి చేసే మేలు అంతాఇంతా కాదు మరి.

లిగుమ్మడి పలుకుల్లో లభించే యాంటీఆక్సిడెంట్లు... శరీరానికి హానిచేసే కారకాలతో పోరాడతాయి. శరీరాన్ని చురుగ్గా ఉంచడమే కాదు, మానసిక ఆరోగ్యానికీ తోడ్పడతాయివి. ముఖ్యంగా యాంటీఆక్సిడెంట్లతోపాటూ మెగ్నీషియం వంటి ఇతర పోషకాలు గుండె, కాలేయాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. వ్యాధినిరోధక శక్తినీ పెంచుతాయి.

- ఒత్తిడిగా అనిపించినప్పుడు దాన్నుంచి బయటపడాలంటే కాసిని గుమ్మడి గింజల పలుకుల్ని తిని చూడండి. చాలా తక్కువ సమయంలోనే సాంత్వన పొందుతారు. అలానే వీటిలో ఉండే పీచు జీర్ణవ్యవస్థ మెరుగ్గా పనిచేసేలా చేస్తుంది.
- పావుకప్పు గుమ్మడి గింజల పలుకులు తీసుకుంటే... ఒక రోజులో మన శరీరానికి అవసరమైన మెగ్నీషియం సగం అందినట్లే. గుండెకు రక్త ప్రసరణ సజావుగా సాగడంతోపాటూ ఎముకలూ, పళ్లు కూడా దృఢంగా ఉంటాయి. ఈ గింజల్ని తరచూ తీసుకోవడం వల్ల అధిక రక్తపోటు సమస్య కూడా అదుపులో ఉంటుంది.
- వీటిలో జింక్ అధికంగా లభిస్తుంది. శరీర కణాల వృద్ధికీ, కళ్లు ఆరోగ్యంగా ఉండేందుకూ ఈ పోషకం ఉపయోగపడుతుంది.
- గుమ్మడి గింజల్లో సహజంగా ఫైటోఈస్ట్రోజెన్స్ శరీరంలో మంచి హెచ్‌డీఎల్‌ను పెంచుతాయి. శరీరంలో వేడి ఆవిర్లూ, తలనొప్పులూ, కీళ్ల నొప్పులు వంటి మెనోపాజ్ సూచనల్ని అదుపులో ఉంచుతాయి.

## శక్తి తగ్గుతోందా...



శరీరానికి శక్తి అంది... చురుగ్గా ఉండాలంటే.. ఆహారపరంగా చేసుకోవాల్సిన మార్పులు కొన్ని ఉన్నాయి. అవేంటంటే...

- గుడ్లు: వీటిల్లో మాంసకృత్తులతోపాటు కొన్నిరకాల విటమిన్లూ ఉంటాయి. ఇవి మెదడు ఆరోగ్యానికి దోహదం చేస్తాయి. పొద్దున్నే ఒక ఉడికించిన గుడ్డు తీసుకుంటే రోజంతా చురుగ్గా ఉంటారు.
- నట్స్: శరీరానికి శక్తిని అందివ్వడంలో ఇవి కీలకంగా పనిచేస్తాయి. వీటిల్లో మోనోశాచురేటేడ్, పాలీ అన్‌శాచురేటెడ్ ఫ్యాటీ ఆమ్లాలు, పీచు, మాంసకృత్తులు, మెగ్నీషియం, జింక్, పొటాషియం వంటి పోషకాలు ఉంటాయి. ఇవన్నీ శరీరాన్నే కాదు, మెదడునూ చురుగ్గా, ఆరోగ్యంగా మారుస్తాయి. అన్నీ కలిపి గుప్పెడు తిన్నా చాలు.
- ఆకుకూరలు: అన్నిరకాల పోషకాలను అందిస్తాయి ఆకుకూరలు. ఎముక ఆరోగ్యానికీ దోహదం చేస్తాయి. తరచూ వీటిని తీసుకోవడం చాలా అవసరం అంటారు నిపుణులు.
- పెరుగు: దీనిద్వారా అందే క్యాల్షియం, ఎముక ఆరోగ్యానికి దోహదం చేస్తుంది. ఇందులోని ట్రిప్టోఫాన్ అనే పోషకం హాయిగా నిద్రపట్టేలా చేస్తుంది. పెరుగులోని మేలు చేసే బ్యాక్టీరియా... రోగనిరోధకశక్తినీ పెంచుతుంది. విపరీతంగా అలసిపోయినప్పుడు కప్పు పెరుగు తిన్నా చాలు. తక్షణ శక్తి అందుతుంది.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
6 | హైదరాబాద్
బుధవారం
25। సెప్టెంబర్। 2024

## రూ.10 వేల లోపు ధరకే టెక్నో పాప్ 9 5జీ.. ఇవీ స్పెషిఫికేషన్స్..!



**న్యూఢిల్లీ– నవభూమి:** ప్రముఖ స్మార్ట్ ఫోన్ల తయారీ సంస్థ టెక్నో తన టెక్నో పాప్ 9 5జీ ఫోన్‌ను మంగళవారం మార్కెట్లో ఆవిష్కరించింది. ఎన్ఎఫ్‌సీ మద్దతుతో 48–మెగా పిక్సెల్ రేర్ కెమెరాతో వస్తున్న బడ్జెట్ ఫ్రెండ్లీ స్మార్ట్ ఫోన్ ఇది. ఒక్టాకోర్ మీడియాటెక్ డైమెన్సిటీ 6300 ఎస్వోసీ ప్రాసెసర్ కలిగి ఉంటుంది. రూ.499 టోకెన్ సొమ్ముతో ప్రీ–బుకింగ్స్ ప్రారంభం అయ్యాయి. మిగతా బ్యాలెన్స్ ఫోన్ కొనుగోలు సమయంలో చెల్లించొచ్చు. అక్టోబర్ ఏడో తేదీ నుంచి ఫస్ట్ సేల్ మొదలవుతుంది. టెక్నో పాప్ 9 5జీ ఫోన్ 4 జీబీ ర్యామ్ విత్ 64 జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.9,499, 4జీబీ ర్యామ్ విత్ 128 జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.9,999లకు లభిస్తాయి. అరోరా క్లౌడ్, అజూర్ స్కై, మిడ్ నైట్ షాడో కలర్ ఆప్షన్లలో లభి స్తుంది. 120 హెర్ట్జ్ రీఫ్రెష్ రేటుతోపాటు అన్ స్పెసిఫైడ్ ఎల్‌సీడీ స్క్రీన్ కలిగి ఉంటుంది. మీడియాటెక్ డైమెన్సిటీ 6300 ఎస్వోసీ ప్రాసెసర్ తో పని చేస్తుంది. 48 మెగా పిక్సెల్ సోనీ ఐఎం ఎక్స్582 రేర్ కెమెరా సెన్సర్ విత్ ఎల్ఈడీ ఫ్లాష్, సెల్ఫీలూ వీడి యో కాల్స్ కోసం 8–మెగా పిక్సెల్ సెన్సర్ కెమెరా, డోల్బీ ఆట్మోస్ తోపాటు డ్యుయల్ స్పీకర్లు ఉంటాయి. 18వాట్ల వైర్డ్ చార్జింగ్ మద్దతుతో 5000 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీతో వస్తోంది.

# బిజినెస్




## మార్కెట్లోకి టాటా నెక్సాన్ ఐసీఎన్జీ.. రూ.8.99 లక్షల నుంచి షురూ..!




**న్యూఢిల్లీ– నవభూమి:**కార్ల మార్కెట్లో తన వాటా పెంచుకునేందుకు టాటా మోటార్స్ ప్రయత్నిస్తోంది. అందులో భాగంగా తన పాపులర్ సబ్ కంపాక్ట్ ఎస్‌యూవీ నెక్సాన్ కారును ఐసీఎన్జీ వేరియంట్లో ఆవిష్కరించింది. దీని ధర రూ.8.99 లక్షల (ఎక్స్ షోరూమ్)తో ప్రారంభం అవుతుంది.ఈవీ వర్షన్, డార్క్ వేరియంట్లతోపాటు సీఎన్జీ వేరియంట్ నెక్సాన్ కారులో పలు అప్ డేట్స్ తీసుకొచ్చినట్లు తెలిపింది. లాంగ్ రేంజ్ తో టాటా నెక్సాన్‌లో అప్ డేట్స్, డార్క్ వేరియంట్ కొనసాగింపుగా రెడ్ డార్క్ ఎడిషన్ ఆవిష్కరించినట్లు టాటా మోటార్స్ వెల్లడించింది. టాటా నెక్సాన్ ఐసీఎన్జీ వేరియంట్ 1.2 లీటర్ల పెట్రోల్ ఇంజిన్ కలిగి ఉంటుంది. గరిష్టంగా 100 హెచ్పీ, 170 ఎన్ఎం టార్క్ వెలువరిస్తుంది. 6–స్పీడ్ మాన్యువల్ ట్రాన్స్ మిషన్ ఆప్షన్ కలిగి ఉంటది. కిలో సీఎన్జీపై 24 కి.మీ మైలేజీ ఇస్తుంది.డ్యుయల్ సిలిండర్ టెక్నాలజీతో వస్తున్న టాటా నెక్సాన్ ఐసీఎన్జీ కారులో 321 లీటర్ల బూట్ స్పేస్ ఉంటది. సేఫ్టీ కోసం సిక్స్ ఎయిర్ బ్యాగ్స్, ఈఎస్పీ ప్రామాణికంగా వస్తున్నాయి. లార్జ్ పనోరమిక్ సన్ రూఫ్, 10.25 అంగుళాల ఇన్‌స్ట్రుమెంట్ క్లస్టర్ విత్ నేవిగేషన్ డిస్ ప్లే ఉంటుంది. ఎనిమిది వేరియంట్లలో ఈ కారు వస్తుంది.సఫారీ, హారియర్ కార్ల మాదిరిగా టాటా నెక్సాన్ 2024 రెడ్ డార్క్ ఎడిషన్ కారు వచ్చింది. ఈవీ టాటా నెక్సాన్ ఈవీ కారు 45 కిలోవాట్ల బ్యాటరీ ప్యాక్ కలిగి ఉంటుంది. సింగిల్ చార్జింగ్ తో 489 కి.మీ ప్రయాణిస్తుందని టాటా మోటార్స్ చెబుతున్నా.. రియల్ వరల్డ్ రేంజ్ 350–370 కి.మీ దూరం ప్రయాణిస్తుంది. దీని ధర రూ.13.99 లక్షలు (ఎక్స్ షోరూమ్) పలుకుతుంది.

## రూ.1.8 లక్షల కోట్ల నష్టం.. ఎఫ్అండ్‌వో ట్రేడింగ్‌లో నష్టపుటేరులు




**న్యూఢిల్లీ– నవభూమి:** ‘హై–రిస్క్ హై–రివార్డ్’ గేమ్‌గా పేరున్న ఫ్యూచర్స్ అండ్ ఆప్షన్స్ (ఎఫ్అండ్‌వో) ట్రేడింగ్‌లో నష్టపుటేరులు పారుతున్నాయి. 2021–22 నుంచి 2023–24 ఆర్థిక సంవత్సరాల్లో ఎఫ్అండ్‌వో సెగ్మెంట్‌లో 1.13 కోట్ల రిటైల్ ట్రేడర్లు రూ.1.81 లక్షల కోట్లు కోల్పోయారు మరి. ఈ మూడేండ్లలో ఒక్కో ఇండివిడ్యువల్ ట్రేడర్‌కు సగటున దాదాపు రూ.2 లక్షల (లావాదేవీ ఖర్చులతోసహా) నష్టం వాటిల్లింది. గత ఆర్థిక సంవత్సరం (2023–24) విషయానికే వస్తే.. 73 లక్షల మందికి సగటున రూ.1.2 లక్షల లాస్ వచ్చింది. ఇదంతా కలిపితే రూ.75,000 కోట్లుగా ఉన్నది. ఈ మేరకు సోమవారం మార్కెట్స్ రెగ్యులేటర్ సెబీ విడుదల చేసిన ఓ అధ్యయనం తెలిపింది. కాగా, ఈ సెగ్మెంట్‌లో కేవలం 7.2 శాతం మందే లాభపడ్డారు. ఒక్కో మదుపరి సగటు లాభం రూ.3 లక్షలుగా ఉన్నది. ఎఫ్అండ్‌వో కాంట్రాక్టుల్లో రిటైల్ ఇన్వెస్టర్లు చురుగ్గా పాల్గొంటుండటంపట్ల సెబీ తరచూ ఆందోళన వ్యక్తం చేస్తున్న విషయం తెలిసిందే.

**అన్మోల్ అంబానీపై కోటి జరిమానా**

అనిల్ అంబానీ కుమారుడు అన్మోల్ అంబానీపై సెబీ కోటి రూపాయల జరిమానా వేసింది. రిలయన్స్ హోం ఫైనాన్స్ కేసులో కార్పొరేట్ రుణాలను ఆమోదించేటప్పుడు అశ్రద్ధ వహించారని, నిబంధనల్ని పాటించలేదంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఈ ఫైన్ విధించింది. అలాగే రిలయన్స్ హౌజింగ్ ఫైనాన్స్ చీఫ్ రిస్క్ ఆఫీసర్ కృష్ణన్ గోపాలకృష్ణన్‌పైనా రూ.15 లక్షల జరిమానా వేస్తూ సెబీ నిర్ణయం తీసుకున్నది. ఈ ఇరువురు 45 రోజుల్లోగా ఈ జరిమానాలను చెల్లించాలని కూడా ఆదేశించింది. గత నెల అనిల్‌పైనా రూ.25 కోట్ల జరిమానా పడ్డది తెలిసిందే. కాగా, బ్రైట్‌కామ్ గ్రూప్‌పై సెబీ రూ. 8 లక్షల జరిమానా విధించింది.

## ఈ పోస్ట్ ఆఫీస్ స్కీంలో రూ.10 లక్షలు పెడితే.. మీకు వడ్డీనే రూ. 20 లక్షలొస్తుంది తెలుసా..

**న్యూఢిల్లీ– నవభూమి:**రిస్క్ లేని రిటర్న్ కావాలంటే బ్యాంక్, పోస్ట్ ఆఫీస్, ప్రభుత్వ రంగ స్కీంలలో పెట్టుబడులు బెస్ట్ అని చెప్పవచ్చు. వీటిలో మీ డబ్బుపై భద్రతతోపాటు మంచి ఆదాయం కూడా సమకూరుతుంది. అలాంటి పథకాలలో పోస్ట్ ఆఫీస్ టైమ్ డిపాజిట్ స్కీం ఒకటి. దీనిని సాధారణ భాషలో పోస్ట్ ఆఫీస్ అని పిలుస్తారు. దీనిలో మీరు పెట్టిన సేవింగ్స్ కంటే మీకు వచ్చే వడ్డీ మూడు రెట్లు రావడం విశేషం. ఆ వివరాలేంటో ఇక్కడ తెలుసుకుందాం.పోస్టాఫీసులో మీ మొత్తాన్ని మూడు రెట్లు పెంచుకోవడానికి మీరు ముందుగా 5 సంవత్సరాల ని ఎంచుకోవాలి. మీరు ఈ స్కీమ్‌లో పెట్టుబడి పెట్టిన తర్వాత మెచ్యూరిటీకి ముందు మరో ఐదేళ్ల పొడిగించుకోవాలి. మీరు ఈ పొడిగింపును వరుసగా రెండుసార్లు చేయాల్సి ఉంటుంది. అంటే మీరు ఈ ని 15 సంవత్సరాల పాటు అమలు చేయాల్సి ఉంటుంది. అంటే మీరు ఈ లో రూ. 10 లక్షలు పెట్టుబడి పెడితే మీకు 7.5 శాతం వడ్డీ రేటుతో 5 సంవత్సరాలలో ఆ మొత్తంపై మీకు రూ. 4,49,948 వడ్డీ లభిస్తుంది. ఈ విధంగా ఆ మొత్తం రూ.14,49,948 అవుతుంది.ఆ తర్వాత మీరు ఈ పథకాన్ని 5 సంవత్సరాలు పొడిగిస్తే, 10 సంవత్సరాల తర్వాత మీకు వచ్చే మొత్తం మొత్తం రూ. 21,02,349 అవుతుంది. ఇది మెచ్యూర్ అయ్యే ముందు మీరు దాన్ని మరోసారి పొడిగించవలసి ఉంటుంది. అలాంటి పరిస్థితుల్లో 15వ సంవత్సరంలో మీకు రూ.10 లక్షల పెట్టుబడిపై కేవలం వడ్డీ డబ్బులే రూ.20,48,297 వస్తాయి. ఆ క్రమంలో మీకు వచ్చే మొత్తం మెచ్యూరిటీపై రూ. 30,48,297 పొందుతారు. అంటే మీరు పెట్టిన మొత్తం 10 లక్షలు, కానీ మీకు వచ్చేది మాత్రం 30 లక్షలకుపైగా లభిస్తుంది. మీ మొత్తాన్ని మూడు రెట్లు పొందుతారు. అంతేకాదు మీరు ఆదాయపు పన్ను చట్టం 80%జ% కింద పన్ను ప్రయోజనం కూడా పొందుతారు.

## బాబ్బాబు కొనండయ్యా.. హిందుస్థాన్ జింక్ వాటా విక్రయానికి దేశ, విదేశాల్లో మోదీ సర్కారు రోడ్‌షోలు




**న్యూఢిల్లీ– నవభూమి:** ‘భలే మంచి చౌక బేరము.. ఇది సమయము మించినన్ దొరకదు త్వరంగొనుడు సుజనులారా’ అన్నట్టు ప్రభుత్వ రంగ సంస్థల విక్రయానికి, ప్రైవేట్ రంగ కంపెనీల్లో మిగులు వాటాల అమ్మకానికి దేశ, విదేశాల్లో మోదీ సర్కారు చక్కర్లు కొడుతున్నది. ఒకప్పుడు సర్కారీ సంస్థగా, ఇప్పుడు వేదాంత గ్రూప్ కంపెనీగా ఉన్న హిందుస్థాన్ జింక్ లిమిటెడ్‌లో కేంద్ర ప్రభుత్వానికి 29.5 శాతం వాటా ఉన్నది. దీన్ని అమ్ముకొనేందుకు గత 15 రోజుల్లో ముంబై, లండన్, బోస్టన్, న్యూయార్క్ వంటి ప్రముఖ నగరాల్లో కేంద్రం రోడ్‌షోలు నిర్వహించింది.

మదుపరుల కోసమే..

పెట్టుబడుల ఉపసంహరణ ప్రక్రియలో భాగంగానే ఈ రోడ్‌షోలు చేపడుతున్నామని కేంద్ర గనుల మంత్రిత్వ శాఖ కార్యదర్శి వీఎల్ కాంతారావు అన్నారు. ఇన్వెస్టర్లను ఆకట్టుకొనేందుకు, మార్కెట్ పరిస్థితులను అంచనా వేసేందుకూ ఇవి ఉపయోగపడుతాయని చెప్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా ప్రధాన ఫైనాన్షియల్ హబ్స్‌గా ఉన్న ముంబై, సింగపూర్, హాంకాంగ్, లండన్, బోస్టన్, న్యూయార్క్‌ల్లో ఇప్పటిదాకా రోడ్‌షోలు నిర్వహించామని యునెస్కో గ్లోబల్ జియోపార్క్స్ అండ్ జియోపార్క్స్ ఇన్ ఇండియాపై జరిగిన శిక్షణ–వర్క్‌షాప్ కార్యక్రమానికి హాజరైన ఆయన తెలిపారు. అయితే ఎప్పట్లోగా, ఎంత? వాటాను అమ్ముతారన్న ప్రశ్నకు బదులిస్తూ.. ‘ముందు ఈ రోడ్‌షోలు పూర్తవనివ్వండి.. ఆ తర్వాత ఓ నిర్ణయం తీసుకుంటాం’ అని అన్నారు. ఇందుకోసం ఓ కమిటీ ఉందని కూడా చెప్పారు.లాభాల్లో ఉన్నా.. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణే లక్ష్యంగా ముందుకెళ్తున్న కేంద్రంలోని బీజేపీ సర్కారు.. లాభనష్టాలతో సంబంధం లేకుండా అన్నింటినీ అమ్మేయాలనే చూస్తున్నది. నిజానికి ఈ ఏడాది ఏప్రిల్–జూన్ త్రైమాసికంలో హిందుస్థాన్ జింక్ నికర లాభం గతంతో పోల్చితే 19.4 శాతం పెరిగింది. రూ.2,345 కోట్లుగా ఉన్నది. ఆదాయం కూడా రూ.7,564 కోట్ల నుంచి రూ.8,398 కోట్లకు పెరిగింది. అయినప్పటికీ మిగులు వాటాలను వదిలించుకోవడానికే పెద్దపీట వేస్తుండటం గమనార్హం. ఇక గతంలో ప్రతిపాదించిన మూడు వర్టికల్స్‌కు బదులుగా రెండు వర్టికల్స్‌లోకే కంపెనీని విభజించాలన్న ప్రతిపాదనపై ప్రభుత్వంతో తాజాగా చర్చలు జరిపినట్టు సంస్థ సీఈవో అరుణ్ మిశ్రా తెలిపారు. హిందుస్థాన్ జింక్‌ను వేర్వేరు సంస్థలుగా విభజించాలన్న పునర్వ్యవస్థీకరణ ప్రణాళికను కేంద్ర ప్రభుత్వం ఆపేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో తాజా సంప్రదింపులు సానుకూలంగా జరిగినట్టు మిశ్రా చెప్తున్నారు. సంస్థలో మెజారిటీ వాటా వేదాంతదే అయినప్పటికీ వ్యాపార కార్యకలాపాల పునర్నిర్మాణానికి తమ ఆమోదం ఉండాలంటూ గనుల మంత్రిత్వ శాఖ హుకుం జారీ చేసింది. అందుకే కేంద్రంతో ఈ చర్చలు జరుగుతున్నాయి. కాగా, హిందుస్థాన్ జింక్‌లో మిగులు వాటాను ఓపెన్ మార్కెట్‌లో ఉపసంహరించుకోవచ్చని 2021లో సుప్రీం కోర్టు కేంద్ర ప్రభుత్వానికి అనుమతిచ్చింది. దీంతో ఆఫర్ ఫర్ సేల్ (ఓఎఫ్ఎస్) ద్వారా వాటాల అమ్మకానికి ప్రయత్నిస్తున్నట్టు కేంద్రం గతంలోనే ప్రకటించింది. దానికి అనుగుణంగా ఇప్పుడు అడుగులు వేస్తున్నది.

1966లో ఏర్పాటైన హిందుస్థాన్ జింక్ లిమిటెడ్.. జింక్, లెడ్, వెండి, కాడ్మియంలను ఉత్పత్తి చేస్తున్నది. రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్ దీని ప్రధాన కేంద్రం. హిందుస్థాన్ జింక్.. ప్రపంచంలోనే రెండో అతిపెద్ద ఇంటిగ్రేటెడ్ జింక్ ఉత్పత్తిదారు. వెండి ఉత్పత్తిలోనూ మూడో స్థానంలో ఉన్నది.

ప్రధానంగా దేశీయ జింక్ మార్కెట్‌లో 75 శాతానికిపైగా వాటా ఈ సంస్థదే. 40కిపైగా దేశాలకూ ఈ కంపెనీ ఉత్పత్తులు ఎగుమతి అవుతున్నాయి.ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి (2024–25)గాను ఒక్కో షేర్‌కు రూ.19 చొప్పున మొత్తం రూ.8,028.11 కోట్ల మధ్యంతర డివిడెండ్‌కు వేదాంత గ్రూప్ అనుమతిచ్చింది.

## ఫస్ట్ టైమ్ 85 వేల మార్క్‌ను దాటిన సెన్సెక్స్.. 26 వేలకు చేరువలో నిఫ్టీ




**న్యూఢిల్లీ– నవభూమి:** దేశీయ స్టాక్ మార్కెట్లు మరో ఉన్నత శిఖరానికి చేరుకున్నాయి. సెన్సెక్స్?మొదటిసారి 85,000 మార్కును దాటింది. నిఫ్టీ సరికొత్త జీవనకాల గరిష్ఠాలను తాకింది. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలు వస్తుండడమే ఇందుకు కారణం.మంగళవారం దేశీయ స్టాక్ మార్కెట్లు నష్టాలతో ప్రారంభమై, తరువాత క్రమంగా లాభాల్లోకి వెళ్లాయి. అమెరికా ఫెడరల్ రిజర్వు వడ్డీరేట్లను భవిష్యత్తులోనూ తగ్గించే అవకాశాలుండటం, ఆసియా మార్కెట్లు ఆశాజనకంగా ట్రేడవడంతో సెన్సెక్స్ మరో మైలురాయి 85 వేలు దాటింది. ఎనర్జీ, బ్యాంకింగ్, వాహన రంగ షేర్ల నుంచి లభించిన మద్దతుకు తోడు గ్లోబల్ మార్కెట్లు లాభాల్లో ముగియడం కలిసొచ్చింది. మంగళవారం ఉదయం 10:05 గంటల సమయానికి బొంబాయి స్టాక్? ఎక్స్ఛేంజి సూచీ సెన్సెక్స్ 80.74 పాయింట్లు పెరిగి 85,009.35 వద్ద, జాతీయ స్టాక్ ఎక్స్ఛేంజి నిఫ్టీ50 సూచీ 29.15 పాయింట్లు వృద్ధి చెంది 25,968.20 వద్ద కొనసాగుతోంది.గత సెషన్‌లో 84,928.61 దగ్గర క్లోజ్ అయిన సెన్సెక్స్, ఈ రోజు ప్రారంభంలో దాదాపు 67 పాయింట్ల స్వల్ప నష్టంతో 84,860.73 దగ్గర ఓపెన్ అయింది. సోమవారం 25,939 దగ్గర ఆగిన నిఫ్టీ, ఈ రోజు 18 పాయింట్లు తగ్గి 25,921.45 స్థాయి వద్ద ప్రారంభమైంది. ఉదయం 9:30 గంటల సమయంలో సెన్సెక్స్ 59 పాయింట్లు నష్టపోయి 84,853 వద్దకు చేరింది. నిఫ్టీ50 సూచీ 10 పాయింట్లు కుంగి 25,930 వద్ద ట్రేడైంది. ఆ తర్వాత క్రమంగా పుంజుకున్నాయి.

మూడు రోజుల్లో 8.30 లక్షల కోట్లు

స్టాక్ మార్కెట్లు రికార్డు స్థాయిలో పుంజుకుంటుండటంతో గత 3 రోజుల్లో మదుపరుల సంప ద రూ.8 లక్షల కోట్లకు పైగా పెరిగింది. దీంతో బీఎస్ఈ నమోదిత సంస్థల మార్కెట్ విలువ రూ.4,76,03,923.17 కోట్లకు చేరింది. రూ.1.8 లక్షల కోట్ల నష్టం.

## 85 వేల దిశగా సెన్సెక్స్.. మరో ఉన్నత శిఖరానికి స్టాక్ మార్కెట్లు



**న్యూఢిల్లీ– నవభూమి:** దేశీయ స్టాక్ మార్కెట్లు మరో ఉన్నత శిఖరానికి చేరుకున్నాయి. అమెరికా ఫెడరల్ రిజర్వు వడ్డీరేట్లను భవిష్యత్తులోనూ తగ్గించే అవకాశాలుండటం, ఆసియా మార్కెట్లు ఆశాజనకంగా ట్రేడవడంతో సెన్సెక్స్ మరో మైలురాయి 85 వేల స్థాయికి చేరువైంది. ఎనర్జీ, బ్యాంకింగ్, వాహన రంగ షేర్ల నుంచి లభించిన మద్దతుకు తోడు గ్లోబల్ మార్కెట్లు లాభాల్లో ముగియడం కలిసొచ్చింది. ఇంట్రాడేలో 85 వేల చేరవకు 84,980 వద్దకు చేరుకున్న 30 షేర్ల ఇండెక్స్ సూచీ చివరకు మార్కెట్ ముగిసే సమయానికి 384.30 పాయింట్లు అందుకొని చారిత్రక గరిష్ఠ స్థాయి 84,928.61 స్థాయి వద్ద ముగిసింది. సూచీలకు ఇదే గరిష్ఠ స్థాయి కావడం విశేషం. మరో సూచీ నిఫ్టీ సైతం ఇంట్రాడేలో 26 వేలకు చేరువైంది. చివరకు 148.10 పాయింట్లు ఎగబాకి రికార్డు స్థాయి 25,939.05 పాయింట్ల వద్ద స్థిరపడింది. ఫెడ్ వడ్డీరేట్లను మరోసారి తగ్గించే అవకాశాలుండటం సూచీలకు దన్నుగా నిలిచాయని జియోజిట్ ఫైనాన్షియల్ సర్వీసెస్ హెడ్ వినోద్ నాయర్ తెలిపారు.

**టాప్ గెయినర్‌గా మహీంద్రా**

దేశీయ ఆటోమొబైల్ దిగ్గజాల్లో ఒకటైన మహీంద్రా అండ్ మహీంద్రా షేరు టాప్ గెయినర్‌గా నిలిచింది. కంపెనీ షేరు ధర 3.29 శాతం ఎగబాకింది. బ్యాంకింగ్ దిగ్గజం ఎస్బీఐ కూడా 2.55 శాతం ఎగబాకగా, భారతీ ఎయిర్‌టెల్ 2.25 శాతం, కొటక్ బ్యాంక్ 1.71 శాతం లాభపడ్డాయి. వీటితోపాటు బ్లూచిప్ సంస్థలైన హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, రిలయన్స్ ఇండస్ట్రీస్, హెచ్‌యూఎల్ లాభపడంతో సూచీలు రికార్డు స్థాయికి చేరువవడానికి దోహదపడ్డాయి. అల్ట్రాటెక్ సిమెంట్, అదానీ పోర్ట్స్, టాటా స్టీల్ షేర్లు కూడా లాభాల్లో ముగిశాయి. కానీ, ఐసీఐసీఐ బ్యాంక్, ఇండస్‌ఇండ్ బ్యాంక్, ఏషియన్ పెయింట్స్, టెక్ మహీంద్రా, ఇన్ఫోసిస్, హెచ్‌సీఎల్ టెక్నాలజీ, టీసీఎస్, ఎల్అండ్‌టీ షేర్లు నష్టాల్లో ముగిశాయి. రంగాలవారీగా చూస్తే ఆయిల్ అండ్ గ్యాస్ అత్యధికంగా 2.23 శాతం లాభపడగా, రియల్టీ 2.07 శాతం, టెలికం, ఎనర్జీ, ఆటో, కన్జ్యూమర్ డ్యూరబుల్, యుటిలిటీ రంగ షేర్లు లాభాల్లో ముగియగా..కేవలం ఐటీ రంగ షేర్లు నష్టపోయాయి.

**మూడు రోజుల్లో 8.30 లక్షల కోట్లు**

స్టాక్ మార్కెట్లు రికార్డు స్థాయిలో పుంజుకుంటుండటంతో గత 3 రోజుల్లో మదుపరుల సంప ద రూ.8 లక్షల కోట్లకు పైగా పెరిగింది. దీంతో బీఎస్ఈ నమోదిత సంస్థల మార్కెట్ విలువ రూ.4,76,03,923.17 కోట్లకు చేరింది. రూ.1.8 లక్షల కోట్ల నష్టం

## కార్పొరేట్ కంపెనీల్లో ఏఐ ఇంటర్న్‌షిప్ స్కీం.. అప్లికేషన్లు ఎప్పటి నుంచంటే




**న్యూఢిల్లీ– నవభూమి:**ఏఐ ఇంటర్న్‌షిప్ కోసం చూస్తున్న అభ్యర్థులకు గుడ్ న్యూస్. ఎందుకంటే కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో మినిస్ట్రీ ఆఫ్ కార్పొరేట్ అఫైర్స్ నిర్వహిస్తున్న ఇంటర్న్‌షిప్ స్కీమ్ కోసం దరఖాస్తు ప్రక్రియ అక్టోబర్ మధ్య నుంచి మొదలు కానున్నట్లు తెలుస్తోంది. మొదటి దశలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా ఈ పథకానికి అర్హులైన అభ్యర్థులను ఎంపిక చేయనున్నట్లు ఆయా వర్గాలు తెలిపాయి. ఆ తర్వాత కంపెనీలకు ఇంటర్న్‌షిప్ చేయడానికి వచ్చిన జాబితా నుంచి దరఖాస్తుదారులను పంపించనున్నారు. కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ గత మూడేళ్లలో కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ పై చేసిన ఖర్చుల ఆధారంగా టాప్ 500 కంపెనీల జాబితాను ఖరారు చేయడంలో బిజీగా ఉంది.

**ఈ ఏడాది ప్రారంభం**

కంపెనీలు వారి కోరిక మేరకు ఈ పథకంలో చేరవచ్చు. జులై 23న సాధారణ బడ్జెట్‌లో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈ ఇంటర్న్‌షిప్ పథకాన్ని ప్రకటించారు. ఉపాధిని ప్రోత్సహించడమే దీని లక్ష్యం. కంపెనీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ సెప్టెంబర్ చివరి నాటికి ఈ పథకం కోసం పోర్టల్‌ను ప్రారంభించవచ్చు. ఈ విషయానికి సంబంధించి కంపెనీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఇప్పటికే చర్యలు ప్రారంభించింది. అయితే కంపెనీలు ఎంత మందికి ఇంటర్న్‌షిప్‌ను అందించవచ్చు, ఎంత మంది అప్లై చేసుకునే ఛాన్స్ ఉందనే విషయం పోర్టల్ మొదలైన తర్వాత తెలుస్తుంది.

**వీరు అప్లై చేసుకోలేరు**

దరఖాస్తులను క్రమబద్ధీకరించేటప్పుడు చార్టర్డ్ అకౌంటెంట్లు, సర్టిఫైడ్ మేనేజ్‌మెంట్ అకౌంటెంట్లు, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ లేదా ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ నుంచి డిగ్రీలు పొందిన వ్యక్తులు దరఖాస్తు చేసుకోవడానికి అర్హత లేని అభ్యర్థులుగా మినహాయించబడతారు. దరఖాస్తుదారుడి కుటుంబంలో ఎవరైనా ఆదాయపు పన్ను చెల్లిస్తే లేదా ప్రభుత్వ ఉద్యోగి అయితే, వారు కూడా ఈ పథకానికి అర్హులు కాదు. కంపెనీలు అభ్యర్థులను నేరుగా సంప్రదించలేవని ఆయా వర్గాలు తెలిపాయి.

**షార్ట్‌లిస్ట్ చేసి**

అభ్యర్థులు ఇంటర్న్‌షిప్ కోసం దరఖాస్తు చేసినప్పుడు కమిటీ దరఖాస్తులను షార్ట్‌లిస్ట్ చేసి కంపెనీలకు పంపుతుంది. ఇంటర్న్ ప్రతి ఖాళీకి ఇద్దరు అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తారు. దీని తర్వాత కంపెనీలు తమ అవసరాన్ని బట్టి దరఖాస్తుదారులను ఎంపిక చేసుకోవచ్చు లేదా తిరస్కరించవచ్చని ఆయా వర్గాలు తెలిపాయి. ఇంటర్న్‌షిప్ పథకం ద్వారా 5 సంవత్సరాలలో దేశంలోని అగ్రశ్రేణి కంపెనీలలో 1 కోటి మంది యువత నైపుణ్యం సాధించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ పథకం కింద ఎంపికైన యువత 12 నెలల పని అనుభవం పొందుతారు. ఆ క్రమంలో వివిధ వృత్తులను అర్థం చేసుకుంటారు. దీంతో వారికి మెరుగైన ఉపాధి అవకాశాలు లభిస్తాయి. అలాంటి అభ్యర్థులకు కేంద్రం ప్రతి నెలా రూ.5,000 స్టైఫండ్ అందజేస్తుంది. దీంతోపాటు వన్‌టైమ్ రూ.6,000 ఆర్థిక సాయం కూడా అందజేస్తారు.

## జియో సరికొత్త ప్లాన్.. 98 రోజుల వ్యాలిడిటీతో

# అన్‌లిమిటెడ్ 5జీ డాటా




**న్యూఢిల్లీ– నవభూమి:** దేశీయ టెలికం దిగ్గజం రిలయన్స్ జియో సరికొత్త ప్లాన్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. 98 రోజుల వ్యాలిడిటీతో అన్‌లిమిటెడ్ 5జీ డాటా, కాలింగ్‌తో కూడిన రూ.999 ప్లాన్‌ను ప్రవేశపెట్టింది. దీర్ఘకాలికంగా డాటా, కాలింగ్‌ను కోరుకుంటున్న వారిని దృష్టిలో పెట్టుకొని ఈ నయా ప్లాన్‌ను తీసుకొచ్చింది సంస్థ. ఈ ప్లాన్ ప్రీపెయిడ్, పోస్ట్‌పెయిడ్ కస్టమర్లు వర్తించనున్నది. దీంతోపాటు రోజుకు 100 ఎస్ఎంఎస్, దేశవ్యాప్తంగా రోమింగ్ ఫ్రీ, జియో క్లౌడ్, జియో సినిమా, జియో టీవీలను ఉచితంగా అందిస్తున్నది.

ఇంకా చదవల్సిన వార్తలు

**హైదరాబాద్‌లోఆస్టర్ నూతన దవాఖాన**

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 23: ఆస్టర్ డీఎం హెల్త్‌కేర్..హైదరాబాద్‌లో మరో దవా ఖానని నెలకొల్పడానికి సిద్ధమైంది. ఇప్పటికే అమీర్‌పేట్‌లో ఆస్టర్ ప్రైమ్ హాస్పిటల్‌ను నిర్వహిస్తున్న సంస్థ తాజాగా ఇక్కడే రూ.220 కోట్లతో నూతన ఆసుపత్రిని ఏర్పాటు చేయబోతున్నట్లు ప్రకటించింది. 300 పడకలతో ఏర్పాటు చేస్తున్న ఈ ఆసుపత్రిలో అన్ని వయసుల పిల్లలు, మహిళలకు హెల్త్‌కేర్ సేవలు అందించనున్నట్లు తెలిపింది. వచ్చే ఆర్థిక సంవత్సరం చివరినాటికి ఈ ఆసుపత్రి అందుబాటులోకి రానున్నట్లు ఆస్టర్ డీఎం హెల్త్‌కేర్ ఫౌండర్, ఛైర్మన్ ఆజాద్ మూపెన్ తెలిపారు.

## మళ్లీ షాకింగ్.. భారీగా పెరిగిన బంగారం, వెండి ధరలు



**న్యూఢిల్లీ– నవభూమి:**దేశంలో గత కొన్ని రోజులుగా బంగారం, వెండి ధరలు హెచ్చుతగ్గులకు లోనవుతున్నాయి. ఈ క్రమంలో నిన్న స్వల్పంగా తగ్గిన ఈ ధరలు నేడు మళ్లీ పుంజుకున్నాయి. ఈ నేపథ్యంలో ఈరోజు(సెప్టెంబర్ 24న) ఉదయం 6.35 గంటల నాటికి హైదరాబాద్, విజయవాడలో 24 క్యారెట్ల గోల్డ్ ధర 10 గ్రాములకు రూ.240 పెరిగి రూ. 76,160కి చేరుకుంది. అదే సమయంలో 22 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ ధర రూ. 69,810కి చేరింది.మరోవైపు ఢిల్లీలో 24 క్యారెట్ల పుత్తడి రేటు 10 గ్రాములకు రూ. 76,310కి చేరుకోగా, 22 క్యారెట్ల పుత్తడి ధర 10 గ్రాములకు రూ. 69,960కి చేరుకుంది. అయితే వెండి ధరలు మాత్రం స్థిరంగా ఉన్నాయి.



## స్టేషన్ల సమీపంలోని మద్యం దుకాణాలు తొలగించాలి..



**న్యూఢిల్లీ-నవభూమి:** రాష్ట్రవ్యాప్తంగా రైల్వేస్టేషన్ల సమీపంలో ఉన్న 39 టాస్మాక్ మద్యం దుకాణాలను తొలగించాలని రాష్ట్రప్రభుత్వాన్ని దక్షిణ రైల్వేకోరింది. చెన్నై, తిరువళ్లూర్, కాంచీపురం, చెంగల్పటుసహా పలు జిల్లాలకు నడుపుతున్న రైలు ప్రయాణికుల వద్ద దోపిడీ, దాడి సంఘటనలు రోజురోజుకు పెరుగుతున్నాయని, కొన్ని ప్రాంతాల్లో రైళ్లు ఢీకొని ప్రజలు మరణించడంపై దక్షిణ రైల్వే తాజాగా ఓ సర్వే నిర్వహించింది.చెన్నై: రాష్ట్రవ్యాప్తంగా రైల్వేస్టేషన్ల సమీపంలో ఉన్న 39 టాస్మాక్ మద్యం దుకాణాలను తొలగించాలని రాష్ట్రప్రభుత్వాన్ని దక్షిణ రైల్వే కోరింది. చెన్నై, తిరువళ్లూర్, కాంచీపురం, చెంగల్పట్టు సహా పలు జిల్లాలకు నడుపుతున్న రైలు ప్రయాణికుల వద్ద దోపిడీ, దాడి సంఘటనలు రోజురోజుకు పెరుగుతున్నాయని, కొన్ని ప్రాంతాల్లో రైళ్లు ఢీకొని ప్రజలు మరణించడంపై దక్షిణ రైల్వే తాజాగా ఓ సర్వే నిర్వహించింది. అందులో వేలూరు, రాణిపేట, చెన్నైమార్గంలో ఉన్న రైల్వేస్టేషన్ల సమీపంలో 10 నుంచి 200 మీటర్ల దూరంలో ఉన్న టాస్మాక్ దుకాణాలే దోపిడీ, దాడులకు కారణమని తెలిసింది.%ఈ ప్రాంతాల్లో ఉన్న టాస్మాక్ దుకాణాల్లో మద్యం సేవించి మత్తులో రైలుపట్టాలు దాటుతూ రైలు ఢీకొని పలువురు మరణించారని, మరికొందరు సంఘ విద్రోహులు ప్రయాణికులపై దాడులకు పాల్పడడంతో పాటు దోచుకుంటున్నట్లు తెలిసింది. మరికొందరు రైలు మార్గంలో ఉన్న సిగ్నల్స్ ధ్వంసం చేయడంతో పాటు విలువైన కాపర్ వైర్లు అపహరిస్తున్నట్లు సర్వేలో తెలిసింది.

## పుణ్య క్షేత్రాల్లోని లడ్డూలకు పరీక్షలు



**లఖ్‌నవూ-నవభూమి:** తిరుమల శ్రీవారి ప్రసాదం లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి వినియోగించడంతో.. దేశంలోని పలు ప్రముఖ పుణ్యక్షేత్రాన్ని కొలువు తీరిన పట్టణాల్లో, నగరాల్లో లడ్డూలను కొనుగోలు చేసేందుకు ప్రజలు సందేహం వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో దేశవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో ఫుడ్ సేఫ్టీ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ అధికారులు తనిఖీలు నిర్వహిస్తున్నారు.

ఆ క్రమంలో ఉత్తరప్రదేశ్‌లోని ప్రముఖ పుణ్య క్షేత్రాలైన మధుర, బృందావనం పట్టణాల్లోని పలు స్వీట్ షాపుల్లోని లడ్డూలను ఫుడ్ సేఫ్టీ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ అధికారులు మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆ యా పట్టణంలోని 15 షాపుల నుంచి 43 లడ్డూ శాంపిల్స్‌ను పరీక్ష కోసం ల్యాబ్‌కు పంపారు.లడ్డూలు, కోవా, బర్ఫీ, మిల్క్ కేక్, రసగుల్లా, సోన్ పాపిడి తదితర పదార్థాలను లఖ్‌నవూలోని ల్యాబ్‌కు పంపినట్లు ఫుడ్ సేఫ్టీ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ అసిస్టెంట్ కమిషనర్ ధీరేంద్ర ప్రతాప్ సింగ్ తెలిపారు. దేవాలయాలు ఆ పరిసర ప్రాంతాల్లోని స్వీట్ షాపుల్లో ఈ తనిఖీలు చేపట్టినట్లు చెప్పారు.

ప్రపంచంలోని ప్రముఖ పుణ్య క్షేత్రాల్లో తిరుమల ఒకటి. అలాంటి తిరుమలలో కొలువైన కలియుగ దైవం శ్రీవెంకటేశ్వర స్వామి వారి ప్రసాదం లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి వినియోగించినట్లు ఎన్‌డీడీబీ తన నివేదికలో స్పష్టం చేసింది. దీంతో తిరుమల శ్రీవారి భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

అలాంటి వేళ చంద్రబాబు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మొత్తం వ్యవహారంపై సిట్‌తో దర్యాప్తు నిర్వహించాలని నిర్ణయించింది. ఆ దిశగా అడుగులు వేస్తుంది. అలాగే తిరుమలలోని శ్రీవారి ఆలయంలో శాంతి యాగంతోపాటు సంప్రోక్షణ సోమవారం నిర్వహించిన సంగతి తెలిసిందే.

## ఫస్ట్ ఫ్లోర్‌లో మిస్సైళ్లు.. కిచెన్‌లో రాకెట్లు..



**న్యూఢిల్లీ- నవభూమి:** పైకి అవి చూసే సాధారణ ఇళ్లే.. రెండు మూడు అంతస్తుల నిర్మాణాలే.. కానీ.. వంటింట్లో రాకెట్లు.. బాత్రూమ్ లో మిస్సైళ్లు.. ఇదీ హిజ్బుల్లా తీరు. 20 ఏళ్లుగా సాధారణ ప్రజల నివాసాలను ఎంచుకుని ఆ ఉగ్ర సంస్థ సాగిస్తున్న దారుణాలను కళ్లకు కట్టేలా వీడియోలు బయటకు వచ్చాయి. హిజ్బుల్లాలు ఎంతటి ప్రమాదకారులో వివరిస్తూ వీటిని ఇజ్రాయెల్ వెలుగులోకి తెచ్చింది. అసలు ఇంట్లో ఉన్నవారికి తెలుసో లేదు.. కానీ.. రెండు దశాబ్దాలుగా రాకెట్లు, వార్ హెడ్స్ ను అమరుస్తూ వస్తోందని తెలిపింది.

**అందుకే భీకర దాడులు**

ఇజ్రాయెల్ తమ దేశానికి సరిహద్దుల్లో ఉండే దక్షిణ లెబనాన్ లోని గ్రామాలు, పట్టణాలను సోమవారం టార్గెట్ చేసుకుంది. వేలాది మంది ప్రజలను ఇళ్లు విడిచి సురక్షిత ప్రదేశాలకు వెళ్లిపోవాలని కోరింది. దీనికి కారణం.. ప్రజల ఇళ్ల మధ్యలో హిజ్బుల్లాలు నివాసాలు ఏర్పాటు చేసుకుని వాటిని ఆయుధాగారాలుగా మార్చుకున్నట్లు తేలడమే. హిజ్బుల్లాలు పౌరుల ఇళ్లల్లో భారీగా క్రూజ్, ఇతర క్షిపణుల ప్రయోగ కేంద్రాలను ఏర్పాటు చేశారు. పైకి అందరి ఇళ్లలాగే ఉన్నా.. మొదటి అంతస్తులో క్షిపణులు వాటిపై శక్తిమంతమైన వార్ హెడ్స్ ను అమర్చి ఉండడం గమనార్హం. ఇలా 20 ఏళ్ల నుంచి ప్రజల ఇళ్లల్లో అమరుస్తూ వస్తోందని ఇజ్రాయెల్ తెలిపింది. అందుకనే సోమవారం విరుచుకుపడింది. 1,600 టార్గెట్లపై దాడులు చేసింది. చాలా క్షిపణి లాంచర్లను ధ్వంసం చేసింది.

**అతడికోసం వేట..**

హిజ్బుల్లా కీలక కమాండర్లను ఏరివేస్తున్న ఇజ్రాయెల్ ఒక్కడి కోసం మాత్రం వేట సాగిస్తోంది. అతడే అలీ కరాకీ. సోమవారం రాత్రి వైమానిక దాడులు చేసినా తప్పించుకున్నాడు. కరాకీ హిజ్బుల్లా దక్షిణ కమాండ్ కు అధిపతి. తాజాగా దాడులు చేసిన దక్షిణ లెబనాన్ వ్యవహారాలను ఇతడే చూస్తున్నాడు. జిహాద్ కౌన్సిల్ సభ్యుడు కూడా. నాసర్, అజీజ్, బదెర్ రీజనల్ డివిజన్లకు సారథ్యం వహిస్తున్నాడు. హిజ్బుల్లా నంబర్-2, రద్వాల్ ఫోర్స్ చీఫ్ ఇబ్రహీం అకిల్ స్థానంలోకి ఇతడు వచ్చాడు.

## నేనే అలాంటి వాడినైతే రూ.3000 కోట్లు నా జేబులో పడేవి



**ఛండీగఢ్-నవభూమి:** తనను దొంగ గా చూపించేందుకే బీజేపీ అరెస్టు చేయించిందని, తానే దొంగనైతే రూ.3,000 కోట్లు జేబులో వేసుకునేవాడినని ఆమ్ ఆద్మీ పార్టీ చీఫ్ అరవింద్ కేజ్రీవాల్ అన్నారు. హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా మంగళవారంనాడు జరిగిన రోడ్‌షోలో ఆయన మాట్లాడుతూ, అవినీతిపరుడైన వ్యక్తి వయో వృద్ధులకు ఉచిత తీర్థయాత్రల పథకాన్ని ప్రవేశపెడతాడా అని ప్రశ్నించారు.

"నా తప్పేమిటి? ఢిల్లీకి పదేళ్లపాటు ముఖ్యమంత్రిగా పేదల కోసం మంచి ప్రభుత్వ పాఠశాలలు ఏర్పాటు చేయడమే తప్పా?. ఇంతకుముందు ఢిల్లీలో ఏడెనిమిది గంటల పాటు విద్యుత్ కోతలు ఉండేవి. కానీ ఇప్పుడు నిరంతర విద్యుత్ అందిస్తున్నాం. ఢిల్లీ, పంజాబ్‌లో ఉచితంగా విద్యుత్ ఇవ్వడమే నా తప్పా?. నేనే దొంగనైతే రూ.3,000 కోట్లు నా జేబులో వేసుకుని ఉండేవాడిని. పేద ప్రజల కోసం మంచి స్కూళ్లు ఏర్పాటు చేశా. ఇదెంతో ఖర్చుతో కూడుకున్న పని. నేనే అవినీతిపరుడినైతే నా జేబులు నింపుకుని ఉండేవాడిని" అని కేజ్రీవాల్ అన్నారు. నిజాయితీపరుడుగా తనకు ఉన్న ఇమేజ్‌ను దెబ్బతీసేందుకు బీజేపీ తనను జైలుకు పంపిందని ఆరోపించారు. జైలులో ఉంచడం ద్వారా తనను మానసికంగా, శారీరకంగా బలహీనుడిని చేయాలని వారు అనుకున్నారని, మందులు ఆపేశారని, పదేళ్లుగా తీసుకుంటున్న ఇన్సులిన్ నిలిపేశారని అన్నారు. తన కఠోర దీక్షను భగ్నం చేయాలనుకున్నారని, అయితే తాను హర్యానా నుంచి వచ్చాననే విషయం వారికి తెలిసి ఉండకపోవచ్చని బీజేపీపై వ్యంగ్యాస్త్రాలు గుప్పించారు.

**నమ్మితేనే ఓటేయండి**

కేజ్రీవాల్ నిజాయితీపరుడని నమ్మితేనే ఓటు వేయాలని ప్రజలను ఆయన కోరారు. తనను గెలిపించి నిజాయితీపరుడనే సర్టిఫికెట్ ఇస్తేనే ముఖ్యమంత్రి పీఠంపై తాను కూర్చుంటానని అన్నారు. హర్యానా అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ అక్టోబర్ 5న జరుగనుండగా, అక్టోబర్ 8న ఫలితాలు వెలువడతాయి.

## 1600 టార్గెట్లపై ఇజ్రాయిల్ అటాక్.. 492కు చేరిన మృతుల సంఖ్య



**బీరట్-నవభూమి:** లెబనాన్‌లోని హెజ్‌బొల్లా టార్గెట్లను ఇజ్రాయిల్ అటాక్ చేసింది. సుమారు 1600 టార్గెట్లపై ఇజ్రాయిల్ వైమానిక దళాలు దాడి చేశాయి. ఆ దాడుల్లో మృతిచెందిన వారి సంఖ్య 492 చేరుకున్నది. మరోవైపు వేల సంఖ్యలో జనం ఇండ్లను విడిచి వెళు న్నారు. 2006 నుంచి మిలిటెంట్ సంస్థ హిజ్‌బొల్లా నిర్మించిన రహస్య ప్రదేశాలను కూల్చివేస్తున్నట్లు ఇజ్రాయిల్ తెలిపింది. ఇజ్రాయిల్ వైమానిక దాడికి ప్రతీకారంగా, హిజ్‌బొల్లా సుమారు 200 రాకెట్లను వదిలింది. ఇజ్రాయిల్, లెబనాన్ మధ్య భీకర యుద్ధం సాగుతుండగా, ప్రపంచ దేశాలు శాంతి సందేశాన్ని వినిపించాయి. దాడుల్ని ఆపాలని రెండు దేశాలను కోరాయి.ఇజ్రాయిల్ దాడిలో మరణించిన వారిలో 35 మంది చిన్నారులు, 58 మంది మహిళలు ఉన్నారు. సుమారు 1645 మంది గాయపడ్డారు. దీంట్లో సాధారణ పౌరులు ఎంత మంది ఉన్నారో ఇంకా స్పష్టంగా తెలియదు. దాడుల వల్ల వేల సంఖ్యలో కుటుంబాలు చెల్లాచెదురు అయినట్లు ఆరోగ్యమంత్రి ఫిరాస్ అబియాద్ తెలిపారు. లెబనాన్‌ను మరో గాజాగా మార్చవద్దు అని యూఎన్ సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెర్రస్ తెలిపారు. కొన్ని ఇండ్లల్లో హిజ్‌బొల్లా మిలిటెంట్లు.. మిస్సైళ్లు దాచిపెట్టారు. ఆ క్షిపణులకు చెందిన ఫోటోలను ఐడీఎఫ్ దళాలు రిలీజ్ చేశాయి.

## సముద్రం ఒడ్డుకు కొట్టుకొచ్చిన పడవ.. అందులో ఏముందో చూసి అధికారులు షాక్..!



**న్యూఢిల్లీ- నవభూమి:** ఓ పడవ సముద్రంలో నుంచి ఒడ్డుకు కొట్టుకొచ్చింది. ఇది గమనించిన కొందరు నావికాదళానికి సమాచారం ఇచ్చారు. దాంతో నావికాదళం అధికారులు అక్కడికి చేరుకున్నారు. పెట్రోలింగ్ బోట్‌లో కొందరు నేవీ సిబ్బందిని కొట్టుకొచ్చిన పడవ దగ్గరికి పంపించారు. పడవ దగ్గరికి చేరుకున్న నేవీ అధికారులు అందులో ఏముందా అని చూశారు. అంతే ఒక్కసారిగా షాక్ గురయ్యారు. ఎందుకంటే ఆ పడవలో సుమారు 30 మృతదేహాలు ఉన్నాయి. పశ్చిమ ఆఫ్రికా దేశమైన సెనెగల్ తీరంలో ఈ ఘటన చోటుచేసుకుంది.వివరాల్లోకి వెళ్తే.. సెనెగల్ రాజధాని నగరమైన డాకర్ తీరానికి 38 నాటికల్ మైళ్ల దూరంలో సముద్రంలో ఒక గుర్తు తెలియని పడవ కనిపించింది. సముద్రం ఒడ్డుకు కొట్టుకువస్తున్న ఆ పడవను స్థానికులు కొందరు గమనించి నేవీ అధికారులకు సమాచారం ఇచ్చారు. దాంతో అక్కడికి చేరుకున్న అధికారులు.. పెట్రోలింగ్ బోట్‌లో కొట్టుకొచ్చిన పడవ దగ్గరికి వెళ్లారు. అందులో కుప్పలు తెప్పలుగా మృతదేహాలను చూసి వాళ్లు షాకయ్యారు. ఏకంగా 30 మృతదేహాలు కుళ్లిపోయిన స్థితిలో ఉన్నాయి.ఘటనపై నేవీ అధికారులు దర్యాప్తు చేపట్టారు. ఆ పడవ ఎక్కడి నుంచి వచ్చిందో కనుగొనడంతోపాటు మృతుల సంఖ్యను నిర్ధారించే దిశగా విచారణ సాగుతోంది. కాగా, ఈ నెల ప్రారంభంలోనూ సెనెగల్ తీరంలో ఓ వలసదారుల పడవ నీట మునిగి సుమారు 37 మంది మృతిచెందారు. ఘర్షణలు, పేదరికం, ఉద్యోగాల కొరత లాంటి కారణాలతో పశ్చిమాఫ్రికా నుంచి అనేక మంది వలసదారులు అక్రమంగా విదేశాలకు వలసపోతుంటారు. ఈ క్రమంలో ఏదో జరిగి పడవలోని వారు చనిపోయి ఉంటారని భావిస్తున్నారు.

## సీఎం మిస్టర్ క్లీన్.. పై కోర్టులకు వెళ్తాం



**బెంగళూరు-నవభూమి:** 'ముడా' భూముల కేటాయింపు కుంభకోణంలో ప్రాసిక్యూషన్‌కు గవర్నర్ అనుమతి మంజూరు చేయడాన్ని సవాలు చేస్తూ కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య వేసిన పిటిషన్‌ను హైకోర్టు తోసిపుచ్చడంపై ఆ రాష్ట్ర మంత్రి రామలింగా రెడ్డి స్పందించారు. సీఎం రాజీనామా చేయాల్సిన అవసరం లేదని, ఆయన ఎలాంటి మచ్చా లేని ముఖ్యమంత్రి అని అన్నారు. సిద్ధరామయ్యకు అండగా మంత్రివర్గం, కాంగ్రెస్ పార్టీ నిలుస్తుందని చెప్పారు.

"ఆయన నూటికి నూరు శాతం క్లీన్ హ్యాండ్ చీఫ్ మినిస్టర్. దేశంలోనే అత్యంత అవినీతిపరులు బీజేపీ వాళ్లే. వాళ్ల మాటలకు ఎలాంటి విలువా లేదు. సీఎం ప్రాసిక్యూషన్‌కు గవర్నర్ అనుమతి ఇవ్వడాన్ని ఏకసభ్య బెంచ్ ఇప్పుడు సమర్థించింది. ద్విసభ్య బెంచ్ ఉంది, ఫుల్ బెంచ్ ఉంది, సుప్రీంకోర్టు ఉంది. మేము పోరాడతాం. సిద్ధరామయ్య రాజీనామాను కోరే నైతిక హక్కు బీజేపీకి లేదు. కాంగ్రెస్ మాత్రమే కాదు, మంత్రివర్గం, ఎమ్మెల్యేలు, అధిష్ఠానవర్గం ఆయనకు అండగా నిలుస్తుంది. ఆయన ఎందుకు రాజీనామా చేయాలి? యడియూరప్ప, కుమారస్వామిపై డీనోటిఫికేషన్ కేసు ఉంది. ముందు వాళ్లను రాజీనామా చేయమనండి" అని రామలింగా రెడ్డి మీడియాతో మాట్లాడుతూ అన్నారు.

**సీఎం రాజీనామాకు బీజేపీ డిమాండ్**

మైసూర్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ కేసుపై హైకోర్టు మంగళవారంనాడు తీర్పును వెలువరిస్తూ గవర్నర్ ఈ కేసును చట్ట ప్రకారం విచారించవచ్చని తెలిపింది. జస్టిస్ ఎం నాగప్రసన్నతో కూడిన ధర్మాసనం ఈ తీర్పును వెలువరిస్తూ గవర్నర్ స్వతంత్ర నిర్ణయం తీసుకోవచ్చని వెల్లడించింది. గవర్నర్ ఉత్తర్వు మేరకు ముఖ్యమంత్రిని ప్రాసిక్యూట్ చేయాలన్నారు. గవర్నర్ చర్యలో ఎలాంటి లోపం లేదన్నారు. హైకోర్టు తీర్పు నేపథ్యంలో సిద్ధరామయ్య రాజీనామా చేయాలని బీజేపీ నేత సీటీ రవి డిమాండ్ చేశారు. చట్టం ఎవరికైనా ఒకటేనని, కర్ణాటక హైకోర్టు తీర్పుతోనైనా సిద్ధరామయ్య సీఎం పదవికి రాజీనామా చేయాలన్నారు. ప్రతి అవినీతి నేత తాను రాజీనామా చేయనని చెబుతుంటారని, సిద్ధరామయ్య అవినీతి నేత అని ఘాటుగా విమర్శించారు.

## హంతకుడిని పట్టించిన ఉమ్మి.. 36 ఏండ్ల తర్వాత నిందితుడి అరెస్టు



**బోస్టన్-నవభూమి:** అమెరికాలో 36 ఏండ్ల క్రితం జరిగిన కారెన్ టేలర్ అనే మహిళ హత్య కేసును దర్యాప్తు అధికారులు ఎట్టకేలకు ఇప్పుడు ఛేదించారు. 1988 మే 27న బోస్టన్‌లోని రాక్స్‌బరీ నైబర్‌హుడ్ అపార్ట్‌మెంట్‌లో జేమ్స్ హొలోమన్ అనే వ్యక్తి ఈ హత్యకు పాల్పడినట్టు డీఎన్ఏ సాక్ష్యాధారాల ఆధారంగా తేల్చారు.

వాస్తవానికి అప్పట్లో టేలర్ మృతదేహం వద్ద హొలోమన్‌కు సంబంధించిన ఓ చెక్కును దర్యాప్తు అధికారులు గుర్తించినప్పటికీ కచ్చితమైన నిర్ధారణకు రాలేకపోయారు. కానీ, నిరుడు ఓ కాలిబాటపై హొలోమన్ వేసిన ఉమ్మి నుంచి అతని డీఎన్ఏను సేకరించి పరీక్షించగా హత్యకు ఆతడే పాల్పడ్డాడని తేలింది.

## యూట్యూబ్ ఛానల్ పోల్స్‌పై రోజా స్ట్రాంగ్ వార్నింగ్...



**తిరుమల - నవభూమి:** తిరుమల లడ్డూ వ్యవహారంపై ఏపీలో రాజకీయాలు వేడెక్కుతున్న సంగతి తెలిసిందే. ఈ సమయంలో మాజీ మంత్రి, వైసీపీ ఫైర్ బ్రాండ్ ఆర్కే రోజా యూట్యూబ్ ఛానల్ లో ఓ పోల్ నిర్వహించారని.. అందులో ఆమెకు షాకిచ్చేలా నెటిజన్లు స్పందించారని వార్తలు, వాటికి సంబంధించిన స్క్రీన్ షాట్లు వైరల్ గా మారిన సంగతి తెలిసిందే. ఈ వ్యవహారం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. అవును... తిరుమల లడ్డూ వ్యవహారంలో ఆర్కే రోజా సెల్వమని అని ఉన్న యూట్యూబ్ ఛానల్ లో "తిరుమల లడ్డూ ముమ్మాటికీ టీడీపీ కుట్రే..?" (ఎస్ ఆర్ నో) అని ఒక ప్రశ్న.. అంతకంటే ముందు "వీరిలో తిరుమలలో ఎవరి పాలన బాగుంది?" అని నెటిజన్లను ప్రశ్నిస్తూ జగన్, చంద్రబాబుల ఫోటోలను పెడుతూ ఆప్షన్స్ ఇచ్చారు. దీనిపై నెటిజన్లు చంద్రబాబుకే ఎక్కువ మార్కులు వేసినట్లు రిజల్ట్ కనిపిస్తుంది! ఇదే సమయంలో.. "తిరుమల లడ్డూ కల్తీలో తప్పు ఎవరిది..?" అంటూ... చంద్రబాబు, పవన్, జగన్ ల ఫోటోలు పెడుతూ మూడు ఆప్షన్స్ ఇచ్చారు. ఇందులోనూ నెటిజన్లు జగన్ వైపు వేలెత్తి చూపుతున్నట్లుగా రిజల్ట్ ఉంది! దీంతో... ఈ విషయం నెట్టింట వైరల్ గా మారింది. ఇది రోజా సొంత యూట్యూబ్ ఛానల్ అని భావించి.. దీన్ని పలువురు షేర్ చేశారు. దీంతో... ఇది వైరల్ గా మారింది. ఈ నేపథ్యంలో ఈ వ్యవహారంపై రోజా స్పందించారు. ఎక్స్ వేదికగా ఓ కీలక ప్రకటన చేశారు. ఇందులో భాగంగా... తనకు ఎలాంటి అధికారిక యూట్యూబ్ ఛానల్ లేదని చెబుతూ.. తన పేరుమీద నడుస్తున్న ఆ ఛానల్స్, అకౌంట్ లను డిలీట్ చేయాలని హెచ్చరికలు చేశారు. అలా కానిపక్షంలో చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని రోజా వార్నింగ్ ఇచ్చారు. ! ఈ సందర్భంగా ఎక్స్ లో స్పందించిన రోజా... "అందరికీ నమస్కారం! నా మిత్రులు, అభిమానులు, పార్టీ కార్యకర్తలు దయచేసి గమనించగలరు" అని మొదలుపెట్టి తన సోషల్ మీడియా అకౌంట్స్ పై క్లారిటీ ఇచ్చారు. ఇందులో భాగంగా సోషల్ మీడియాలో అందరికీ అందుబాటులో ఉండటానికి తాను ఉపయోగిస్తున్న ఫ్లాట్ ఫారమ్స్ వివరాలను వెల్లడించారు. అందులో యూట్యూబ్ లేదని తెలిపారు. ఇందులో భాగంగా... ఫేస్ బుక్, ఇన్ స్టాగ్రామ్, ట్విట్టర్, థ్రెడ్స్ మాత్రమే తాను వాడుతున్నట్లు రోజా క్లారిటీ ఇచ్చారు. ఈ నేపథయంలోనే తనకు అధికారిక యూట్యూబ్ ఛానల్ ఏదీ లేదనే విషయం దయచేసి గమనించాలని కోరారు. తనపై ఉద్దేశ్యపూర్వకంగా జరిగిన, జరుగుతున్న దుష్ప్రచారాల్లో ఇది కూడా ఒకటని ఆమె స్పష్టం చేశారు. %ూశ్రీంశీ =ఖు౦% - ఐపీఎల్ మెగా వేలం..పెను సంచలనం..సూపర్'హిట్ మ్యాన్' నో రిటైన్ ఈ నేపథ్యంలోనే... తన పేరుపై ఉన్న అకౌంట్లను, చానల్స్ ను వెంటనే డిలీట్ చేయాలని హెచ్చరిస్తున్నట్లు తెలిపిన రోజా.. అలా కాని పక్షంలో ఫేక్ యూట్యూబ్ ఛానల్స్ పై చట్టపరమైన చర్యలు తీసుకొబడతాయని వెల్లడించారు. తన అధికారిక వెరిఫైడ్ అకౌంట్స్ (బ్లూటిక్ ఉన్నవి) లను మాత్రమే ఫాలో కాగలరని అభిమానులకు కోరుకుంటునాట్లు తెలిపారు. అయితే... ఆమె ట్వీట్ చేసిన కాసేపటికే సదరు యూట్యూబ్ ఛానల్‌ను డిలీట్ చేసినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం యూట్యూబ్ లో ఆ ఛానల్ దర్శనమివ్వడం లేదు.

## లండన్‌లో రియల్ ఎస్టేట్ ఢమాల్..!!

**లండన్-నవభూమి:** ప్రస్తుతం రియల్ ఎస్టేట్ మార్కెట్ ప్రపంచ వ్యాప్తంగా అనేక దేశాల్లో కష్టకాలాన్ని చూస్తోంది. అనేక చోట్ల రాజకీయ, ఆర్థిక పరిస్థితులతో పాటు రూలింగ్ కూడా దీనికి కారణంగా మారుతోంది.ఈ క్రమంలోనే లండన్‌లో ఖరీదైన ఇళ్ల విక్రయాలు తగ్గుముఖం పట్టిన వార్త వెలుగులోకి వచ్చింది. రియల్ ఎస్టేట్ సంస్థ నైట్ ఫ్రాంక్ లండన్‌లోని రియల్ ఎస్టేట్ పరిస్థితిపై తన తాజా నివేదికను పంచుకుంది.నివేదిక ప్రకారం గడచిన ఏడాదిగా 13.2 మిలియన్ అమెరికన్ డాలర్లకు పైగా విలువైన ఇళ్ల విక్రయాలు జరిగాయి. భారతీయ కరెన్సీ ప్రకారం దీని విలువ 110 కోట్ల రూపాయలు. 2022-23తో పోలిస్తే ఇళ్ల విక్రయాలు గణనీయంగా తగ్గుముఖం పట్టాయి.

## అడ్డంగా దొరికిపోయిన ప్రముఖ యూట్యూబర్ హర్ష సాయి



**హైదరాబాద్-నవభూమి:** ప్రముఖ యూట్యూబర్ హర్ష సాయి గురించి పెద్దగా పరిచయం అక్కర్లేదు. యూట్యూబ్‌లో అందరికీ సహాయం అందిస్తూ.. వీడియోలను పోస్ట్ చేస్తుంటాడు. తాజాగా హర్షసాయిపై నార్సింగి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. ప్రేమ పేరుతో మోసం చేశాడంటూ... ఓ యువతి పోలీసులకు ఫిర్యాదు చేసింది. తనను పెళ్లి చేసుకుంటానని మోసం చేశాడంటూ బిగ్‌బాస్ ద్వారా ఫేమ్ అయిన ఓ యువతి నార్సింగి పోలీస్‌లకు ఫిర్యాదు చేసింది. సదరు యువతి పోలీస్‌స్టేషన్‌కు చేరుకొని హర్షసాయిపై ఫిర్యాదు చేసింది. అతనితో పాటు తండ్రి రాధాకృష్ణపై సైతం ఫిర్యాదు చేసినట్టు సమాచారం అందుతోంది.యువతి ఫిర్యాదుతో హర్షసాయిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ప్రస్తుతం పోలీసులు యువతి స్టేట్‌మెంట్‌ని రికార్డు చేసి.. కేసు నమోదు చేసినట్లు సమాచారం. తనను పెళ్లి చేసుకుంటానని చెప్పి రూ.2కోట్ల వరకు మోసం చేసినట్లు హర్షసాయిపై బాధితురాలు ఫిర్యాదు చేసినట్టు తెలుస్తోంది. అయితే దీనిపై హర్ష సాయి ఇప్పటి వరకు స్పందించలేదు. ఇదిలా ఉంటే హర్షసాయి స్వీయ దర్శకత్వంలో హీరోగా 'మెగా' పేరుతో చిత్రాన్ని సైతం తెరకెక్కిస్తున్నాడు. ఈ మూవీలో మిత్రశర్మ హీరోయిన్‌గా నటించడంతో పాటు నిర్మాతగానూ వ్యవహరిస్తున్నది. ఇప్పటికే ఈ సినిమాకు సంబంధించిన టీజర్ కూడా విడుదలైంది. ఇటువంటి సమయంలో హర్ష సాయిపై కేసు నమోదు కావడం ఆయన కెరీర్‌కు పెద్ద ఎదురు దెబ్బే అని చెప్పాలి.

## మహాబలిపురంలో వెనక్కి వెళ్ళిన సముద్రం

**చెన్నై-నవభూమి:** చెంగల్పట్టు జిల్లాలోని ప్రపంచ ప్రసిద్ధి చెందిన చారిత్రక నగరం మహాబలిపురంలో సముద్రం వెనక్కిమళ్ళడంతో సముద్రతీర దేవాలయం వద్దనున్న మహిషాసుర మర్దిని గుహాలయం పూర్తిగా దర్శనమిచ్చింది. దీంతో స్థానికులు, పర్యాటకులు ఆలయంలోని దుర్గాదేవిని దర్శించేందుకు బారులు తీరారు. మహాబలిపురంలో పల్లవుల కాలం నాటి ప్రాచీన చిహ్నాల్లో సముద్రతీర ఆలయం అత్యంత ప్రాధాన్యమైంది. ఐదు దశాబ్దాల క్రితం సముద్రజలాలు రావటంతో సముద్రతీర దేవాలయం నీటమునిగింది.దీంతో పురావస్తు పరిశోధక విభాగం అధికారులు 1984లో ఆ ఆలయం చుట్టూ ప్రహరీలా పెద్ద పెద్ద బండరాళ్లను పేర్చారు. అదే చోట సముద్రతీర దేవాలయానికి ఉత్తరదిశగా పల్లవరాజులు చిన్న కొండలా ఉన్న బండరాయిలో నిర్మించిన మహిషాసురమర్ధిని గుహాలయం ఉంది. ఆ గుహాలయంలో దుర్గాదేవి శిల్పం కూడా ఉంది. మాసిమఖం రోజున సముద్రతీరంలో గిరిజనులు సముద్రపునీటిలో సగం వరకు మునిగి ఉండే ఈ ఆలయం చుట్టూ నిలిచి ప్రత్యేక పూజలు చేయటం ఆనవాయితీ. మాసిమఖం రోజున ఈ ఆలయం మూడడుగుల ఎత్తుమేర సముద్రజలాల్లో మునిగిఉంటుంది.సముద్రతీర దేవాలయానికి బండరాళ్లతో ప్రహరీ నిర్మించేటప్పుడు దాని వెనుకే ఉన్న ఈ గుహాలయంలో సముద్రజలాలు చొరబడకుండా ఉండేందుకు పురావస్తు అధికారులు ఎలాంటిచర్యలు చేపట్టలేదు. దీంతో ఈ గుహాలయంకొన్ని నెలలపాటు సముద్రజలాల్లో పూర్తిగా లేదా సగం వరకూ మునిగి ఉండటం, మరికొద్ది మాసాలు గుహాలయం పూర్తిగా కనిపించటం ఆనవాయితీగా మారింది. ఈ నేపథ్యంలో గత రెండు రోజులుగా ఆ ప్రాంతం వద్ద సముద్రం వెనక్కి మళ్లటంతో ఈ గుహాలయం పూర్తిగా బయల్పడింది. దీంతో స్థానికులు, పర్యాటకులు ఈ మహిషాసురమర్ధిని గుహాలయాన్ని సందర్శించడానికి బారులు తీరారు.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
8 | హైదరాబాద్ బుధవారం 25 । సెప్టెంబర్ । 2024

# జానీ మాస్టర్ కస్టడీ పిటిషన్‌పై తీర్పును వాయిదా వేసిన రంగారెడ్డి కోర్టు



లైంగిక వేధింపులో అరెస్టయిన జానీ మాస్టర్‌ను ఐదురోజుల కస్టడీకి ఇవ్వాలని నార్సింగి పోలీసులు దాఖలు చేసిన పిటిషన్‌పై మంగళవారం రంగారెడ్డి కోర్టు విచారణ జరిపింది. ఇరువర్గాల వాదనలు విన్న కోర్టు తీర్పును బుధవారానికి వాయిదా వేసింది. మరో వైపు కేసులో తనకు బెయిల్ ఇవ్వాలంటూ జానీ దాఖలు చేసిన పిటిషన్‌పై బుధవారం విచారణ జరుగనున్నది. ప్రస్తుతం అసిస్టెంట్ కొరియోగ్రాఫర్‌పై లైంగిక వేధింపుల కేసులో జానీ మాస్టర్‌ను ఈ నెల 19న పోలీసులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే.లైంగిక వేధింపుల కేసు, పోక్సో కింద కేసులు నమోదవడంతో జానీ పరారీలో ఉండగా.. పోలీసులు గోవాలో అదుపులోకి తీసుకున్నారు. సైబరాబాద్ పోలీసుల బృందం జానీని హైదరాబాద్‌కు తరలించి.. ఉప్పరపల్లి కోర్టులో హాజరుపరిచారు. ఈ మేరకు కోర్టు 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్‌ను విధించింది. ప్రస్తుతం జానీ మాస్టర్ చర్లపల్లి జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్నాడు. కొరియోగ్రాఫర్‌ను కస్టడీకి ఇవ్వాలని పోలీసులు సోమవారం పిటిషన్ దాఖలు చేశారు. పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన కోర్టు విచారణ మంగళావారానికి వాయిదా వేసిన విషయం తెలిసిందే.



# స్త్రీ-3 కోసం ఎదురుచూస్తున్నా.. నా కెరీర్‌కి అది ఊహించని వరం: శ్రద్ధా కపూర్



“స్త్రీ-2’ నా కెరీర్‌కి ఊహించని వరం. ఈ స్థాయి విజయాన్ని నేనెన్నడూ ఊహించలేదు. ఖాన్ సినిమాలకు వచ్చే కలెక్షన్లు కథానాయిక నేపథ్య చిత్రానికి రావడం నిజంగా ఆశ్చర్యం. ప్రస్తుతానికి దేశంలోనే అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రాల్లో ఆరోస్థానంలో ‘స్త్రీ-2’ ఉంది. ఇంకా వసూళ్లు బాగానే ఉన్నాయని, ఈ లెక్కలు కూడా మారే ఛాన్సుందని చెబుతున్నారు.’ అంటూ ఆనందం వెలిబుచ్చింది శ్రద్ధా కపూర్. ఆమె ప్రధాన పాత్రలో రూపొందిన చిత్రం “స్త్రీ -2’.2018లో వచ్చిన హిట్ సినిమా ‘స్త్రీ’ చిత్రానికి ఇది సీక్వెల్. రాజ్‌కుమార్‌రావ్ కీలకపాత్ర పోషించిన ఈ సినిమాకు అమర్ కౌశిక్ దర్శకుడు. ఆగస్ట్ 15న విడుదలైన ఈ సినిమా 39రోజుల్లో 604కోట్ల షేర్, 713కోట్ల గ్రాస్ కలెక్షన్లు సాధించింది. తాజా ఇంటర్వ్యూలో ఈ విజయం గురించి శ్రద్ధా ఆసక్తికరంగా మాట్లాడింది. ‘పెద్ద స్టార్లు లేకపోయినా కథను ఆసక్తికరంగా చెబితే జనం ఆదరిస్తారని ‘స్త్రీ 2’తో రుజువైంది. ఈ ఫ్రాంచైజీ కొనసాగుతూనే ఉండాలని కోరుకుంటున్నా. ‘స్త్రీ 3’కోసం నేనూ ఈగర్లీ ఎదురు చూస్తున్నా.’ అని చెప్పుకొచ్చింది శ్రద్ధా.

# పవన్ కల్యాణ్‌ను క్షమాపణ కోరిన హీరో కార్తీ



తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారంపై తమిళ హీరో కార్తీ , ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్‌కు క్షమాపణ కోరారు. పవన్‌కల్యాణ్‌పై తనకు అమితమైన గౌరవం ఉంది. అనుకోని అపార్థానికి క్షమాపణ కోరుతున్నానని ట్విట్టర్(లో పేర్కొన్నారు. నేనూ కూడా వేంకటేశ్వరస్వామి భక్తుడినని, ఎల్లప్పుడూ మన సంప్రదాయాల ను గౌరవిస్తానని వెల్లడించారు. నిన్న సత్యం సుందరం ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో తిరుమల లడ్డూ గురించి కార్తీ సెటైర్లు వేశారు. లడ్డూ కావాలా నాయనా అని అడిగారు. అందుకు కార్తీ స్పందిస్తూ.. లడ్డూ టాపిక్ వద్దని.. ఇప్పుడు ఆ అంశం సెన్సిటివ్ టాపిక్ అని కామెంట్ చేశారు. లడ్డూ పవిత్రను దెబ్బతీసేలా కార్తీ మాట్లాడారని, తీరు మార్చుకోవాలని పవన్ కల్యాణ్ వార్నింగ్ ఇచ్చారు. కార్తీ వ్యాఖ్యలను పవన్ కల్యాణ్ ఖండించారు.లడ్డూ మీద జోక్స్ వేస్తున్నారు. ఇది మంచి పద్ధతి కాదని సూచించారు.లడ్డూ గురించి కామెంట్ చేయడం సరికాదు. లడ్డూ సెన్సిటివ్ ఇష్యూ అని హీరో కార్తీ అన్నారు. అలా అనడం కరెక్ట్ కాదు. కార్తీ చేసిన వ్యాఖ్యలు భక్తుల మనోభావాలను దెబ్బతీస్తాయి. మరోసారి కార్తీ అలా అనొద్దు. ఓ నటుడిగా కార్తీ అంటే నాకు గౌరవం. కానీ లడ్డూ విషయంలో చేసిన కామెంట్లు మాత్రం సరికాదు. సనాతన ధర్మాన్ని అందరూ గౌరవించాలి అని’ పవన్ కల్యాణ్ సూచించారు.

# మీ హార్డ్‌వర్క్ మిలియన్ల మందికి స్ఫూర్తి.. చిరంజీవి గిన్నీస్ రికార్డ్‌పై రాంచరణ్



టాలీవుడ్ మెగాస్టార్ చిరంజీవి చిరంజీవి డ్యాన్సుల్లో గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్సులో స్థానం సంపాదించుకున్న తొలి నటుడిగా అరుదైన రికార్డు నెలకొల్పాడని తెలిసిందే. బాలీవుడ్ స్టార్ హీరో అమీర్ ఖాన్ చేతుల మీదుగా చిరంజీవి (డ్యాన్సర్/ యాక్టర్‌గా) అవార్డును అందుకున్నాడు. గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ ఫర్ ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీ డ్యాన్సింగ్ సెన్సేషన్‌గా నిలిచి.. మరోసారి తెలుగు సినిమా స్థాయిని ప్రపంచానికి చాటి చెప్పాడు. ప్రియమైన నాన్నకు శుభాకాంక్షలు. 156 సినిమాలు, 24 వేల డ్యాన్సింగ్ మూమెంట్స్, 537 పాటలతో మీ 45 ఏండ్ల సినీ ప్రయాణంలో %Most Prolific Film Star%గా గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ లో చోటు సంపాదించుకోవడం భారతీయ సినిమాలో చిరస్థాయిగా గుర్తుండిపోతుంది. మీ కష్టపడే తత్వం మిలియన్ల మందికి స్ఫూర్తిదాయకం.. మెమొంటోను అందుకున్న ఫొటోలను ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేశాడు.


పియాంకా జవాల్కర్

# పవన్ కల్యాణ్ వర్సెస్ ప్రకాశ్‌రాజ్ .. ప్రతీ మాటకు సమాధానం చెబుతానన్న ప్రకాశ్ రాజ్



తిరుమల లడ్డూ వివాదంపై ప్రకాశ్ రాజ్ ట్విట్టర్ వేదికగా స్పందిస్తూ.. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పేరు ప్రస్తావిస్తూ మీరు ఉపముఖ్యమంత్రిగా ఉన్నరాష్ట్రంలో జరిగిన ఘటన ఇది. దీనిపై విచారించి నేరస్తులపై చర్యలు తీసుకోండి.. మీరెందుకు అనవసర భయాలు కల్పించి.. ఈ విషయాన్ని జాతీయ స్థాయిలో చర్చించుకునేలా చేస్తున్నారు. మన దేశంలో ఇప్పటికే ఉన్న మతపరమైన ఉద్రిక్తతలు చాలు.. కేంద్రంలో ఉన్న మీ స్నేహితులకు ధన్యవాదాలు అని ప్రకాశ్ రాజ్ ట్వీట్ చేసిన విషయం తెలిసిందే. అయితే ట్వీట్‌పై స్పందిస్తూ.. ఈ విషయానికి ప్రకాశ్ రాజ్‌కు సంబంధమేంటని పవన్ కల్యాణ్ సీరియస్ అయ్యారు.

ఈ నేపథ్యంలో ప్రకాశ్ రాజ్ స్పందించాడు. నేను ఇప్పుడు విదేశాల్లో షూటింగ్ ఉన్నా. మీకు వీలైతే నా ట్వీట్‌ను మళ్లీ చదవండి దయచేసి అర్థం చేసుకోండి. నేను చెప్పిందేంటి.. మీరు అపార్థం చేసుకొని చెబుతున్నదేమిటి. ఈ నెల 30న వచ్చి మీ ప్రతీ మాటకు సమాధానం చెబుతానన్నాడు ప్రకాశ్ రాజ్. అంతకుముందు పవన్ కల్యాణ్ మీడియాతో మాట్లాడుతూ.. ఈ విషయానికి ప్రకాశ్ రాజ్‌కు సంబంధమేంటి. నేను మాట్లాడుతుంది హిందువులు.. జరుగుతున్న అపవిత్రత గురించి.. ఇందులో ప్రకాశ్ రాజ్‌కి సంబంధమేంటి. నేను ఇంకో మతాన్ని నిందించానా..? అపవిత్రం జరిగిందని మాట్లాడకూడదా..? పిచ్చి పట్టిందా.. మీరు ఎవరి కోసం మాట్లాడుతున్నారు.ప్రకాశ్ రాజ్‌కు కూడా చెబుతున్నా. మీరంటే నాకు చాలా గౌరవం. సెక్యులరిజంకు వెల్‌కమ్ ప్రకాశ్ రాజ్. మీ సెక్యులరిజం వన్ వే కాదు.. టూ వే. హిందువుల మీద దాడి జరిగినప్పుడల్లా వచ్చి మాట్లాడటం తప్పా.. అని పవన్ కల్యాణ్ ప్రశ్నించారు.తిరుమల లడ్డూ కల్తీ ఘటన నేపథ్యంలో ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రాయశ్చిత్త దీక్ష చేపట్టిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా మంగళవారం విజయవాడ ఇంద్రకీలాద్రి కనకదుర్గ ఆలయంలో శుద్ధికార్యక్రమం నిర్వహించారు పవన్ కల్యాణ్. వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య పవన్ కల్యాణ్ ఆలయం వద్ద మెట్లను శుభ్రం చేసి.. మెట్లకు పసుపు రాసి బొట్లు పెట్టారు.

# మీటూ కేసులో సిద్ధిఖీపై అరెస్ట్ వారెంట్.. నటుడి కోసం పోలీసుల గాలింపు



మీటూ కేసులో మలయాళ సీనియర్ నటుడు సిద్ధిఖీపైఅరెస్ట్ వారెంట్ జారీ అయ్యింది. తనను రేప్ చేశాడంటూ నటి రేవతి సంపత్ .. సిద్ధిఖీపై ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. నటి ఫిర్యాదును స్వీకరించిన తిరువనంతపురం పోలీసులు సిద్ధిఖీపై అత్యాచారం సహా నాన్ బెయిలబుల్ నేరాల కింద కేసులు నమోదు చేశారు.


ఈ కేసుల నేపథ్యంలో ముందస్తు బెయిల్ కోసం సిద్ధిఖీ కేరళ హైకోర్టులో పిటిషన్ వేశారు. దీనిపై ఇవాళ విచారణ జరిపిన న్యాయస్థానం నటుడి పిటిషన్‌కు కొట్టివేసింది. కోర్టు ఇచ్చిన తీర్పుతో కేరళ పోలీసులు సిద్ధిఖీని అరెస్ట్ చేసేందుకు సిద్ధమయ్యారు. ఈ మేరకు అతడికి లుకౌట్ నోటీసులు జారీ చేశారు. ప్రస్తుతం నటుడి కోసం పోలీసులు తీవ్రంగా గాలిస్తున్నట్లు జాతీయ మీడియా పేర్కొంది.మలయాళ సినీ ఇండస్ట్రీలో ప్రస్తుతం మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందుల గురించి దేశవ్యాప్తంగా చర్చ జరుగుతున్న విషయం తెలిసిందే. మలయాళ చిత్ర పరిశ్రమలోని మహిళలపై జరుగుతోన్న వేధింపులపై కేరళ ప్రభుత్వం జస్టిస్ హేమ కమిటీ ని ఏర్పాటు చేయగా.. ఈ కమిటీ సిద్ధం చేసిన రిపోర్ట్ ఆ పరిశ్రమను కుదిపేస్తోంది. ఈ నివేదిక నేపథ్యంలో నటి రేవతి సంపత్.. నటుడు సిద్ధిఖీపై అత్యాచారం ఆరోపణలు చేసింది. ఈ ఆరోపణలు మాలీవుడ్ ఇండస్ట్రీలో పెద్ద దుమారాన్ని రేపుతున్నాయి.అసలు ఏం జరిగిందంటే.. సిద్ధిఖీ తనను ట్రాప్ చేసి రేప్ చేశాడంటూ రేవతి సంపత్ ఆరోపించింది. ఒక సినిమా గురించి సిద్ధిఖీ వద్దకు వెళ్లినప్పుడు నాపై అత్యాచారం చేశాడు. తనతో పాటు తన స్నేహితులను కూడా లైంగికంగా సిద్ధిఖీ వేధించాడు అంటూ రేవతి ఓ ఇంటర్వ్యూలో తెలిపారు. ఈ నేపథ్యంలో సిద్ధిఖీపై లైంగిక ఆరోపణలపై విచారణ కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక దర్యాప్తు బృందానికి రేవతి ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేశారు.

# బరువు పెరగడం ఆమె తప్పే.. దాన్ని కుట్రగా పేర్కొనడం సరికాదు.. వినేశ్‌పై యోగేశ్వర్ దత్ మండిపాటు



**న్యూదిల్లీ-నవభూమి:** స్టార్ రెజ్లర్, కాంగ్రెస్ నేత వినేశ్ ఫొగాట్ పై బీజేపీ నేత, రెజ్లర్ యోగేశ్వర్ దత్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఒలింపిక్స్‌లో బరువు పెరగడం ఆమె తప్పేనన్నారు. ఒక్క గ్రాము బరువు పెరిగినా అనర్హత వేటు పడుతుందని ఆమెకు తెలియదా..? అని ప్రశ్నించారు. దీన్ని కుట్రగా పేర్కొనడం సరికాదన్నారు. ఈ విషయంలో దేశ ప్రజలకు వినేశ్ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఆమె స్థానంలో తాను ఉండి ఉంటే ఈపాటికి ఎప్పుడో దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పేవాడినని అన్నారు.పంచాయత్ ఆజ్‌తక్ హర్యానా 2024 ఈవెంట్‌లో యోగేశ్వర్ మాట్లాడుతూ.. ‘పారిస్ ఒలింపిక్స్‌లో అధిక బరువు కారణంగా వినేశ్ ఫొగాట్‌పై అనర్హత వేటు పడింది. ఇందుకు దేశ ప్రజలకు వినేశ్ క్షమాపణలు చెప్పాలి. అలా కాకుండా ఈ ఘటనను ఆమె కుట్రగా అభివర్ణించారు. తన అనర్హత గురించి వినేశ్ కుట్ర సిద్ధాంతాలను వ్యాప్తి చేయడం చూసి నేను ఆశ్చర్యపోయాను. ఈ విషయంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని కూడా నిందించారు. ఒలింపిక్స్‌లో బరువు పెరగడం ఆమె తప్పే. దీన్ని కుట్రగా పేర్కొనడం సరికాదు. ఒలింపిక్స్‌లో ఒక గ్రాము బరువు పెరిగినా అనర్హత వేటు పడుతుందని ఆమెకు తెలియదా..? ఆమె స్థానంలో నేను ఉండి ఉంటే ఈపాటికి ఎప్పుడో దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పేవాడిని. ఈ విషయంలో దేశ ప్రజలను వినేశ్ తప్పుదోవ పట్టించారు. దేశ ప్రతిష్ఠను దెబ్బతీసేలా ప్రవర్తించారు’ అని వినేశ్‌పై యోగేశ్వర్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు.కాగా, ఇటీవలే జరిగిన పారిస్ ఒలింపిక్స్‌లో 50 కేజీల మహిళల రెజ్లింగ్ విభాగంలో 100 గ్రాముల అధిక బరువు కారణంగా వినేశ్‌పై అనర్హత వేటు పడిన విషయం తెలిసిందే. దీంతో ఆమె రెజ్లింగ్‌కి వీడ్కోలు పలికింది. ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీలో చేరింది.

# ‘పంత్ దూకుడుకు కళ్లెం వేస్తాం’.. అన్నంత పని చేస్తాడా?



**చెన్నై-నవభూమి:** చెపాక్ స్టేడియంలో మెరుపు శతకం బాదిన రిషభ్ పంత్ ఆస్ట్రేలియా జట్టుకు హెచ్చరికలు పంపాడు. కారు యాక్సిడెంట్ అనంతరం తొలి టెస్టులోనే సెంచరీతో అదరగొట్టిన పంత్.. ‘నేను మళ్లీ వస్తున్నా. కాచు కోండి’ అంటూ కంగారూలకు సవాల్ విసిరాడు. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ కి ముందు డాషింగ్ బ్యాటర్ ఈ తరహాలో రెచ్చిపోవడం టీమిండియాకు శుభపరిణామం అంటున్నారు విశ్లేషకులు. దాంతో, ఆస్ట్రేలియా కెప్టెన్ ప్యాట్ కమిన్స్ సైతం బోర్డర్ గవాస్కర్ ట్రోఫీపై స్పందించాడు.ఈసారి పంత్‌ను నిశబ్ధంగా ఉంచుతామని, అతడికి ఏ అవకాశం ఇవ్వమని కమిన్స్ అన్నాడు. ‘మ్యాచ్‌ను మలుపుతిప్పగల ఆటగాళ్లు ప్రతి జట్టులో ఒకరో ఇద్దరు ఉంటారు. మా టీమ్‌లో ట్రావిస్ హెడ్, మిచెల్ మార్ష్‌లు దూకుడుగా ఆడి మ్యాచ్‌ను లాగేసుకుంటారు. రిషభ్ పంత్ కూడా అలాంటి ప్లేయర్. అతడు ఆడే రివర్స్ స్లాప్ షాట్ చాలా ప్రత్యేకం. అతడు ఈ మధ్యగ గతరెండు సిరీస్‌లలో చాలా ప్రభావం చూపాడు. అయితే.. ఈసారి మేము అతడిని నిశబ్దంగా మారుస్తాం. అతడి దూకుడుకు కళ్లెం వేస్తాం’ అని కమిన్స్ తెలిపాడు.

# ఇండీ రేసింగ్ కొత్త చరిత్ర.. అరంగేట్రం సీజన్‌లోనే మూడో స్థానం



**క్రాన్స్ మెంటానా(స్విట్జర్లాండ్-నవభూమి):** భారత తొలి ఎలక్ట్రిక్ బైక్ రేసింగ్ జట్టు ‘ఇండీ రేసింగ్’ కొత్త చరిత్ర లిఖించింది. ఎఫ్ఐఎం-ఈ ఎక్స్‌ప్లోరర్ వరల్డ్‌కప్‌లో బరిలోకి దిగిన తొలిసారే మూడో స్థానంలో నిలిచి సత్తాచాటింది. స్విట్జర్లాండ్‌లోని క్రాన్స్ మెంటానా వేదికగా జరిగిన మోగాటోర్నీ చివరి రౌండ్‌లో ఇండీ రేసింగ్ మహిళా రైడర్ శాంద్రా గోమెజ్ అద్భుత ప్రదర్శనతో అదరగొట్టింది.మహిళల విభాగంలో గోమెజ్ చాంపియన్‌షిప్ టైటిల్ గెలువగా, ఓవరాల్‌గా ఇండీ రేసింగ్ మూడో స్థానంలో నిలిచింది. ప్రపంచకప్‌లో భాగంగా జరిగిన నాలుగు రేసుల్లో ఇండీ రేసింగ్ 479 పాయింట్లు సాధించగా, బోనెల్ రేసింగ్ (498), హోండా రేసింగ్ టీమ్ (490) తొలి రెండు స్థానాలు దక్కించుకున్నాయి. మహిళల కేటగిరీలో గోమెజ్ 271 పాయింట్లతో సీజన్ విజేతగా నిలిచింది. ప్రపంచ ఈ-రేసింగ్ టోర్నీలో భారత్‌కు పతకం దక్కడం సంతోషంగా ఉందని ఇండీ రేసింగ్ యజమాని అభిషేక్‌రెడ్డి పేర్కొన్నారు. పోటీకి దిగిన తొలి సీజన్‌లోనే రాణించడం గర్వంగా ఉందన్నారు.

Printed,Published & Owned by SHAIK SHAHANAZ, Printed at SUPER PRINTERS Web offset Printers 2-3-655/C/118,Azad Nagar,Amberpet Circle 23,HYDERABAD -500113(T.S.), and Published D.No: 10-2-287/1/,Ground Floor,Santhinagar,A.C Guards,Masabtank,HYDERABAD - 500028,State TELANGANA (India). Editor: **SHAIK SHAHANAZ**, Phone: 9246213493,Email : navabhoomidaily@gmail.com,navabhoomi1@gmail.com **RNI No: TEL TEL: 82083**